బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు, సరియల్లు, విజ్ఞానానికి వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగులతో బొమ్మలు పిల్లలను, పెద్దలనురంజింప చేసే 'బాలరంజని' తప్పక చదవండి.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment - హైదరాబాద్ - మంగళవారం - 5-8-1986 - సంపుటం: 73 - సంచిక 123 - పుటలు: 8 - వెల: 70 పైసలు -

అవును—
శాలరీ
బాధానివారి
పత్రులు
...దాపరికి
రన్‌షిప్
...ను రేంజిలోని క్రిష్ణా, విజయవాడ
...పశ్చిమగోదావరి, జిల్లాల
...ను వారికి జరిగిన ప్రతిభా పాటవ
...టీల (డ్యూటీ మీట్) లో పశ్చిమ
గోదావరి జిల్లా ఆల్‌రౌండ్ చాంపియన్
షిప్ సాధించింది. క్రిష్ణా, విజయవాడ,
జిల్లాల వారికి తర్వాత స్థానాలు గెల్చా
కున్నారు.
రిజిస్టర్డ్ రైఫిల్ షూటింగ్
ప్రదర్శన చిత్రీకరణ, జాతీయ సేవకరోధనా
మొదలైన అంశాలలో ఈ పోటీలు నిర్వ
హింప బడినవి. (వి)

తెలుగు గంగపై మొయిలీ విమర్శ

కేంద్రం పైఎస్టీఆర్ వత్తిడి ఎత్తులు

బెంగుళూరు, ఆగస్టు 4: తెలుగుగంగ ప్రాజెక్టును హడావుడిగా ఆమోదింపజేయటానికి ప్రయత్నిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర అధికారాన్ని ధిక్కరిస్తోందని కర్నాటక శాసనసభలోని మాజీ కాంగ్రెస్ (ఐ) ఎతిపక్షనాయకుడు శ్రీ వీరప్ప మొయిలీ విమర్శించారు.

రు. 644 కోట్లు ఖర్చుకాగల తెలుగు గంగ ప్రాజెక్టుకు కేంద్ర అనుమతిపొందటంకోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామారావు 'ఒత్తిడి ఎత్తుల' వేస్తున్నారని శ్రీ వీరప్ప మొయిలీ విలేకరుల సమావేశంలో ఆరోపించారు.

త్రైలంనుండి పెన్నార్ వరకూ 11,150 క్యూసెక్కుల నీటిని ఆంధ్రప్రదేశ్‌లోని సాగు భూములకు వినియోగించరాదనటం కర్నాటక రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరమని శ్రీ మొయిలీ అన్నారు.

కర్నాటకలో అధికారంలో వున్న జనతాపార్టీ, టి. జె ఏ' ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మొండి వైఖరికి మద్దతు విస్తున్నదేమో అని అయన ఆరోపించారు.

మెడికల్ కాలేజీల్లో 324 అదనపు సీట్లు

హైదరాబాద్, ఆగస్టు 4: వృత్తి విద్యా కళాశాలలో ప్రతిభ ప్రాతిపదికపై ప్రవేశాలకి రాష్ట్రప్రభుత్వం 20 శాతం సూపర్ న్యూమరీ సీట్లు కల్పించటం వల్ల రాష్ట్రంలోని వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్. కోర్సులో 184 సీట్లు, పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులో 140 సీట్లు పెరుగుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి డా. కోట్యేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

రిజర్వేషన్ల కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా సంస్థలద్వారాలు మూసుకు పోకుండా వుండటానికే యీ 20 శాతం సీట్లు కల్పించినట్లు ఆయన తెలిపారు

అయితే యీ ప్రత్యేక సౌకర్యం చట్టబద్ధమైనదా, కాదా, ఆ వరణ సాధ్యమా, కాదా అనే అనుమానాలనూ ప్రస్తావిస్తూ కూలంకషంగా పరిశీలించి, న్యాయ సలహా పొందిన తరువాతనే యీ విధ్యయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రస్తుతం ఎం.బి.బి.ఎస్ లో వున్న 920 సీట్లను 1104 కు, పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లను 700 నుండి 840కు పెంచుతున్నామని ఆయన తెలిపారు. ఎనిమిది నర్సింగ్ స్కూళ్ళలో అదనపు 40 సీట్లు కాక హైద్రాబాద్, కర్నూలు, విశాఖ నర్సింగ్ కళాశాలలో 6 సీట్లు చొప్పున డెంటల్ కాలేజ్‌లో 8 సీట్లు హెచ్చిస్తున్నట్లు డా. రావు వివరించారు.

వడకల సంఖ్య పెంచటమే కాక బోధనాసిబ్బంది సంఖ్యను తగినవిధంగా 298 వరకూ పెంచుతామని ఆయన అన్నారు. అదనపు హాస్టల్ సౌకర్యాలు కూడా కల్పిస్తారు.

ఈ హెచ్చింపువల్ల సిబ్బందికి స్టడీ పండ్‌కు రు. 92 లక్షలు, హాస్టల్ భవనాల నిర్మాణం, వడకల హెచ్చింపులకు రు. 828 లక్షలు ఖర్చవుతుందని ఆయన అన్నారు.

ఈ అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నందుకు వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రిజర్వేషన్ల వ్యతిరేక కోద్యమాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

27 మంది వధ

అగర్తల, ఆగస్టు 4: కాంతిబాహిని గెరిల్లాలు 20 మంది ముస్లింలను, 7 గురు బంగ్లాదేశ్ భద్రతా దళ సిబ్బందిని చంపివేశారు.

రిజర్వేషన్‌ల వ్యతిరేక రాలీ నేడే

(ఆంధ్రపత్రిక విశిష్ట విలేకరి)
హైదరాబాద్, ఆగస్టు 4: రిజర్వేషన్ల పెంపుదల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఆం. ప్ర. నవసంఘర్షణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు నేడు నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీ జరుగుతుంది.

ఈ ఊరేగింపులో విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొంటారని సంఘర్షణ సమితి నాయకుడొకరు తెలిపారు. ఉస్మానియా మెడికల్ కళాశాల నుంచి ప్రారంభమయ్యే ఈ ఊరేగింపులో రమారమి 50 వేల మంది పాల్గొంటారని తాము భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇలా వుండగా ఈ నెల 7న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జరపమని సమితి పిలుపునిచ్చింది. ఇంతకు ముందు 9న రాష్ట్ర స్థాయి సద స్సు జరుగుతుందని ప్రకటించినప్పటికీ అది 10వ తేదికి వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ నవసంఘర్షణ సమితి తలపెట్టిన ర్యాలీకి మంచినీటి సరఫరా చేయటానికి హైద్రాబాద్ వాటర్ వర్క్సు చీఫ్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సుబ్బారామయ్య తిరస్కరించారని సమితి కన్వీనర్ డా. వై సాయికిషోర్ చౌదరి విమర్శించారు.

తమ ఉద్యమం ప్రభుత్వ వ్యతిరేకమనే కారణంతో ఆయన నీటి సరఫరాకు తిరస్కరించారని, తమ ఉద్యమం ప్రభుత్వ వ్యతిరేకమే కాని, ప్రభుత్వానికి కాదని ఆయన స్పష్టం చేశారు.

మతపరమైన, ఉత్తర పూరేగింపులకు నీటి సరఫరా చేస్తున్నప్పుడు తమ శాంతియుత పూర్వగింపునకు ఎందుకు సరఫరా చేయరాదని ఆయన ప్రశ్నించారు.

ప్రగతి మహావిద్యాలయ విద్యార్థులు లిఖితపూర్వకంగా తిరస్కరణ యిమ్మని కోరగా ఆయన అంగీకరించలేదని శ్రీ చౌదరి చెప్పారు.

రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం నుండి చీలదీయటానికి ప్రయత్నిస్తున్నారని ఎ.పి.ఎస్.ఎస్.ఎస్. ఉస్మానియా వైద్య కళాశాల సంయుక్త కార్యాచరణ సమితి ఆరోపించింది. విద్యార్థులలో విభేదాలు సృష్టించే అయన వైఖరిని వారు ఖండించారు.

కళాశాల ఆవరణలో టెంట్ వేసేందుకు విద్యార్థులపై చర్య తీసుకోమని రాష్ట్ర ఆరోగ్యమంత్రిత్వశాఖను కోరటం పట్లకూడా వారు విరసన తెలిపారు.

సుల్తాన్ బజార్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సంతోష్‌కుమార్ రెడ్డి విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించారని వారు ఆరోపించారు.

ఇదిలావుండగా భవన్స్ న్యూసైన్స్ కాలేజ్ విద్యార్థులు గత నెల 28 నుండి నిరవధికంగా తరగతులు బహిష్కరిస్తున్నారు.

అగ్రికోల పరీక్షల బహిష్కరణ

రాజేంద్రనగర్ లోని రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయ విద్యార్థులు, వెటేరినరీ, హోం సైన్స్ విద్యార్థులు 500 మంది అధికారులను హెచ్చరిస్తూ పరీక్షలను రద్దు చేయించాలని, వారు ప్రశ్న పత్రాలను చించివేశారు. పూరేగింపుగా వైస్ చాన్సలర్ వద్దకు వెళ్ళి పరీక్షలను నిరవధికంగా వాయిదా వేయాలని వారు కోరారు.

నగరంలోని సి.బి.ఐ.టి. వాసవీ, ఎం.వి.ఎస్.ఆర్. ఎం.జె.సి.సి.యి టి, జె.ఎన్.టి.యు. ఉస్మానియా ఇంజనీరింగు కళాశాలలకు చెందిన విద్యార్థులు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సమ్మెచేశారు. రేపు జరుగబోయే పూరేగింపులో తాము పెద్దఎత్తున పాల్గొంటామని ఇంజనీరింగు కళాశాలల సంయుక్త కార్యాచరణ సమితి ఒక ప్రకటనలో పేర్కొన్నది.

హెలికాప్టరు కూలి ముగ్గురు నౌకాబలాధికారుల మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
విశాఖపట్నం, ఆగస్టు 4: ఇక్కడకు 15 కి మీ దూరంలో వున్న సింహాచలం కొండపై తూర్పు నౌకాదళానికి చెందిన ఒక హెలికాప్టరు కూలిపోయి అందులో ఉన్న ముగ్గురు నౌకాబలాధికారులు అక్కడి కక్కడే మరణించారు.

ఈ దుస్సంఘటన అదివారం ప్రాతఃకాలం జరిగిందని తెలిసింది. ఈ హెలికాప్టరులో ఒక లెఫ్టి కమాండరు ఒక లెఫ్టినెంట్, ఒక సబ్‌లెఫ్టినెంట్ వున్నారు.

విశాఖ పోలీసు సూపరింటెండెంటు శ్రీ రామచంద్రయ్య యీ ఉదయం విలేఖరులకు యీ విషయం తెలిపారు.

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి కోవెల వెనుక వైపుగాన వున్నకొండలపై హెలికాప్టరు కూలిపోయిందని, గోపాలపట్నం దాటాలో కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఆయనచెప్పారు.

నౌకాబలాధికారులు యీ సంఘటన గురించి విలేఖరులకు సమాచారం యివ్వలేదు.

ఎ. పి. ఎస్. రెడ్డిపై క్రమశిక్షణ చర్య?

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 4: ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పరిపాలనాతీరును విశితంగా విమర్శిస్తూ ప్రకటనచేసి సంచలనం సృష్టించిన పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ శ్రీ ఎ.పి.ఎస్. రెడ్డిపై ప్రభుత్వం క్రమశిక్షణాచర్యలు తీసుకుంటుందా లేదా అని తర్జనభర్జనలు జరుగుతున్నాయి.

రాజకీయవర్గాలు, అధికారులు ఉద్యోగులు ఈ విషయమై నేడు చర్చించుకుంటూ కనిపించారు.

ప్రభుత్వసేవలపై, అధికార పార్టీలపని తీరుపై విరుచుకు పడటం శ్రీ ఎ.పి.ఎస్ రెడ్డికిది కొత్త కాదు. గతంలో శ్రీ భవనం వెంకటరాం ముఖ్యమంత్రిగా వైతొలగిపోయి శ్రీ విజయభాస్కరరెడ్డి మంత్రిమండలి వస్తున్నతరుణంలో కూడా అయన కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంపై నిశిత విమర్శతో కూడిన ప్రకటన చేసి సంచలనం సృష్టించారు. అప్పటికే తెలుగుదేశం పార్టీని స్థాపించి పార్టీప్రచారంలో తలమునకలయి వున్న శ్రీ రామారావును ఈ విషయంగురించి ఒక ఇంటర్వ్యూలో అభిప్రాయం అడిగితే శ్రీ రెడ్డి వ్యక్తం చేసిన అభిప్రాయాలలో వాస్తవం ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగిగా వుంటూ అటువంటి ప్రకటన చేసి వుండకూడదని కొంత హామీ ఇచ్చారు. అందువల్ల తాను ముఖ్యమంత్రిగా ఉంటున్నప్పుడు కూడా గతంలో లాగా ప్రకటనచేసిన శ్రీ రెడ్డిపై శ్రీ రామారావు ఎటువంటి చర్యతీసుకుంటారోనని అన్ని వర్గాల వారు ఆసక్తితో గమనిస్తున్నారు.

ప్రభుత్వం చర్యతర్వాతే నా కార్యక్రమం

ఇదిలాఉండగా శ్రీ ఎ. పి. ఎస్. రెడ్డి నేటి ఉదయం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రవన్‌కుమార్‌ను కలుసుకొని అరగంటసేపు చర్చలు జరిపారు. నిన్న పత్రికలకు శ్రీ రెడ్డి ఇచ్చిన ప్రకటనపై వివరణ అడగడానికి ప్రధాన కార్యదర్శి తనను కలవడానికి రావాలని శ్రీ రెడ్డిని కోరారు.

శ్రీ రెడ్డి ప్రధాన కార్యదర్శి గదిలోకి అడుగిడుచున్నప్పుడు ఆయనను 'హౌ ఆర్ యూ' (ఎలా ఉన్నారు) అని శ్రీ శ్రావణ్ కుమార్ పలకరించగా మౌనంగా వెళ్ళి కుర్చీలో కూర్చున్నారు. ప్రధాన కార్యదర్శితో మాట్లాడిన అనంతరం శ్రీ రెడ్డిని విలేకరులు కలుసుకోగా ప్రభుత్వ ఉద్యోగిగా వివాదాల్లోకి దిగకూడదని అయన తమకు సలహా ఇచ్చారని తెలిపారు.

మీ భవిష్యత్ కార్యక్రమం ఏమిటి అని ప్రశ్నించగా, వాళ్లను చర్య తీసుకోనివ్వండి, నా కార్యక్రమం ఏమిటో నిర్ణయించు కుంటాను అని అయన జవాబు ఇచ్చారు. వాళ్లు నాకు సంజాయిషీ నోటీసు ఇస్తారేమోనని కూడా అయన అన్నారు. తన ఆరోగ్యం కూడా బాగా లేదని నొప్పికారణంగా సడుచుకుట్టు బ్యాండేజి కట్టుకున్నానని శ్రీ ఎ.పి.ఎస్ రెడ్డి తెలిపారు.

శ్రావణ్ కుమార్ వివరణ

ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించిన సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ ఎ.పి.ఎస్.రెడ్డిని పిలిచి విషయాలను తెలుసుకొన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులు నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై క్రమశిక్షణచర్య తీసుకోవడానికి ఒక విధానం ఉన్నదని సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన పత్రికల వారితో మాట్లాడుతూ అయన అన్నారు.

శ్రీ రెడ్డి గూడా ప్రభుత్వఉద్యోగి అనీ, ఆయన నియమనిబందలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణచర్య తీసుకొనే విషయం పరిశీలిస్తామని శ్రీ శ్రావణ్ కుమార్ చెప్పారు.

శ్రీ రెడ్డి తనకు చెప్పిన విషయాలను వెల్లడించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరాకరించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు సవరించిన వేతనాల స్కేళ్ళలో కొన్ని అసమానతలు ఉన్నాయంటూ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఉద్యోగుల సంఘాలవారు తనకు వినతి పత్రాలను సమర్పించారని వాటిని పరిశీలించవలసి ఉన్నదని శ్రీ శ్రావణ్ కుమార్ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

అధికార వికేంద్రీకరణో, కేంద్రీకరణో, మీరు వంటతనికి ఏం చెప్పారో గానీ, నా మాట మాత్రం వినటంలేదు!

నదిలో బస్సు పడి 60 మంది దుర్మరణం

ససారం (బీహార్), ఆగస్టు 4: రోహాస్ జిల్లాలో గత సాయంత్రం జనంతో క్రిక్కిరిసిపోయిన ఒక ప్రైవేటు బస్సు తలక్రిందులై పొంగి ప్రవహిస్తున్న హనుమాన్ నదిలో పడిపోయింది. పరిణంగా 60 మందికి పైగా చనిపోయినట్లు తెలుస్తోంది.

ప్రమాద సమయంలో బస్సులో 70 మంది ప్రయాణీకులు వున్నట్లు అధికారికంగా అంచనా వేశారు.

భాటువా నుండి అదూరా వెళ్తున్న ఈ బస్సు హనుమాన్‌ఘాట్‌వద్ద ప్రమాదానికి లోనైందని 10 అడుగులలోతు నీళ్లలోకి పడిపోయిందని జిల్లా మేజిస్ట్రేటు చెప్పారు.

కొద్దిమంది మాత్రమే ఈదుతూ ఒడ్డుకు వచ్చారని, 8 శవాలు దొరికాయని ఆయన చెప్పారు.

మిజో రాష్ట్రం ఏర్పాటుకు బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 4: నూతన రాష్ట్రం మిజోరం ఏర్పాటుకు సంబంధించిన బిల్లును దేశీయాంగ మంత్రి శ్రీ బూటాసింగ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

ఈ బిల్లులో పాటు మిజోరంకు సంబంధించి కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు కల్పించే నిమిత్తం 53వ రాజ్యాంగ సవరణ బిల్లును కూడా దేశీయాంగ మంత్రి సభలో ప్రతిపాదించారు.

ఈ రాజ్యాంగ సవరణను అనుసరించి కొన్ని విషయాలలో మిజోరం శాసన సభ అంగీకరిస్తే తప్ప పార్లిమెంటు చేసేశాసనాలు మిజోరం రాష్ట్రానికి వర్తించవు.

మిజో మత, సాంఘిక ఆచారాలు, సాంప్రదాయంగా వస్తున్న మిజోభూముల కార్య విధానాలు, పౌరసత్వ రిందుడి జరిగే సివిల్, క్రిమినల్ న్యాయ విధ్యయాలు, భూస్వామ్యం, భూమి బదిలీలు మిజో శాసన సభ అంగీకారం లేనిదే పార్లమెంటు శాసనాల పరిధిలోకి రావు.

అయితే ఈ ప్రత్యేక ఏర్పాట్లు మిజోరంలో అమలులోవున్న కేంద్ర శాసనాలకు వర్తించవు.

మిజోరం ఒప్పందం ప్రకారం 40 మందికి తగ్గకుండా శాసనసభలో సభ్యులు వుంటారు.

మిజోరంకు రాష్ట్రపతిపత్తిని కల్పించే బిల్లు నూతన రాష్ట్రంలో శాసనసభ సమీప జిల్లాపర్గాల పరిధిని నిర్ణయించే అధికారాన్ని ఎన్నికల సంఘానికిస్తుంది.

అడ్వకేట్ జనరల్ రాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి
హైదరాబాద్, ఆగస్టు 4: రాష్ట్ర అడ్వకేటు జనరల్ శ్రీ కె. సుబ్రహ్మణ్యరెడ్డి తమ పదవికి రాజీనామా చేసి సట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

ఇప్పుడు అదనపు అడ్వకేటు జనరల్‌గా వ్యవహరిస్తున్న శ్రీ ఇ. మనోహర్‌ను అడ్వకేటు జనరల్‌గా నియమించ వచ్చని కూడా తెలుస్తున్నది.

3 ఆంక్షలకు ధాచర్

లండన్, ఆగస్టు 4: రాజకీయ సంస్కరణల ప్రిటోరియా మందకొడితనానికి సూచకంగా దక్షిణాఫ్రికాపై విధించబడిన ఆంక్షలు విధించటానికి బ్రిటిష్ ప్రధాని శ్రీమతి థాచర్ తెలియచేశారు.

కామన్వెల్త్ మినీశిఖరాగ్ర సమావేశంలో రెండవ రోజున మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో కొత్త పెట్టుబడులపై లేదా పునః పెట్టుబడులపై వెంటనే స్వచ్ఛందంగా నిషేధానికి తూరిజాన్ని పెంపొందించడంపై స్వచ్ఛందంగా నిషేధానికి అంగీకరించి వీర్ధంగా వున్నామని శ్రీమతి థాచర్ అన్నారు.

మినీ శిఖరాగ్ర సమావేశం పరిశీలిస్తున్న 8 చర్యలలో ఈ రెండు నిషేధాలూ వున్నాయి.

దక్షిణాఫ్రికా నుండి బొగ్గు, ఇనుము, ఉక్కు దిగుమతులపై ఇ.ఇ.సి. విధించే నిషేధానికి తాము అడ్డు రామని కూడా ఆమె చెప్పారు.

అయితేనస్సావూఒప్పందంలోనిమొత్తం 8 చర్యలను తీసుకోవాలని వత్తిడి తెచ్చేందుకు మినీ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న తక్కిన ఆరుగురు నాయకులు కృతనిశ్చయంతో వున్నారని కామన్వెల్త్ అధికారులు చెప్పారు.

8 చర్యలు ఇవి: (1) దక్షిణాఫ్రికాలో వైమానిక సంబంధాల నిషేధం. (2) దక్షిణాఫ్రికాలో కొత్త పెట్టుబడులు లేదా పునః పెట్టుబడుల నిషేధం (3) దక్షిణాఫ్రికా వ్యవసాయోత్పత్తుల క్రయాల బహిష్కరణ. (4) ఏ బ్రోరియాలో కుదుర్చుకున్న డబల్‌టాక్సేషన్ ఒప్పందాల రద్దు (5) దక్షిణాఫ్రికా ప్రభుత్వసహాయాన్ని, వ్యాపారాన్ని నిలిపి వేయడం. (6) ద. ఆఫ్రికాలో ప్రభుత్వం జరిపే నేరీకరణలను నిషేధించడం (7) ఆ దేశపు కంపెనీలలో ప్రభుత్వ స్థాయిలో కుదుర్చుకున్న కాంట్రాక్టులను నిషేధించడం. ద. ఆఫ్రికాలో తూరిజాన్ని పెంపొందించడాన్ని నిలిపివేయడం.

ఈ సమావేశం ముగిసినప్పుడు, బ్రిటన్ బలవరిచినా లేకపోయినా ద. ఆఫ్రికాపై కామన్వెల్త్ విధించే ఆంక్షలను ప్రకటించడం జరుగుతుందని తెలుస్తోంది. ద. ఆఫ్రికా ప్రభుత్వం జాతి విచక్షణ విధానాన్ని వదులుకునేట్లు చేయడమే ఈ చర్యల లక్ష్యం. కామన్వెల్త్‌లోని మెజారిటీ దేశాలు ఈ చర్యలు తీసుకుంటాయి.

నేటి సమావేశంలో దక్షిణ ఆఫ్రికాపై పూర్తిగా ఆంక్షలు విధించాలనిథాచర్ కోరుతోందని శ్రీ రాజీవ్‌గాంధి అన్నారు. తక్కిన ఐదుగురు నాయకులు కూడ 8 చర్యలు తీసుకోడానికి సంసిద్ధులయితే అమలులో జాప్యం రావని ద. ఆఫ్రికాలో ముఖ్యమైన మార్పు తీసుకునే సహేతుకమైనదని శ్రీమతి థాచర్ తెలిపారు.

మినీ శిఖరాగ్ర సమావేశం ముగిసిన తరువాత ఆఫ్రికా నుండి బొగ్గు, ఇనుము, ఉక్కు దిగుమతులపై ఇ.ఇ.సి. విధించే నిషేధానికి తాము అడ్డు రామని కూడా ఆమె చెప్పారు.

అయితేనస్సావూఒప్పందంలోని మొత్తం 8 చర్యలను తీసుకోవాలని వత్తిడి తెచ్చేందుకు మినీ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న తక్కిన ఆరుగురు నాయకులు కృతనిశ్చయంతో వున్నారని కామన్వెల్త్ అధికారులు చెప్పారు.

నిర్ధారిత దరలపై ప్రభుత్వం పార్లమెంటుకు

న్యూఢిల్లీ, ఆగస్టు 4: ప్రభుత్వం నేడు 'నిర్ధారితధరల'పై ఒక పత్రాన్ని పార్లమెంటు ఉభయ సభల ముందు వుంచింది. ఉత్పత్తిఖర్చులను తగ్గించే పద్ధతులను తీసుకురావడానికి మార్గదర్శక సూత్రాలను రూపొందించేందుకు ఈ 'పత్రం'పై జాతీయ స్థాయిలో చర్చలు జరపాలని ప్రభుత్వం కోరింది.

రాజ్యసభలో వివరణఇచ్చిన్తూ, సరుకుల ధరలు జాతీయంగా, అంతర్జాతీయంగా పోటీకి నిలబేందుకు వీలుగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడానికి, కాలికి, స్వల్ప కాలిక చర్యలు సూచించవలసిందిగా ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి ప్రభుత్వ రంగంలోని ముఖ్యపరిశ్రమలను కోరారని ఆర్థిక మంత్రి శ్రీ వి. పి. సింగ్ చెప్పారు.

ఈ పత్రాన్ని పార్లమెంటు ఆమోదిస్తే, ఉత్పత్తి ఖర్చులను తగ్గించడంపై వత్తిడి వస్తుందని, ధరలను మరువుగా పెంచే వద్దరులు పనిచేయవని శ్రీ సింగ్ అన్నారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలలో వాడే ముడి సరుకుల ధరలు, యితర ఖర్చులు పెరిగినప్పుడు ప్రభుత్వం ఏమి చేయాలన్నది ఈ పత్రంలోని ముఖ్యమైన ప్రశ్న అన్నారు. నిర్ధారిత ధరలపై తుదివిచారణ సంబంధించి నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి అర్థిక పరమైన పరిమితులు వస్తుందని శ్రీ సింగ్ అన్నారు.

ఉత్పత్తి ఖర్చులు పెరిగినప్పుడు ఉత్పత్తిని, సామర్థ్యాన్ని పెంచడంద్వారా అదనపు ఖర్చును భరించాలని, అలాచేయకపోతే అదనపు ఖర్చును నిర్ధారిత ధరలను పెంచడం ద్వారా, ఫలితంగా యితర ధరలు పెంచడం ద్వారా భరించవలసి వుంటుందని, యిది ఎక్కువ నష్టంకు లేదా తక్కువ లాభాలకు దారితీస్తుందని బడ్జెట్‌లో ఎక్కువ సబ్సిడీల ద్వారా ఈ పరిస్థితిని ఎదుర్కొనవలసి వుంటుందని ఆయన అన్నారు.

రైతులకు ప్రాధాన్యత

వ్యవసాయ ఉత్పత్తుల కనీసగిట్టుబాటు ధరలను ప్రభుత్వానికి సిఫార్సు చేసే వ్యవసాయోత్పత్తుల ఖర్చుల, ధరల సంఘంలో రైతులకు మరింత ప్రాధాన్యం లభించనున్నది.

ఈ సంఘంలో అదనంగా ముగ్గురు రైతు ప్రతినిధులను చేర్చుకుంటామని, మద్దతు ధరల సిఫార్సుకు నూతన సూత్రాలను తయారు చేస్తామని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జి.ఎస్. గిల్లాన్ తెలిపారు

బందరు బార్ కార్యవర్గం

బందరు, ఆగస్టు 4: స్థానిక బార్ అసోసియేషను (న్యాయవాదుల సంఘం) కు అధ్యక్షులుగా శ్రీ పమిడి ముక్కల సూర్యనారాయణ - కె. సాయి మోహన్‌రావు-కార్యదర్శి, మురారి లక్ష్మీపతి, పి. వెంకటేశ్వరరావు, ఎస్. నాగేశ్వరరావు, సి. బి. వై. ఎస్. కాత్రి ఎం. ప్రసాదరావులు ఎన్నికయ్యారు. (వి)

...వకాశములకు
...ATION
...తి: 2/3 సంవత్సరములు.
...త) వయస్సు: 17/18 సం॥లు.
...HANBAD, (BIHAR) Govt. of INDIA.
...దగలరు. ఈ విషయములు
...సంప్రదించి ధృవీకరించుకోవచ్చును.
V.V. REDDY, DIRECTOR
PHONE: 576
...g Institute

మండలాలలో బస్ రూట్లు ప్రయివేట్ ఆపరేటర్లకు అప్పగింత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 4: మండల ప్రధాన కేంద్రాలనుంచి అన్ని గ్రామాలకు బస్సులను నడిపేందుకుగాను గ్రామీణ రూట్లను ప్రయివేటు యజమానులకు అప్పగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు రవాణాశాఖ మంత్రి శ్రీ డి. సత్యనారాయణ నేడు తెలిపారు.

ప్రయివేటువారికి నిర్ణీతకాలం రూట్లను అప్పగించి అందుకు సంబంధించినరోడ్లను అభివృద్ధిచేసే బాధ్యతను కూడా వారిపైపే పెట్టాలని భావిస్తున్నట్లు ఒకఇంటర్వ్యూలో ఆయన చెప్పారు.

ఆర్.టి.సి. అన్ని రూట్లలో బస్సులు నడపలేకపోతున్నందువల్ల జాతీయ, రాష్ట్ర జిల్లా రహదారులలో మాత్రం బస్సులను నడిపేపనిని సంస్థకు కేటాయించి మండలాలనుంచి గ్రామీణ ప్రాంతాలలో బస్సులను నడిపేపనిని ప్రయివేటువారికి అప్పగించాలని అనుకుంటున్నట్లు అయన వివరించారు.

రాష్ట్రంలో 32వేల గ్రామాలుండగా 24వేల గ్రామాలకు బస్సు సౌకర్యం కలిగిందనీ మరో 8వేల గ్రామాలకు రోడ్లు మెరుగుపరిచి రవాణా సౌకర్యం కల్పించవలసి ఉందని తెలిపారు.

బాధ్యత స్వీకరించి రోడ్లు మెరుగుపరిచే పనిని పూర్తిచేస్తే రవాణాసౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయా జిల్లాల ప్రణాళికాధికారులు అధ్యక్షులకు జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం స్పష్టంచేసినట్లు అయన చెప్పారు.

శ్రీ కాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలలో బస్ రూట్లను జాతీయంచేసే కార్యక్రమం త్వరలో ప్రారంభమవుతుందని మంత్రి ప్రకటించారు.

ఉమ్మడిగా బస్సులను నడుపుకునే విషయంలోనూ, కండక్టర్లకు, డ్రైవర్లకు వరస్పరం సదుపాయాలు కల్పించుకొనే విషయంలోనూ, కర్ణాటకలో ఈ నెల 7వ తేదీన ఒప్పందాన్ని జరుపుకొంటున్నట్లు తెలిపారు.

మనరాష్ట్రంనుంచి వెళ్లే సరుకు లారీలు ఒరిస్సాలో ప్రవేశిస్తే ప్రవేశ పన్నుగా ప్రస్తుతం 138 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారని ఆయన చెప్పాడు ఈ పద్ధతిని లారీకి ప్రవేశపన్నుకింద సంవత్సరానికి 1500 రూపాయలు చెల్లించేట్లు ఒప్పందం చేసుకున్నామని తెలిపాడు

ఏ పార్టీతోనైనా సి. పి. ఐ. సీట్ల సర్దుబాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 4: రానున్న స్థానిక స్వపరిపాలనా సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులను బలపరిచే అవకాశమొస్తే త్రోసివుచ్చదని శాసన సభలో సి.పి.ఐ. నాయకుడు శ్రీ చెన్నమనేని రాజేశ్వరరావు చెప్పారు.

''అయినా ఎవరిపార్టీ బలంమీద వారు రావటమే ఆరోగ్యకరం. శ్రేయస్కరం'' అని శ్రీ రాజేశ్వరరావు ఇవాళ ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ తమంతట తాముగా ఎన్నికల సమయంలో ఇతర పార్టీలతో సీట్ల సర్దుబాటు చేసుకోమని తెలిపాడు.

ఒకవేళ తెలుగుదేశం పార్టీవారే సీట్ల సర్దుబాటు నిమిత్తమై మీ నద్దకు వస్తే

సహకార సంఘాల ద్వారా సరసమైన దరలకు ...న నగరాల్లో కాయగూరల క్రయవిక్రయాలు

ఆర్. సి.

ఈ క్రింది గూడూరు మండలం.

(ప్రజాహిత కార్యాలకు ప్రతినిధి)

అవసరమైనట్లు నెల్లూ. ఆగస్టు 4: భూసేకరణ (సవరణ) కూరగాయల 1894. భూసేకరణ చట్టాన్ని హైదరా నిబంధనల మేరకు ఆ విషయపట్టణం, ఎడుక నిమిత్తం ఇందుమూలగా ప్రాంతం కలెక్టరువారు చట్టంలోని 4 ఖండి. లభ్యమైన అధికారాలను వినియోగిస్తూ. రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి అధికారమిస్తున్నాడు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉప విభాగం కలెక్టరువారు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూ 5.ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను ఇందుమూలంగా నియమిస్తున్నాడు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలం : ...ను

గ్రామము : గమళ్ల పాలెం H/O వరిగొండ

సర్వే నెం.	భూమియొక్క వివరము	అనుభవదారు పేరు
757/2(P)	T.J మెట్ట	శ్రీ కోసూరు సుప్రసన్నయ్య S/O రామయ్య గమళ్లపా...

భోపాల్ విషవాయుబాధితుల పరిహారానికి ఈ నెలలోనే బారత కోర్టులో కేసు దాఖలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4: భోపాల్ విషవాయు సంక్షోభ బాధితుల పరిహారం నిమిత్తం యూనియన్ కార్బైడ్ కంపెనీపై ఒక భారతీయ న్యాయస్థానంలో ఈ నెలలోనే కేసు దాఖలు చేయటం జరుగుతుందని పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ చిదంబరం రాజ్యసభకు తెలియచేశారు.

గాస్ సంక్షోభ బాధితుల పునరావాసం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం మధ్య ప్రదేశ్ ప్రభుత్వానికి అప్పుగా యింత వరకూ రు. 55 కోట్లు విడుదల చేసిందని ఆయన అన్నాడు.

బాధితుల సహాయ పునరావాస కార్యక్రమాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం గత మార్చివరకూ రు. 36 కోట్లు ఖర్చుచేసినట్లు కేంద్రానికి తెలియజేసిందని ఆయన అన్నారు.

చేపల పడవల దిగుమతి

ఆంధ్రాలలో వున్న మత్స్య సంపద వినియోగానికి, ఎగుమతికి వీలుగా సమారూపాయలు చిక్కు పడిందని పారిశ్రామిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ అదుదావలం రాజ్యసభకు తెలియచేశారు.

1985 జూన్ అఖరుకు 5.97 పెద్ద పెద్ద ఫాక్టరీలపై రు. 2655.39 కోట్లు 97890 లఘు పరిశ్రమలపై రు. 954.66 కోట్లు చిక్కువడ్డాయని ఆయన అన్నారు.

లఘుపరిశ్రమల అభివృద్ధి నిధి

రు. 25000 కోట్లలో పారిశ్రామిక అభివృద్ధి బాంకులో లఘు పరిశ్రమల అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయటం జరిగింది. లఘు పరిశ్రమలకు సహాయపడే నిమిత్తం యిప్పటున్న వివిధ పథకాలు ఈ నిధి ద్వారా నిర్వహింప బడగలవని పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. డి. తివారీ రాజ్యసభలో చెప్పడించారు.

లఘు పరిశ్రమల అభివృద్ధి, విస్తరణ అడుపికీకరణ మున్నగు వానికి కావలసిన పెట్టుబడులను ఈ నిధినుంచి సమకూర్చటం జరుగుతుంది.

మళ్లీవస్తున్న మిడతలదండు !

వాషింగ్టన్, ఆగస్టు 4: మిడతలు గుంపులు గుంపులుగా రావడం, వంటలు ధ్వంసంచేసి పోవడం ఒకప్పుడు బాగా ఎక్కువగా జరుగుతుండేది. క్రిమిసంహారక మందుల రంగంలో సాధించిన పురోగతివల్ల కాలక్రమంలో పంటలకు ఈ బెడద తగ్గుముఖం పట్టింది. కాగా, ఇప్పుడు మరోసారి ప్రపంచ వ్యాప్తంగా మిడతలు విజృంభించి ప్రమాదం ఏర్పడడంతో అమెరికన్ శాస్త్రవేత్తలు వీటిని నిర్మూలించేందుకు అంతర్జాతీయ స్థాయిలో కృషి ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

గత50 ఏళ్లలో ఎప్పుడూ లేనంతటి ఎక్కువ సంఖ్యలో మిడతలు పుట్టుకొచ్చే అవకాశాలేర్పడుతున్నాయని. దక్షిణ అమెరికా కూడా ఈ బెడదను ఎదుర్కొనవలసి రావచ్చునని బక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ అధికారి వి కోలస్ రేమండ్ వెల్లడించాడు.

ఇలావుండగా, "టాగోశకంగా ఇప్పుడు మనం మిడతల ఉత్పత్తి కాలంలోకి ప్రవేశిస్తున్నాము. గాలి, ఉష్ణోగ్రత, వర్షపాతం అనుకూలంగా వుంటే మారిటీనియానుంచి ఇండియా వరకు పెక్కు దేశాలపై దీని ప్రభావం పడవచ్చు" అని అంతర్జాతీయ అభివృద్ధికి ఉద్దేశించినఅమెరికన్ సంస్థ అధికారి డోనాల్డ్ రెయి పేర్కొన్నాడు.

మిడతల నిర్మూలనకు జరుగుతున్న కృషికి అమెరికన్ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలు ఎంతగానో సహకరిస్తున్నాయి. భూమి ఉపరితలంపైన గాలిలో తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల వివరాలను ఈ ఉపగ్రహాలనుంచి వచ్చే ఫోటోలు వెల్లడిస్తున్నాయి. మిడతల పుట్టుకకు తేమ బాగా అనుకూలిస్తుంది. తేమ గల ప్రాంతాలను ఉపగ్రహం ఫోటోలు గుర్తించగానే అయా ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యగా క్రిమిసంహారక మందులను చల్లడం వల్ల మిడతల పుట్టుకను నిరోధించవచ్చును.

ఇటీవల దుర్భిక్షం విషయంలో స్పందించినట్టుగానే మిడతల బెడదపట్ల కూడా అంతర్జాతీయ స్థాయిలో స్పందించి ఆఫ్రికాను ఆదుకోవాలని అంతర్జాతీయ అభివృద్ధికి ఉద్దేశించిన అమెరికన్ సంస్థ ఎ.ఐ.డి. విద్యార్థులుడు పీటర్ మెక్‌ఫర్సన్ విజ్ఞప్తి చేశాడు. మిడతలబెడద తీవ్రతను వివరిస్తూ ఆయన ఒక్కోమిడతలదండు రోజుకు 80,000 మెట్రిక్ టన్నుల ఖాద్యం పంటను భస్మంచేస్తుందని తెలిపాడు దక్షిణ. ఉత్తర ఆఫ్రికా ప్రాంతాలలో పెద్దపెద్ద మిడతలదండులు ఏర్పడుతున్నాయని, సూడాన్‌లో నైలునదికి తూర్పుగాను, చాడ్ అంతటాసుమారు 10 లక్షల మిడతలతో కూడుకొవున్న మిడతల గుంపులు కనిపిస్తున్నాయని ఆయన వెల్లడించాడు. వచ్చే మార్చి నాటికి ఇథియోపియాలోని అనుకూల ప్రదేశాలనుంచి మరిన్ని మిడతలు పుట్టుకొస్తాయని భావిస్తున్నట్లుగా కూడా ఆయన చెప్పాడు.

సూడాన్‌లో మిడతలబెడద వివారణకు ఎ.ఐ.డి 10లక్షల డాలర్లనుఅందజేస్తున్నదని యూరప్ సహాజం. నెదర్లాండ్స్ ప్రభుత్వం ఒక్కొక్కటి 10 లక్షం డాలర్లవంతున అదనంగా సమకూర్చాయని ఆయన వివరించారు.

మలేసియాలో అధికార పార్టీ విజయం

కౌలాలంపూర్, ఆగస్టు 4 మలేషియా పార్లమెంటుకు జరిగిన 7వ సాధారణ ఎన్నికలలో అధికారజాతీయ పార్టీ మూడింతలరెండువంతులు మెజారిటీని అవలీలగా సాధించింది. రాష్ట్రీయాసన సభలకు జరిగిన ఎన్నికలలో కూడా ఈ పార్టీ ప్రతిపక్షాలను చిత్తుగా ఓడించి తమ అధీకారాన్ని నిలబెట్టుకున్నది.

177 స్థానాలున్న పార్లమెంట్‌లో ప్రధాని డాక్టర్ మహాతీర్ మహమ్మద్ నాయకత్వంలోని జాతీయ కూటమి 148 స్థానాలను సైవసం చేసుకోగా. ప్రతిపక్ష పార్టీలకు, ఇండిపెండెంటు అభ్యర్థులకు కేవలం 24 స్థానాలుమాత్రమే దక్కాయి.

అధికారి జాతీయ కూటమిలో ప్రధానికి చెందిన యునైటెడ్ మలే జాతీయసంస్థ పైనా మలేషియా అసోసియేషన్— టాన్ కూన్ స్వాన్, మలేషియా ఇండియన్ కాంగ్రెస్—సామీ వెల్లు పార్టీలు ప్రధాన భాగస్వామ్య పక్షాలుగా పోటీ చేసాయి.

ఓటమి చవిచూసిన ప్రధాన ప్రతిపక్షంలో పాన్ మలేషియన్ ఇస్లామిక్ పార్టీ, సోషలిస్ట్ డెమోక్రాటిక్ పార్టీలు ఉన్నాయి.

అరు పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసిన మలేషియా ఇండియన్ కాంగ్రెసు మొత్తం అన్ని స్థానాల్లోనూ కులుపుగా గెలిచింది.

ప్రధాని డాక్టర్ మహాతీర్ మహమ్మద్ 15వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కేంద్ర మంత్రులు, ముఖ్య మంత్రులు, వారివారి నియోజక వర్గాల్లో విజయ పతకాన్ని ఎగురవేశారు.

1957లో బ్రిటిష్ నుండి విముక్తి పొందిన మలేషియాలో 7వ సారిగా జరిగిన ఈ ఎన్నికల ఫలితాలు వెల్లడి అయిన వెంటనే డాక్టర్ మహాతీర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "మాకు మూడింట రెండింతల మెజారిటీరావచ్చని అందరూ అనుకున్నారు కానీ వచ్చింది వంచేవంటే మావిధానాలు సరియైనవి కనుక' అని వ్యాఖ్యానించారు.

"మాకుఅధికారాన్నిస్తే మద్యపానాన్ని నిషేధిస్తాం. పాశ్చాత్య సంగీతాన్ని పారదోలుతాం" అని నెత్తిన నోరు పెట్టుకొని ప్రచారం చేసిన పార్టీ ఇస్లాం—సామీ—మలేషియా ఒక స్థానాన్ని మాత్రమే గెలుచుకోగలిగింది

ఉత్పత్తిలో నైపుణ్య సంవత్సరం-87

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4: 1987వ సంవత్సరాన్ని ఉత్పత్తిలో నైపుణ్యతను పాటించే సంవత్సరంగా కేంద్రప్రభుత్వం ప్రకటించవచ్చునని జాతీయ ఉత్పాదకతామండలి డైరెక్టర్ జనరల్ డా॥ జి. కె. శ్రీ పోమవారం విలేకరుల సమావేశంలో చెప్పాడు. 1986 సంవత్సరంలో నవంబర్ నెలను నైపుణ్యతా నెలగా కూడ కేంద్రం ప్రకటిస్తుందని ఆయన చెప్పాడు.

జాతీయ ఉత్పాదకతామండలి 1958లో స్థాపించబడిందనీ. అప్పటినుండీ ఉత్పాదకతపై అనేక సదస్సులూ. అధ్యయన శిబిరాలూ, చర్చావేదికలను మండలి నిర్వహించిందని డాక్టర్ శ్రీ చెప్పాడు.

"మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంలో ఉత్పాదకత" అన్న అంశంపై అక్టోబర్ 29 నుండి 31వ తేదీ వరకూ జాతీయ సదస్సు నిర్వహిస్తారనీ, దీనిని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి ప్రారంభిస్తారని డాక్టర్ శ్రీ చెప్పాడు.

ఇదే అంశంపై కౌలాలంపూర్‌లో నవంబర్ మొదటి వారంలో అంతర్జాతీయ సదస్సుజరుగుతుందనీ అనియా దేశాల ఉత్పాదకతా మండలి అధ్యక్షులు ఇరవై మంది ప్రతినిధులు హాజరవుతారని ఆయన అన్నారు. మన దేశం నుండి వెళ్ళే ప్రతినిధి వర్గానికి పరిశ్రమల మంత్రిశ్రీనారాయణ్‌దత్తతివారీ నాయకత్వంవహిస్తారని ఆయన అన్నాడు.

అదే అంశంపై సెప్టెంబరు 25,26 తేదీల్లో జాతీయ గోష్ఠి జరుగుతుందనీ, కార్మికమంత్రి శ్రీ ఎన్.ఏ. సంగ్మాదానిని ప్రారంభిస్తారని ఆయన అన్నాడు.

కేంద్రప్రభుత్వ విధానం అనుసారంగా ఇప్పటికి ఏడురంగాల్లో ఉత్పాదక బోర్డులను ఏర్పాటు చేశామనీ ఆయన చెప్పాడు ఈ బోర్డులు అయారంగాల్లో ఉత్పత్తిని పెంచడానికి ప్రధానంగా కృషి చేస్తాయని ఉత్పత్తి తగ్గుదలకు గల కారణాలను కనుగొని పరిష్కారానికి కృషి చేస్తాయని ఆయన అన్నాడు

ప్రభుత్వ రంగంలో జరిగే ఉత్పత్తి మీద ఎలా ప్రణాళిక లక్ష్యాల విజయం ఆధారపడి వుంటుందని ఆయనఅన్నాడు.

ప్రయివేటురంగంలో ఉత్పాదకత గణనీయంగా పెరిగిందనీ, ఇల్. హెచ్ ఎం టి ఓ ఎస్ జి.సి లాంటి పరిశ్రమల్లో కూడా యాజమాన్యం సమర్థతను కల్గి ఉన్నదని డాక్టర్ శ్రీ అన్నాడు,

అదే అంశంపై సెప్టెంబరు 25,26 తేదీల్లో జాతీయ గోష్ఠి జరుగుతుందనీ, కార్మికమంత్రి శ్రీ ఎన్.ఏ. సంగ్మాదానిని ప్రారంభిస్తారని ఆయన అన్నాడు.

కేంద్రప్రభుత్వ విధానం అనుసారంగా ఇప్పటికి ఏడురంగాల్లో ఉత్పాదక బోర్డులను ఏర్పాటు చేశామనీ ఆయన చెప్పాడు

విశాఖఉక్కుపాక్టరీవ్యయం 3897 కోట్లు

న్యూఢిల్లి, ఆగస్టు 4 విశాఖ ఉక్కు కర్మాగార వ్యయం రు. 3897 కోట్ల 28 లక్షలు. ఇందులో విదేశీ ద్రవ్యం విలువ రు. 679 కోట్ల 69 లక్షలు. ఉక్కు గనుల మంత్రి శ్రీ కె. పి. పండా యీ విషయం లోక్‌సభలో వయద్‌పాహబుద్దీన్‌కు తెలిపాడు.

దూరదర్శన్ వ్యవస్థలో మార్పులేదు

అవదికాడులను సీనియర్ పదవులకు నియమించడం ద్వారా దూరదర్శన్‌పాలనా వ్యవస్థలో ఎలాటి మార్పు చేసే ఆలోచన లేదని సమాచారమంత్రి శ్రీ గాడ్గిల్ చెప్పారు. పరిపాలనా సర్వీసుకు చెందిన వారే పర్యవేక్షణ బాధ్యతలు కలిగివుంటారని తెలియ చేశారు. పత్రుల ప్రశ్నలకు జవాబిస్తూ ప్రధానమంత్రి స్వయంగా శ్రద్ధవహించడంతో టి.వి. కార్యక్రమాలు మెరుగయాయని వివరించాడు.

పొరుగు దేశంలో మన టి.వి. కార్యక్రమాలు బాగా ఆదర్శిస్తున్నాయని కనుక వినోద కాలక్షేపం బాగానే యివ్వగలుగుతున్నట్లు విశదమవుతోందని చెప్పాడు.

ప్రపంచ బ్యాంకు

గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమాలకు సహాయంగా 375.619మి. డాలర్లు ప్రపంచ బ్యాంకు సమకూర్చిందని రాజ్యసభలో తెలియ జేశారు. మధ్య ప్రదేశ్‌కు అందరికంటె ఎక్కువ మొత్తం అనగా ఋణంలో 16.23శాతం లభించింది.

ఈక్విటీ నిధి

లఘుపరిశ్రమలు పెంపొందించడానికి జాతీయ ఈక్విటీ నిధి ప్రారంభించాలని ప్రభుత్వం సంకల్పించింది. వివరాలు ఖరారవుతున్నవని పరిశ్రమల మంత్రి శ్రీ తివారి చెప్పాడు

గోదుమ ఉత్పత్తి

1986—88లో 170 లక్షల టన్నుల గోదుమ ఉత్పత్తి అయినట్లు అంచనా వేయబడింది. వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ మక్వానా లోక్ సభలో వెల్లడించారు నిదుడు యిది 44.2 మి టన్నులే

86—87లో గోధుమ సేకరణ యిప్పటి వరకు 10.49 మి. టన్నులు కిదుడు యిదే సీజనులో సేకరించిన సరుకు 10.34 మి. టన్నులు

మంచినీటి సప్లయ్

85—86లో 45.198 గ్రామాలకు మంచి నీరు సరఫరా సౌకర్యం కల్పించినట్లు శ్రీ మక్వానా చెప్పాడు. ఎడిన ప్రణాళికాకాలంలో గ్రామీణ జనాభా అంతటికీ యీ సదుపాయం అందిస్తుందన్నారు.

సైనికచర్య - జయవర్ధనే హెచ్చరిక

కొలంబో, ఆగస్టు 4: ప్రత్యేక తమిళ రాష్ట్రం కోసం జరుగుతున్న ఆందోళనలు పరిష్కరించడానికి ప్రస్తుతం సాగుతున్న శాంతి చర్చలు విఫలమయ్యే పక్షంలో ప్రభుత్వం సైనిక చర్యకు పూనుకోక తప్పదని శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జూనియస్ జయవర్ధనే చెప్పారు.

'వెన్నుపూసా' అనే ప్రాంతంలో విన్న ఒక యువజన సదస్సులో మాట్లాడుతూ, ప్రస్తుత సమస్యను పరిష్కరించడానికి అసంఖ్యాకంగా ప్రతిపాదనలు చేసినందువల్ల, మళ్ళీ ప్రత్యేకంగా ప్రజాభిప్రాయ సేకరణ అవసరం లేదని చెప్పాడు.

దేశానికి ఉన్న ఏకైక స్వరూపాన్ని పరిరక్షించడం జరుగుతుందనీ, ప్రభుత్వం చేసే కొత్త ప్రతిపాదనలు అమలు కొనసాగి తీరుతుందని ఆయన చెప్పాడు.

అమెరికా ప్రభుత్వానికి శ్రీలంక తమిళుల వినతి

న్యూయార్క్: శ్రీలంకలో ప్రజలను వ్యతిరేకంగా ఉపయోగించడానికి వీలు కల్పించే సహాయ సహకారాలను అక్కడి ప్రభుత్వానికి అందించవద్దని శ్రీలంక తమిళ తిరుగుబాటువర్గం నాయకుడు అమెరికా ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు ఇక్కడి ఒక అమెరికా ఎత్తిక తెలిపింది

'మాకుమ్మడి హత్యలకు గురవుతున్న ఒక దేశప్రజలం మేము" అని అమెరికా ప్రజలు మమ్మల్ని గుర్తించాలనేదే మా అభ్యర్థన అని లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం వర్గానికి చెందిన వేలుపిళ్ళై ప్రభాకరన్ "న్యూస్‌వీక్" పత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో తెలియ చేశాడు

మా ప్రజలను ధ్వంసం చేయడానికి వలికివచ్చే సహాయాన్ని అపివేయాల్సిందిగా అమెరికా ప్రభుత్వానికి మా అభ్యర్థన' అని ఆయన చెప్పాడు

గుంతకల్ సమీపంలో గూడ్స్ ప్రమాదం

హైదరాబాద్, ఆగస్టు 4: దక్షిణమధ్య రైల్వే గుత్తి—గుంతకల్లు మధ్య బ్రాడ్ గేజ్ సెక్షనులో పాతకోట చెరువు స్టేషనువద్ద గూడ్సురైలు పట్టాలు తప్పగా రాకపోకలకు అటంకంకలిగింది. ఈ సాయంత్రం 6 గంటలకు తిరిగి రాక పోకలకు వీలు కలగగలదని రైల్వే అధికారులు ప్రకటించారు.

వాడి—మద్రాసు ఎక్స్‌ప్రెస్. సికింద్రాబాదు, కాజీపేట, విజయవాడ మీదుగా నడుస్తుంది. హైదరాబాదు — బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లువద్ద నిలిపివేశారు. ప్రయాణీకులను రోడ్డుమార్గాన ధర్మవరం చేర్చారు. అక్కడ నుంచి ప్రత్యేక రైలులో పెడతారు.

బెంగుళూరు నుంచి బయలుదేరవలసిన పున్న హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ యివాళ బెంగుళూరు — గుంతకల్లు మధ్య రద్దు చేశారు.

తిరువనంతపురం రాయలసీమ ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు వద్ద నిలిపివేశారు. ప్రయాణీకులను మీటర్‌గేజ్ మీదుగా పేరే రైలులో తిరుపతి తీసుకెళుతున్నారు. హైదరాబాదు రాయలసీమ రాయలసీమ ఎక్స్‌ప్రెస్. బెంగుళూరు—హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు నుంచి బయలుదేరతాయి.

బొంబాయి—మద్రాసు జనతా గుంతకల్లువద్ద ఆవిపేస్తున్నాడు. వారిని బొంబాయి మెయిల్‌లో మద్రాసు పంపిస్తాడు. మద్రాసు—బొంబాయి మెయిలు గుత్తివద్ద ఆవిపేసి రోడ్డు మార్గాన గుంతకల్లు చేర్చి అక్కడ నుంచి నెం. 13 ఎక్స్‌ప్రెస్‌ను నెం. 10 మెయిలుగా మార్చి బొంబాయి పంపిస్తాడు.

కదిరిలో జూనియర్ డిగ్రీ కాలేజీలకు 11దాకా సెలవు

కదిరి, ఆగస్టు 4 స్థానిక జూనియర్ డిగ్రీ కళాశాలను ఈనెం 11దాకా మూసివేస్తున్నట్లు ఈ కళాశాల ప్రిన్సిపాళ్ళు ప్రకటించారు. సెలవు ప్రకటించినందుకు స్థానిక వెనుకబడిన తరగతుల, షె.కు. షె.తెగల విద్యార్థి సంఘాలు తీవ్రంగా విరసన వ్యక్తం చేశాయి.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి చెందిన అధ్యాపకులాల విద్యార్థులు కొందరు రెక్కచర్లు పన్నినకుట్ర కొంతంగా ఇలా సెలవు ప్రకటించారని ప్రభుత్వ ఉత్తర్వు లేకుండానే సెలవు ప్రకటించటం లోక నీయమని వి సంఘాలు పేర్కొన్నాయి. విద్యాసంస్థలకు ప్రకటించిన సెలవును రద్దుచేయాలని వారు డిమాండు చేశారు.

కామన్వెల్తు చీలదు : ముగాబే ఆశాభావం

లండన్, ఆగస్టు 4: దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై ఆంక్షలు విధించడానికి బ్రిటన్ తిరస్కరించిన మార్పాన కామన్వెల్తులో చీలిక వస్తుందనే ఊహాగానాలను తిండబ్వే ప్రధాని శ్రీ రాబర్ట్ముగాబె కొట్టివేశారు

శనివారం బ్రిటిష్ టెలివిజన్‌లో ఆయన ప్రసంగించారు లోగడ రోడేషియా సంబంధం పట్టినట్టుగా కామన్వెల్తు చీలిపోలేదు గదా అని ఆయన అంటూ బాధ్యతారహిత కారణాలవల్ల అరెండుకు చీలిపోవాలి అని తిరిగి ప్రశ్నించాడు.

దక్షిణాఫ్రికా విషయంలో బ్రిటిష్ ప్రధాని శ్రీ మార్గరెట్ థాచర్ ఏమి చెబుతుందో చివరదానికి కామన్వెల్తు వాయిదులు ఇక్కడికి వచ్చారని ఆయన అన్నారు

రజనీష్‌పై హక్కుల తీర్మానం

న్యూఢిల్లీ ఆగస్టు 4: ఆచార్య రజనీష్ ఫౌండేషన్ పార్లమెంటును "పరిపక్వతలేని గా వర్ణించడంపట్ల శ్రీ ఎదుదందవరే (బ) లోక్ సభలో అక్షేపణ తెలిపారు లయగ్రస్తై హక్కుల తీర్మానం ప్రతిపాదించాడు

భగవాన్ రజనీష్ పార్లమెంటుకు అర్హుడా అలాఅనడానికి అయుకెంత మొండి ధైర్యం అని ప్రశ్నించాడు

అగ్రరాజ్యాలపై ఒత్తిడితో ఆరుదేశాల సన్నాహం

మెక్సికోసిటీ, ఆగస్టు 4: అణుపాటవ పరీక్షలపై రెండేళ్ళపాటు మారిటోరియంకు అగ్ర రాజ్యాలు రెండింటిచేత అంగీకరింపచేయటానికి అహరహమూ ప్రయత్నిస్తున్న ఆరు శాంతి సాధనదేశాల నాయకులు మెక్సికోలోని ఇక్స్‌టాపాలో 6వ తేదీనుంచి రెండు రోజులపాటు సమావేశమౌతున్నారు.

1984లో ఏర్పాటు చేయబడిన ఈ శాంతి సాధనదేశాల బృందంలో భారత్, అర్జెంటీనా, గ్రీస్, మెక్సికో, స్వీడన్, టాంజానియాలు వున్నాయి.

ఇక్స్‌టాపా సమావేశంలో ఈదేశాలు అయుధాల పోటీని విరమించవలసిందని అగ్రరాజ్యాలను అభ్యర్థిస్తాయని మెక్సికో అధికారులు వెల్లడించారు,

అణుపాటవ పరీక్షల తవిభీకి కొత్త పద్ధతులను ఈ దేశాలు సూచించవచ్చనీ, అగ్రరాజ్యాలు అంగీకరిస్తే ఈ తనిఖీకి కావలసిన నిబ్బందినీ, నిధులనూ సమకూర్చటానికి కూడ సంసిద్ధతను తెలియచేయగలవని ఈ అధికారులు వెల్లడించారు.

శాంతి సాధన దేశాల బృందం స్టార్ వార్స్ పథకాన్ని కూడ వ్యతిరేకించగలదని కూడా వీరు వెల్లడించారు.

అణుపాటవ పరీక్షల నిలుపుదల, అణ్వస్త్రాల తయారీని బంద్‌చేయటం, అంతరిక్షాన్ని ఇతరులపై దాడికి వినియోగించకుండ వుండటం అన్ని విధాలా శాంతి సాధన దేశాల లక్ష్యాలు.

ఆరు దేశాల నాయకులు మంగళ, బుధవారాలలో చర్చలు జరిపిన మీదట గురువారం నాడు ఒక సంయుక్త ప్రకటన జారీ చేయగలరని మెక్సికో అధికారులు వెల్లడించారు.

అణ్వస్త్ర రంగాలలో సమాన్యా నేనే అనే పద్ధతులు పోటీ పడుతున్న అమెరికా రష్యాలు తమ ప్రతిపాదనలను అంగీకరించటం ద్వారా సమస్య దిగి వచ్చాలా నేను దిగి వచ్చాలా అన్న పద్ధతిలో కాకుండా రాజీ పడటానికి అవకాశం వుంటుందని అయా దేశాల అధినేతలూ విశ్వసిస్తున్నారు.

నల్గొండలో పూర్తిబంద్

నల్గొండ, ఆగస్టు 4: పెంచిన రిజర్వేషన్లకు విరసనగా నవసంఘర్ష సమితి పిలుపుమేరకు నల్గొండలో పూర్తిబంద్ పాటించబడింది.

బంద్ ప్రశాంతంగా జరిగింది. ఆర్. టి.సి. డిపోవాడు బస్సులు నడపలేదు. సినిమాహాళ్లు. హోటళ్లు, దుకాణాలు, అన్ని వ్యాపారసంస్థలూ బంద్ పాటించాయి. విద్యార్థులు విద్యాసంస్థలను బాయ్‌కాట్ చేశారు. (కం)

అంతర్జాతీయ నేరస్థుని అరెసు

అనంతపురం, ఆగస్టు 4: అంతర్జాతీయ నేరస్థుడు శివరాజ్‌ను అనంతపురంజిల్లా పుట్టపర్తిలో పోలీసులు అరెస్టు చేశారు. స్వామి మాధవానందగా చెలామణి అవుతున్న ఇతని అసలు పేరు డా॥ యు. ఎం. ఎస్. రాజు వయసు 40 సంవత్సరాలు. ఆస్ట్రేలియా తమిళ కుటుంబానికి చెందిన శివరాజు మలేసియాపౌడుప్రపంచమంతటా పర్యటిస్తూ అనేకమందిని మోసంచేసి డబ్బు, బంగారు ఆభరణాలు వారినుంచి సంగ్రహించి వాడని పోలీసులు తెలిపారు.

గతనెలలో పుట్టపర్తి వచ్చి ఒక లాడ్జిలో బసచేసిన ఈ వ్యక్తిని అనుమానాస్పద స్థితిలో తిరుగుతూవుండగా పోలీసులు అరెస్టుచేసి, అతని వద్ద రు.60వేలు విలువచేసే నగలు, చేవు రికార్డులు, వాచీలు, కెమెరాలు తదితర సామగ్రి బాంకు పాసుబుక్కులు, ఫిక్సెడ్ డిపాజిటు రశీదులు స్వాధీనం చేసుకొన్నారు.

ప్రశాంతి నిలయం సందర్శించే సాయి భక్తులను పూర్తిగా తనిఖి చేయాలని ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల పోలీసు అధికారులు సమావేశంలో నిర్ణయించారని ఐ.జి, జ. శ్రీ జస్పాల్ సింగ్ తెలిపారు.

ఇటలీ, మలేసియా, అమ్స్టర్డామ్, బెల్జియంలలోనేరస్థుడు శివరాజ్ కార్యకలాపాలలవివరాలను తెలిపాలని 'ఇంటర్‌పోల్'ను కోరారు.

జాతీయ పోటీకి తెలంగాణా బాడీ బిల్డర్స్ బృందం

హైదరాబాద్, ఆగస్టు 4: కుల్తాన్‌బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాలలో తెలంగాణా బాడీబిల్డర్స్ అసోసియేషన్ సెలక్షన్ పోటీలో శ్రీ ఎ. చందర్, శ్రీ జాన్ ప్రేమకుమార్, శ్రీ పి. వేంకటేశ్వరరావుయాదవ్, శ్రీ సి. సురేష్ కుమార్ శ్రీ మహేందర్ సింగ్, శ్రీ రేహాండు, శ్రీ కె. సంజీవయాదవ్, శ్రీ బేవానీ ఇరావీ, శ్రీఓయిల్‌ప్రాన్సిస్ శ్రీహుస్సేనీఅలీపాలో గెలుపొందారు. వీరు అగస్టుమూడోతేదీనుండిఅయిదోతేదీవరకు మద్రాసులో జరుగుతున్న సీనియర్ నేషనల్ బాడిబిల్డింగు చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొంటారని హనుమాన్ వ్యాయామశాల గౌరవ కార్యదర్శి శ్రీ యస్. రత్నం తెలిపాడు. వీరికి నాయకత్వం శ్రీ జాన్ ప్రేమ్ కుమార్ వహిస్తారని ఆయన తెలిపాడు.

వీరితోబాటు న్యాయ నిర్ణేతలుగా శ్రీ టి. వి. కృష్ణ, శ్రీ శ్రీనివాస్ గౌడు, యన్. పి. మోహన్‌కూడా పాల్గొంటారని రత్నం తెలిపాడు. (కం)

నిజామాబాద్ కొళాయిలలో మురికి నీరు

నిజామాబాద్, ఆగస్టు 4: నెలరోజులుగా పట్టణ ప్రజలకు త్రాగటానికి చెత్త చెదారం, క్రిమికీటకాలతో కూడిన అసుపత్రని మురికినీరే సరఫరా అవుతుండటంతో వచ్చకామెర్ల వంటి అంటువ్యాధులు ఏ క్షణాన అయినా ప్రబల వచ్చని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.

నీటిని శుభ్రం చేసే క్లోరినింగ్ పొడుకొరత ఏర్పడిందని అందువల్ల పరిశుభ్రమైన నీటిని అందించలేక పోతున్నామని మున్సిపల్ అధికారులు అంటున్నారు,

ప్రజలు అధిక సంఖ్యలో ఆనారోగ్యానికి, వివిధ వ్యాధులకు గురికాకముందే అధికారులు తక్షణ చర్యలు తీసుకొని పరిశుభ్రమైన నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీమధుకర్ విజ్ఞప్తి చేశాడు.

బోధన్ మున్సిఫ్ కోర్టులో 300లేబర్ కేసులు దాఖలు

బోధన్, ఆగస్టు 4 బోధన మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో దాదాపు 300 కేసులు దాఖలు చేశామని బోధన్ అసిస్టెంట్ లేజరు ఆఫీసరు శ్రీ బాబామొయినుద్దీన్ తెలిపాడు, అందులో 14 కేసుల విచారణ జేసి మొత్తం రు. 6010 జరిమానాలు విధించారన్నాడు. (కం)

వృక్ష సంతతిపై 14 సంపుటాల సర్వస్వం

'సైబీరియా వృక్ష సంతతి పై 14 సంపుటాల విజ్ఞాన సర్వస్వంపై సోవియట్‌పండితులు కృషి ప్రారంభించారు. నాలుగువేల రకాల వృక్షజాలం సువిశాలమయిన ప్రాంత వృక్ష సంబంధ వివరాలను పేర్కొనడం యిదే మొదటిసారి.

సైబీరియా వృక్షజాలం జాతీయ ఆర్థిక వ్యవస్థ లోని పలు శాఖలకు చెందిన ఓషధులను అందిస్తోంది. సైబీరియాలో 600 రకాల ఔషధ సంబంధమైన మొక్కలు. 100రకాల అహారపు మొక్కలు. దక్షిణ కొలంది మూలికలు. పరిమళాలను వెదజల్లే మొక్కలు, అలంకరణకు ఉపయోగపడే మొక్కలూ ఉన్నాయి.

ప్రస్తుతం రిటైరు కాను : గవాస్కర్ ప్రకటన

బొంబాయి ఆగస్టు 4 ఆస్ట్రేలియాలో క్రికెట్ సీరీస్ ముగిసిన తరువాత అక్టోబర్‌లో గవాస్కర్ ఇన్ క్రికెట్ నుంచి విరమించుకొంటారని వెలువడిన వార్తలను ఆయన ఖండించాడు. ఆస్ట్రేలియాటెలివిజన్ తొమ్మిదవ ఛానల్‌కు వ్యాఖ్యాతగా పనిచేయడానికి తాను అంగీకరించలేదని బొంబాయిలో గవాస్కర్ విలేఖరులకు తెలిపాడు.

హృషీకేశ్, ఆగస్టు 4 నమోరీ

రాజ్‌భవన్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్‌యాక్షన్ సమావేశంలో ప్రసంగిస్తున్న గవర్నరు శ్రీమతి కుముద్ బెన్ జోషి.

గూర్ఖా ఫ్రంట్ నాయకుని అజ్ఞాతవాసం

డార్జిలింగ్, ఆగస్టు 4

గూర్ఖాలాండ్ ఉద్యమాన్ని నడుపుతున్న గూర్ఖా జాతీయ విమోచనఫ్రంట్ (జి.ఎన్.ఎల్.ఎఫ్) అధ్యక్షుడు శ్రీ సుభాష్‌ఘైషింగ్ అజ్ఞాతవాసంలోకి వెళ్ళాడు.

పోలీసులు వందమందికిపైగా జి.ఎన్.ఎల్.ఎఫ్. పట్టణదాడులను దౌర్జన్యం దహనకాండ వేరాలకు అరెస్టు చేశారని డార్జిలింగ్ జిల్లా మేజిస్ట్రేటు శ్రీ జి.దాల్ గోపాల్ చెప్పారు.

తుకావర్ తేయాకు తోటల్లో అల్లర్ల అనంతరం ఇప్పుడు పరిస్థితి అదుపులో వుందని మొత్తం తేయాకుతోట ప్రాంతం ప్రస్తుతం ప్రశాంతంగా వుందని శ్రీ దాల్‌గోపాల్ చెప్పారు. ఈ ప్రాంతమంతటాటి.యస్.యఫ్.సి.ఆర్.పి బలగాలను నియమించారు. కొన్నితేయాకు తోటల్లో పని అపుచేయించారు. కొన్ని తోటల్లోమాత్రం పనిచుట్టుగ్గాసాగుతున్నవి.

పరిస్థితి మెరుగు పడినందున శుక్రవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 3 గంటలవరకు కాలింపాంగ్ పట్టణంలో కర్ఫ్యూ సడలించారు.

కాలింపాంగ్, డార్జిలింగ్ పట్టణాలలో ఈరెండు పబ్ డివిజన్‌లోని ప్రధాన రహదారుల్లో పైన్యం గస్తీతిరుగుతున్నది. పోలీసు బందోబస్తుతో కొన్ని ప్రభుత్వ బస్సులు మినహా ఈ ప్రాంతమంతటా వాహనాలు రాకపోకలు లేవని డివిజనల్ మేజిస్ట్రేట్ చెప్పారు. వాహనసౌకర్యం లేక ఆయా ప్రాంతాల్లో చిగబడిపోయిన ప్రభుత్వ ఉద్యోగులను. టూరిస్టులను ఈ బస్సుల్లో పోలీసు రక్షణతో నిలిగురి చేరుస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం 2ఎ యొక్క సవరణ నోటిఫికేషన్ సెక్షన్ క్రింద 4 (1) భూసేకరణ చట్టంప్రకారము జి.ఓ.ఆర్.టి. నెం. 491 ఇరిగేషన్ ప్రాజెక్టు వింగ్ డిపార్టుమెంటు తేది. 28-5-1985

సవరణ

ఈ క్రింద తెలుపబడిన సవరణ డ్రాఫ్టు నోటిఫికేషన్ సెక్షన్ 4(1) క్రింద భూసేకరణ కొరకు ఆర్-3 13-ఆర్ డివియం-16 కి.మీ. 0.00 నుండి 1.850 వరకు విడిసిల్లా గ్రామము. పర్కాల తాలూకా. వరంగల్ జిల్లా పరిధిలో ఆమోదింపబడినది ఈ సూచిక ప్రకారము జి. ఓ. ఆర్. టి. నెంబర్ 491 ప్రాజెక్టు వింగ్ డిపార్టుమెంటు తేది: 28-5-1985 ఉదయం దినపత్రిక తేది. 3-10-1985 పేజి 5 ప్రకటించబడమైనది.

సవరణ

గ్రామము: విడిసిల్లా తాలూకా: పర్కాల జిల్లా: వరంగల్

కొరకు	చదువుము
ఖుష్కి పట్టా సర్వే నెం. 347 ఎకరములు 0-37	ఖుష్కి పట్టా సర్వే నెం. 347 ఎకరములు 0-17
పట్టెదారులు	పట్టెదారులు
వంగరాజ కొమురయ్య	వంగరాజ కొమురయ్య
రామస్వామి	రామస్వామి
మల్లయ్య	మల్లయ్య
చంద్రయ్య	చంద్రయ్య
అయిల్ల కొమురయ్య	అయిల్ల కొమురయ్య

ప్రత్యేక ఉప కలెక్టరు,
భూ సేకరణ విభాగము హుజూరాబాదు

తెలుగు సమాచారం CIPR No. 2463/Adl/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం 5-ఎ యొక్క సవరణ నోటిఫికేషన్ సెక్షన్ 6 క్రింద భూసేకరణ చట్టం ప్రకారము గవర్నమెంటు మెమోరాండం నెం. 890 యల్.ఏ ఆర్. 1/85-1 తేది. 28-5-1985

సవరణ

ఈ క్రింద తెలుపబడిన సవరణ డ్రాఫ్టు డిక్లరేషన్ సెక్షన్ 6 క్రింద భూసేకరణ కొరకు ఆర్-3 13-ఆర్ డివియం-16 కి.మీ. 0.000 నుండి 1.850 వరకు విడిసిల్లా గ్రామము. పర్కాల తాలూకా. వరంగల్ జిల్లా పరిధిలో ఆమోదింపబడినది. ఈ సూచిక ప్రకారము ప్రభుత్వ మెమోరాండం నెం. 890 యల్.ఏ.ఆర్. 1/85-1 తేది. 28-5-1985 ఉదయం దినపత్రిక తేది. 3-10-1985 పేజి 5 ప్రకటించబడమైనది.

సవరణ

గ్రామము: విడిసిల్లా తాలూకా: పర్కాల జిల్లా: వరంగల్

కొరకు	చదువుము
ఖుష్కి పట్టా సర్వే నెం. 347 ఎకరములు 0-37	ఖుష్కి పట్టా సర్వే నెం. 347 ఎకరములు 0-17
పట్టెదారులు	పట్టెదారులు
వంగరాజ కొమురయ్య	వంగరాజ కొమురయ్య
రామస్వామి	రామస్వామి
మల్లయ్య	మల్లయ్య
చంద్రయ్య	చంద్రయ్య
అయిల్ల కొమురయ్య	అయిల్ల కొమురయ్య

ప్రత్యేక ఉపకలెక్టరు
భూ సేకరణ విభాగము, హుజూరాబాదు

తెలుగు సమాచారం CIPR No. 2463/Adl/C2/86

ఇక్కడ మాయమైన విగ్రహాలు ఇంగ్లండ్‌లో దొరికాయి

మద్రాసు, ఆగస్టు 4:

రాష్ట్రాల నుండి దొంగిలింపబడిన అరుదైన విగ్రహాలను ఇంగ్లాండ్‌నుండి తెప్పించడానికి తమిళనాడు ప్రభుత్వం పూనుకున్నది. ఈ విగ్రహాలు ఇప్పుడు ఇంగ్లాండ్‌లోని స్కాట్లండ్ యార్డు పోలీసుల ఆధీనంలో ఉన్నాయి.

12వ శతాబ్దికి చెందిన ఈ విగ్రహాలు 1976లో దొంగిలింప బడ్డాయని దక్షిణ భారత కాంస్య కళానైపుణ్యం అనే అంశంపై జరిగిన సదస్సులో పోలీసు ఐ.జి శ్రీ కె. రాజశేఖరన్ తెలియచేశాడు.

చోళుల కాలానికి సంబంధించిన ఒక నటరాజ విగ్రహం కూడా దొంగిలింప బడిన వాటిలో ఒకటి. దీనివిలువ రూ. 30 లక్షలని అంచనా కట్టాడు. తంజావూరుజిల్లా పతూరు గ్రామంలోని విశ్వనాథస్వామి ఆలయం నుండి ఇది 1976లో మాయమయింది.

మిగిలిన ఐదు విగ్రహాలను అదే సంవత్సరం తిరువిచ్చిరాపల్లి జిల్లా విజ్రమాంగ్ అమ్మాల్ దేవాలయం నుండి తస్కరించాడు.

ఎలా దొరికాయంటే?...

వంద సెంటీమీటర్ల ఎత్తున్న ఒక నటరాజు ఈవిగ్రహాన్ని అమెరికా తముడు సంస్థ లండన్ నుండి కొనుగోలు చేసింది.అయితే ఈవిగ్రహాన్ని కట్టిచేసివ్వమని కోరుతూ దానిని బ్రిటిష్ మ్యూజియంకు పంపింది.

ఈ విగ్రహాన్ని చూసి అనుమానించిన మ్యూజియం అధికారులు స్కాట్లాండ్ యార్డు పోలీసులను అప్రమత్తం చేశారు. అంతకు ముందే తమిళనాడు పోలీసుల నుండి ఫిర్యాదు అందుకున్న స్కాట్లండ్ యార్డు పోలీసులు వెంటనే తమిళనాడుకు సమాచారాన్ని అందచేశారు. దానిని తమ అధీనంలో వారు ఉంచుకున్నారు.

ఇదిలా వుంటే తమ విగ్రహాన్ని తమకు ఇవ్వాలని కోరుతూ అమెరికా తముడు సంస్థ లండన్ కోర్టుల చుట్టూ తిరుగుచున్నది.

వచ్చే నవంబర్‌లో దీనికి సంబంధించిన కేసు విచారణ లండన్‌లో జరుగనున్నది.

పులుల పార్కు

బెంగుళూరు ఆగస్టు 4:

బన్నేర్‌ఘట్ట జాతీయ పార్కులో ఏర్పాటు చేసిన 'పులుల పార్కు' నందర్శించేందుకు ప్రజలకు అనుమతిఇచ్చారు. ఇది దేశంలో మొట్ట మొదటి పులుల పార్కు.

వెటర్నరీ డాక్టర్లకు అన్యాయం జరిగింది

హైదరాబాద్ ఆగస్టు 4:

వేతన కమీషన్ నివేదికలో వెటర్నరీ డాక్టర్లకు అన్యాయం జరిగిందని రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ల సంఘం అధ్యక్షుడు డా॥ జి.జగన్నాథరెడ్డి అసంతృప్తి వ్యక్తంచేశాడు. రాష్ట్రావతరణకు పూర్వం హైదరాబాదు రాష్ట్రంలో వెటర్నరీ డాక్టర్లకు సివిల్ డాక్టర్లతో సమాన ప్రతిపత్తి వేతనం వుండేది కాని 1958 లో నియమించిన వేతన సవరణ కమీషన్ ఏకారణం తెలుపకుండానే ఒక అంతస్తు తగ్గిస్తూన్నేళ్ళను నిర్ధారించాడు. ప్రస్తుత వేతన సంఘం యీ అన్యాయాన్ని తొలగించక పోగా. వెటర్నరీ మెడికల్ డాక్టర్ల మధ్యవ్యత్యాసాన్ని మరింత పెంచి అన్యాయం చేసిందని ఆయన అన్నాడు.

అనేక ఇతర రాష్ట్రాలలో వెటర్నరీ డాక్టర్లకు మెడికల్ డాక్టర్లతో సమానంగా వేతనాలు నిర్ణయించాడు. పేదలనంజీవానికి గ్రామీణాభివృద్ధి పథకాలలో పశుపోషణ కార్యక్రమాలలో వెటర్నరీ డాక్టర్లు పూర్తి బాధ్యత వహిస్తున్నారు. తమకు ప్రభుత్వం వెటర్నరీ డాక్టర్లు సేవలను గుర్తించి, సివిల్ డాక్టర్ల సేవలను గుర్తించి, సివిల్‌డాక్టర్లతో సమానంగా వేతనాలు సవరించి తమకు న్యాయం చేయాలని శ్రీ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

కొత్త విద్యావిధానం పర్యవేక్షణకు జాతీయ మండలి ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 4

కొత్త విద్యావిధానం అమలును పర్యవేక్షించడానికి జాతీయమండలిని ఏర్పాటు చేయాలని విద్యకు సంబంధించిన కేంద్ర సలహామండలి సమావేశంలో సూచించాడు. అలాగే డిగ్రీలతో సంబంధం లేకుండా ఉద్యోగ నియామకాలను చూసేందుకు జాతీయ స్థాయిలో ఒక పరీక్ష వ్యవస్థను నెలకొల్పాలని కూడా ఈసమావేశానికి ఒక ప్రతిపాదన అందింది.

కేంద్ర సలహామండలి ఇక్కడ రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన సదస్సు ప్రారంభమయింది. మానవ వనరుల, ఆర్థికశాఖామంత్రి శ్రీ వి.పి. నరసింహారావు ఈ సదస్సును ప్రారంభిస్తాడు.

ఉన్నత స్థాయిలో ఇటువంటి సదస్సు ఏర్పాటు కావడం గత మూడు నెలల కాలంలో ఇది రెండవసారి.

కాలేజీసీట్లు పెంచాలి: మేయర్ డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 4:

నగరంలోని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పెరిగిన విద్యార్థుల కనుగుణంగా సీట్ల సంఖ్య పెంచాలని హైదరాబాద్ నగరమేయర్ శ్రీ కె. ప్రకాశరావు డిమాండ్ చేశాడు.

నగరం పడిపొడ్డులో ఉన్న నాంపల్లి జూనియర్ కళాశాలలో సీట్లు దొరకడం లేదని చాలామంది తనకు ఫిర్యాదు చేశారని ఆయన అన్నాడు.

వారి ఫిర్యాదు మేరకు శుక్రవారం నాడు ఉదయం మేయర్ కళాశాలను సందర్శించి ప్రిన్సిపాల్‌యన్.యస్.యు.బి కి చెందిన విద్యార్థినాయకులతోసంభాషణ జరిపాడు. ప్రవేశం కోరి దరఖాస్తు చేసిన ప్రతివిద్యార్థికి కళాశాలలో అడ్మిషన్ ఇవ్వాలని శ్రీ ప్రకాశరావు ప్రిన్సిపాల్‌ను కోరాడు.

విద్యార్థుల కనుగుణంగా కళాశాలలు, విద్యాసంస్థలునెలకొల్పుటలో రాష్ట్రవిద్యాశాఖ విఫలమై పోయిందని మేయర్ ఆరోపించాడు.

పాతనగరంలో విద్యా సంస్థలు చాలా తక్కువగా వున్నాయని కులీఖుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ ఆధ్వర్యంలో ఒక డిగ్రీ కళాశాల, ఒక సాయం కాలపు జూనియర్ కళాశాల నెలకొల్పాలని ఆయన కోరాడు.

ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ కళ్ళు తెరచి పెరిగిన జనాభా, విద్యార్థుల కనుగుణంగా విద్యాసౌకర్యాలు కల్పించాలని శ్రీ ప్రకాశరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. (కం)

వరంగల్లు వద్ద హత్య

వరంగల్లు, ఆగస్టు 4:

ఏనుమాముల గ్రామం తెలుగుదేశం పార్టీ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీగందం గోపాల్‌ను గుర్తు తెలియని కొందరు వ్యక్తులు పొడిచిచంపారు. పని మీద బయటకొచ్చిన శ్రీ గోపాల్ తిరిగి ఇంటికి వెళుతుండగా దుండగులు ఆయనపై దాడి చేశారు. తీవ్రగాయాలతో పరిగిల్లా ఎం.జి.ఎం. ఆస్పత్రిలో చేర్చగా అక్కడ ఆయన మరణించాడు. ఇంతె ఖార్‌గండ్ పోలీసుస్టేషన్ పరిధిలో సెక్టర్ కేసుదర్యాప్తు చేస్తున్నాడు. (కం)

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

గుత్తి, ఆగస్టు 4

గుంతకల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎ. జగదీశ్. వైస్ చైర్మన్ శ్రీ ముస్తూరు నారాయణస్వామి పదవీకాలం ముగిసిన సందర్భంగా వారిని సన్మానించారు. కాంగ్రెస్ భవనంలో గుంతకల్లు పట్టణ కాంగ్రెస్ (ఐ) కమిటీ ఏర్పాటు చేసిన సన్మానసభకు కాంగ్రెస్ వృద్ధనాయకుడు శ్రీ యం. శివారెడ్డి అధ్యక్షత వహించాడు. పట్టణ కాంగ్రెస్ కన్వీనర్ మహమ్మద్ ఉమ్మర్‌సాబ్ శాలువలతో పలువురు సభ్యులు పూలమాలలతో సన్మానించారు.

ఐదు సంవత్సరాలుగా పట్టణ అభివృద్ధికి పాటుపడిన చైర్మన్ జగదీశ్‌ను పలువురు సభ్యులు అభినందించారు. పదవిలేకపోయినా ప్రజల సహకారంతో పట్టణాభివృద్ధికి కృషిచేస్తానని జగదీశ్ తెలిపాడు. శ్రీ వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపాడు.

చాతుర్మాస వ్రతం

గుత్తి, కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో శ్రీ శంకరానందగిరి స్వాములు 42వ చాతుర్మాస్య మహావ్రత కార్యక్రమాన్ని జూలై 24 నుండి నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ పూజలు, భగవద్గీత పారాయణం' సాయంత్రం భగవద్గీత శాస్త్ర ప్రవచనాలు జరుగుతున్నాయి.

రుణాలు మంజూరు కాలేదు

గుత్తి, రెవిన్యూమండలంలో నిర్లక్ష్యతరగతి ఉద్యోగులు వెళ్ళేదుపండు క్రింద గత నవంబరులో రుణాలకు దరఖాస్తు చేశాడు. పదినెలలైనా రుణాలు మంజూరు కాలేదని వారు ఫిర్యాదు చేశాడు.

శ్రీ రాఘవేంద్ర కథామృత సారం

పామిడి గ్రామం శ్రీ భోగేశ్వరాలయంలో గుత్తి నివాసి శ్రీ కుంటిమద్ది శ్రీరాములు రచించిన శ్రీ రాఘవేంద్ర కథామృత సారం గ్రంథాన్ని పంగిత విద్వాంసుడు శ్రీ కె. కృష్ణమూర్తి గానం చేశాడు. ఇద్దరు కళాకారులను పట్టు శాలువలతో సత్కరించాడు. (కం)

సీట్లు పెంచినందుకు హర్షం

హైదరాబాద్, ఆగస్టు 4:

సాంకేతిక వృత్తి విద్యా సంస్థలతో సహా అన్ని విద్యా సంస్థలలోను 20 శాతం సీట్లు పెంచినందుకు రాష్ట్ర సోషల్ వాలంటరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. వి. నాగేశ్వరరావు హర్షం వ్యక్తపరిచాడు.

న్యూఢిల్లీలో కేంద్ర విద్యాబోధన సలహా సంఘం సమావేశం సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో చర్చిస్తున్న రాష్ట్ర విద్యామంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు. చిత్రంలో రాజస్థాన్, తమిళనాడు, ఒరిస్సా విద్యామంత్రులు వున్నారు.

వృత్తి విద్యా శిక్షణకు హెచ్చు నిధులు

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

నూతన విద్యావిధానంలో ముఖ్యమైన "ఆపరేషన్ బ్లాక్‌బోర్డు" కార్యక్రమానికి "ఫ్లస్‌టూ" స్థాయిలో వృత్తివిద్యా శిక్షణకు అదనపు వనరులు సమీకరించగలమని ప్రభుత్వం దృఢవిశ్వాసంతో వున్నట్లు మానవవనరులమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు తెలిపాడు.

"నిధుల కొరతవల్ల విద్యా కార్యక్రమాలు స్తంభింపవు." అని ఆయన అన్నాడు. పేద వర్గ ప్రజాశిక్షాంశానికి జాతీయాదాయంలో అధికాంశం విద్యారంగానికివ్యయంచేస్తామనిఆయనచెప్పాడు. ఎనిమిదవ ప్రణాళికనాటికి యీ శాతం హెచ్చుతుంది.

పాఠశాలలమెరుగుపరచు పర్యటన పర్యవేక్షణ, సమీక్షల ఆధారంగా రూపొందించుకుంటూ వుంటామని ఆయన వివరించాడు. ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం ప్రకారం పాఠశాలను కనీసం యిద్దరు ఉపాధ్యాయులు నిర్వహిస్తారని వారిలోఒక మహిళవుంటారని ఆయన తెలిపాడు. ఈ పథకాన్ని అన్ని గ్రామప్రాంతాలకు విస్తరించి, భవనాలు నిర్మించే కృషిచేస్తామని శ్రీనరసింహారావు. అన్నాడు.

స్వచ్ఛందసంస్థలు,దాతలు, విరాళాలు, విద్యానెమ్ములతో నిధులు సేకరించి భవనాలు నిర్మిస్తామని ఆయన వివరించాడు. హయ్యర్ సెకండరీ స్థాయి నుండి 10 శాతం విద్యార్థులను వృత్తి విద్య వైపుకు మళ్ళించి సంవత్సరానికి 2.5 లక్షల మంది విద్యార్థులకు శిక్షణయిస్తామనిఆయనఅన్నాడు.ఈ కార్యక్రమానికి రు 22 వేల కోట్లు కావాలని కులందస్వామి సంపు నివేదికలో పేర్కొన్నారు.

ఈ ప్రణాళికా కాలంలో రు 400 కోట్లు అదనంగా కేటాయించాడు. ఈ ఈ నిధులలో ప్రస్తుతం 72 వేల మంది విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణ ఖర్చు కూడా వుంది.

కులందస్వామి నివేదిక ప్రకారం ఉపాధ్యాయులు ప్రిన్సిపాళ్లు, యితర ముఖ్య అధికారులకు శిక్షణ యిస్తామని శ్రీ నరసింహారావు తెలిపాడు. పాఠ్య ప్రణాళికలను రూపొందించి. మరుగు పరచే పనిని ఎన్.సి.ఇ.ఆర్.టి. యస్.సి.ఇ.ఆర్.టి. చేస్తాయని ఆయన తెలిపాడు, పరిశ్రమలు, పారిశ్రామిక కేంద్రాలలో పార్టుటైం ఉపాధ్యాయులు శిక్షణయిస్తారని ఆయన అన్నాడు.

వృత్తివిద్యా పట్టభద్రులను పబ్లిక్, ప్రయివేటు రంగాలలోని యిమాముకాలలో ప్రాధాన్యం యివ్వాలని శ్రీ నరసింహారావు అన్నాడు.

సంఘటిత, అసంఘటిత రంగాలలోని వినియోగవ్యవస్థ అవసరాలకు తగినవిధంగా పాఠ్య ప్రణాళికలు రూపొందిస్తామని ఆయన తెలిపాడు, అలాకాకపోతే ఉద్యోగం పెరిగిపోతుందని మంత్రి అన్నాడు. ప్రస్తుత వృత్తిఅవసరాలకు తగిన సమాచారం యిచ్చి ఉపయోగకరంగా అవసరాలను తీర్చేవిధంగా ప్రణాళిక రూపొందిస్తామని ఆయన అన్నాడు.

"సాంస్కృతి సమాఖ్య" నిజామాబాదు జిల్లా శాఖ కార్య వర్గం:

అధ్యక్షుడు: ఇ. ప్రహ్లాదరావు. ఉపాధ్యక్షులు: ఎమ్.ఎస్.ఆర్.ఆచార్య, గన్నుకృష్ణమూర్తి. ప్రధానకార్యదర్శి: వేదుల శ్రీ రామశర్మ సహాయకార్యదర్శులు: కుమారి శ్రీ లక్ష్మి. సుదాకర్. కోశాధికారి: ఎ, జ్ఞానదేవ్.

పర్వతగిరిలో రక్షిత మంచినీటి పథకం

వరంగల్లు, ఆగస్టు 4:

వరంగల్లుజిల్లా పర్వతగిరి మండలంలో రు. 7 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా పథకం మంత్రి శ్రీ ఎన్. యతిరాజారావు ప్రారంభించాడు. జిల్లాలో కరువు నివారణ పనులకు ప్రభుత్వం విడుదల విడుదల చేసిందని తెలిపాడు. పర్వతగిరి, తొర్రూరు మండలాలలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రాలను ప్రారంభించాడు.

ప్రజాసంక్షేమ కార్యక్రమాలలో ప్రజలు నిరవిగాపాల్గొని ప్రభుత్వంతో సహకరించాలని మంత్రి అన్నారు. వరంగల్లు జిల్లా రు. ఏడుకోట్లు కేటాయించామన్నారు. రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో కొందరు పొర్దపడుడు అవినీతి రేకెత్తింది. వైషమ్యాలను పెంచుతున్నారని. అమాయకులు వారివలలోపడకుండా రాష్ట్ర పురోభివృద్ధి కి [illegible] అన్నారు. పర్వతగిరి మండలంలో 322 ఇళ్ళ స్థలాల పట్టాలను పంచారు.

కాకతీయ పట్టణాభివృద్ధిసంస్థ చైర్మన్ శ్రీ గట్టు ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతికి వయోజన విద్యాకార్యక్రమాలలో యువకులు పాల్గొనాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఇ. ద్రయాకరరావు, కలెక్టర-అన్నారంల మధ్య వంతెన నిర్మాణానికి రు. 40 లక్షలు మంజూరు చేయాలని ప్రతిపాదన కోరారు. పర్వతగిరి మండలంలో వృత్తి విద్యా శిక్షణా కేంద్రాన్ని జూనియర్ కాలేజీని [illegible] కోరారు. ఎస్.ఆర్. ఇ. ఏ. ఆర్. ఎల్. ఇ. జి. పథకాల సమీప గ్రామాలన్నింటినికలుపుతూ రోడ్లు నిర్మించాలని కోరారు.

జిల్లా తె.దే. పార్టీ అధ్యక్షుడు శ్రీ వి. సుదర్శన్ రెడ్డి, శ్రీ రెడ్డిరాం ప్రసంగించారు. తె. దే. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ టి. నారాయణరావు ధన్యవాదాలు తెలిపాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము; గిరిజనసంక్షేమశాఖ

సూపరింటెండింగ్ ఇంజనీర్ గారి కార్యాలయము,
గిరిజన సంక్షేమము, వరంగల్

టెండరు నోటీసు

టెండర్ నోటీసు నెం. 10/హెచ్‌డి/86-87 తేది. 25-7-1986

ఈ దిగువ తెలిపిన పనుల కొరకు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు మరియు ప్రఖ్యాతి గాంచిన సంస్థల నుండి కార్యనిర్వాహక ఇంజనీర్, గిరిజన సంక్షేమము, ఏటూర్ నాగారము వారి కార్యాలయములో తే. 29-8-1986 సాయంత్రము 3 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. టెండర్లు అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్‌దార్లు లేదా వారి ఏజంట్ల సమక్షములో కార్యనిర్వాహక ఇంజనీర్, గిరిజన సంక్షేమము, ఏటూర్ నాగారము గారిచేగాని లేదా వారి అధికార ప్రతినిధిచేగాని తెరువబడును. దరఖాస్తులు కార్యనిర్వాహక ఇంజనీర్, గిరిజన సంక్షేమము, ఎటూరు నాగారము గారిచే స్వీకరించుటకు అఖరు తేది. 25-8-1986 మరియు టెండర్ షెడ్యూళ్ళు తేది. 27-8-1986 & తేది. 28-8-86 వరకు జారీ చేయబడును.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా విలువ లక్షలలో రూ.	షెడ్యూలు ఖరీదు	అమ్మకం పన్ను	ధరావత్తు సొమ్ము 1½% టెండర్ సమయంలో	ధరావత్తు సొమ్ము 1% అగ్రిమెంట్ సమయంలో	కంట్రాక్టు తరగతి	పని పూర్తి చేయుటకు కాలము	పిలుపు సంఖ్య
1	2	3	4	5	6	7	8	9	10
1)	ప్రాజెక్టు ఆఫీసర్ ఐ.టి.డి.ఎ అశులవారి ఘన్‌పూర్, ఏటూర్ నాగారము గారి కార్యాలయ నిర్మాణము	4.25	100	4.50	6375	4250	4వ తరగతి	6నెలలు	1
2)	ప్రాజెక్టు ఆఫీసర్ ఐ.టి.డి.ఎ గారి క్వార్టరు (అశులవారి ఘన్‌పూర్‌లో) నిర్మాణము	3.00	100	4.50	4500	3000	-డిటో-	-డిటో-	1
3)	సూపరింటెండింగ్ ఇంజనీర్ గారిక్వార్టర్(హన్మకొండలో) నిర్మాణము	3.00	100	4.50	4500	3000	-డిటో-	-డిటో-	1
4)	నార్లాపూర్ గ్రామములో నిత్యావసర వరకుల గిడ్డంగి నిర్మాణము	1.50	100	4.50	2250	1500	-డిటో-	-డిటో-	2

ఎటువంటి కారణములు తెలియపరచకుండా ఆఖరి టెండరును తిరస్కరించుటకు గాని లేదా రద్దుపరచుటకుగాని సంబంధిత అధికారికి మరియు ఈ క్రింది పంతకము చేసిన అధికారికి తగు హక్కు కలిగియుండగలరు. మిగతా వివరములకు ఈ కార్యాలయములోగాని లేదా కార్యనిర్వాహక ఇంజనీర్, గిరిజన సంక్షేమము, ఏటూర్ నాగారములోగారి కార్యాలయంలోగాని పనిచేయు వేళలలో పొందవచ్చును.

(సం) సి. పి. పి. వెంకట్‌రావు
సూపరింటెండింగ్ ఇంజనీర్, గిరిజన సంక్షేమము, వరంగల్

తెలుగు సమాచారం CIPR No.2476/Adl/C2/86

ఆరోగ్య కేంద్ర భవనాలు గవర్నరుచే ప్రారంభం

అనంతపురం, ఆగస్టు 3:

అనంతపురం జిల్లా యాడికిలో రు. 20 లక్షలు, పెద్దవడుగూరులో రు. 11 లక్షల ఖర్చుతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలను గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్‌జోషి ప్రారంభించారు. తాడిపత్రి ఎం.ఎల్.ఏ. శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ రెండు కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరాడు.

రెడ్ క్రాస్ సొసైటీ వారు రాష్ట్రంలో 23 రెడ్ క్రాస్ జాతీయ పాఠశాలలు నెలకొల్పారని గవర్నరు గుంతకల్లులో విలేఖరులకు తెలిపాడు. ఇందులో మొదటిది ఆగస్టు 15వ తేదీన హైదరాబాదులో ప్రారంభమవుతుందన్నారు.

యాడికి, పెద్దవడుగూరు గ్రామాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో గవర్నరు మొక్కలు నాటారు. (వి)

బంగ్లాదేశ్‌లో రు. 4 కోట్లతో భారతీయ గృహాల నిర్మాణం

యురిర్‌చార్ (బంగ్లాదేశ్), ఆగస్టు 4:

భారతప్రభుత్వం రు.4 కోట్ల తో యిక్కడ నిర్మించిన గృహ, అక్షర సముదాయాన్ని భారత విదేశీవ్యవహారాల మంత్రి శ్రీ పి. శివశంకర్ యురిర్‌చార్ ప్రజలకు అంకితం చేశారు.

సముద్రంలోవున్న యీ యురిర్‌చార్ దీవి గత వరదలలో సర్వనాశనమైంది. ఆ సందర్భంలో భారతప్రధాని శ్రీరాజీవ్ ఆ దీవిని సందర్శించి గృహ, అక్షర సముదాయాన్ని నిర్మించి యిస్తామని వాగ్దానంచేశారు.

ఆ వాగ్దానంమేరకు ఆరు నెలల కాలంలో 100 యిళ్లు, పాఠశాల, తుఫాను షెల్టరు రు.4 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఆ నిర్మాణాలను శ్రీ శివశంకర్ బంగ్లాదేశ్ వనులమంత్రి ఎయిర్‌వైస్ మార్షల్ (రిటైర్డు) కె. ఎం. అమీనుల్ ఖప్లాంకు లాంఛనంగా సాధీనంచేశారు.

బంగ్లాదేశ్ ఆహ్వానంతో రెండురోజుల పర్యటనకు వచ్చిన శ్రీ శివశంకర్ ఢాకా చేరుకున్న వెంటనే యురిర్‌చార్‌కు వెళ్లారు.

విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ న్యాయ సంబంధ విషయాలు పరిష్కారం కాగానే తిన్‌బిగాను బంగ్లాదేశ్‌కు బదిలీ చేసే పని శీఘ్రతరం చేయటానికి భారత్ కృతనిశ్చయంతో వుందని ఆయన అన్నారు. తిన్‌బిగా విషయం కలకత్తా హైకోర్టు విచారణలో వుంది.

ముగ్గురు సింహళీయుల వధ

కొలంబో, ఆగస్టు 4

శ్రీలంకలో తమిళ గెరిల్లాలు ఒక సింహళ కుటుంబ సభ్యులను అపహరించిన తర్వాత ముగ్గురువ్యక్తుల నరికివేయబడిన తలలు బస్‌స్టాండ్‌వద్ద లభించాయి. వీరిని గతరాత్రి చంపి వుంటారనిభావిస్తున్నారు.

★ రు. 15 కోట్లతో అద్భుతాల పార్కు

బొంబాయి, ఆగస్టు 4:

బొంబాయికి ఉత్తరంగా 25. కి.మీ. దూరంలో వున్న బోరివిలిలో 80 హెక్టార్ల మేరకు రు. 15 కోట్ల ఖర్చుతో ఒక పెద్ద పార్కు నిర్మించబడుతున్నది. అద్దరిద్దంగా, క్రమరహితంగా చెట్లు పెరిగిన ఈ ప్రదేశం సుందరవనంలా తీర్చిదిద్దబడుతోంది.

ఒక సంవత్సరంలోగా పూర్తయ్యే ఈ పార్కుని వచ్చిన దేశాల సాంకేతిక విజ్ఞానాన్ని, భారతదేశపు సంస్కృతి సంప్రదాయాలలో మేళవించి నిర్మించనున్నట్లు తెలియవచ్చింది. రోజుకు 40,000ల మందికి ఈ పార్కు వినోదాన్ని కల్గించగలదని డిస్నీ పథకం ఎర్పాటు చేస్తున్న వారిలో ఒకరైన శ్రీ యమ్.కె. శరణ్ చెప్పారు.

ఒక జైజ్ఞానిక కేంద్రం, మ్యూజియం, అట్టు గ్యాలరీ, జల క్రీడలు, యోగ్ రెయిల్, రోప్‌వే తదితరాలతో ఆకర్షణీయంగా తీర్చి దిద్దబడుతోంది. ఇందులో ప్రవేశ రుసుం ఒక్కొక్కరికి రు.25 ఉంటుందని ఆయన వివరించారు.

యువకులకే కాకుండా వృద్ధులకు కూడా ఉల్లాసాన్ని కల్గించే విధంగా వృద్ధుల కోసం చక్రాల కుర్చీలు కొనటం కోసం బండిలు ఏర్పాటు అవుతాయి.

ప్రవాస భారతీయులచే చేపట్టబడే ఈ పథంలో 600 మంది ఉద్యోగుల్ని నియమిస్తారు. దీనిపై త్వరలో డాయింట్ పబ్లిక్ ఇమ్యూ జారీ అవుతుందని ఆయన చెప్పారు.

ఇదే కాకుండా ఎత్తిన్ పీ డి మో [illegible] పథకాలు. గ్రామీణ [illegible] సంగ్రామ పరిషత్తు బాదేపల్లికాళ విద్యార్థులు తాము తరగతులకు హాజరవుతున్నట్టు ప్రకటించారు. బాదేపల్లి నవ సంఘర్షణ సమితివారు రిజర్వేషన్లు ఎత్తివేయాలని కోరుతూ మండలాధికారికి వినతి పత్రం ఇచ్చారు. (కం)

కిరోసిన్ స్టవ్ పృష్ఠించిన అగ్ని ప్రమాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 4:

ఇక్కడ భాస్కరరావుపేటలో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించి 18 ఇండ్లు కాలిపోగా 47 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు

ఒక ఇండ్లో గాలికొట్టే కిరసనాయిలు స్టవ్ ప్రేలడంతో మంటలు లేచి ప్రమాదం తెలియవచ్చింది.

భాస్కరరావుపేటను దాలా వరకు బాధీ చేసి ఆ స్థలం బస్‌స్టాండ్ కోసం కేటాయింపబడింది.

అయితే బందరు కాలువగట్టును ఆనుకొని కొన్ని రైలు కట్టనివాసులు కొన్ని ఇండ్లు వున్నాయి. అక్కడ ఈ ప్రమాదం జరిగింది.

కొన్ని ఇండ్లు [illegible] వున్నాయి, వాళ్ళు [illegible] చనిపోగా ఆ కుటుంబాలవారు [illegible] కాళంవేసి అక్కడకు వెళ్ళిపోయారు. ఇళ్ళకు మంటలు మొత్తం సామాను [illegible] ధ్వంసమైంది.

ఈ ఇళ్ళల్లో వాడు [illegible] తినుబండారాలు, [illegible] తయారు చేసే దాలా సామాగ్రి [illegible] మాత్రం కృష్ణ, రెడ్డి అనే వాళ్ళ ఇండ్లల్లో దాలా నగదు కూడా కాలిపోయినట్లు అక్కడి వారు చెప్పారు.

అస్తినష్టం దాదాపు రు. 2 లక్షల వరకు వుంటుందని అంచనా.

అగ్నిమాపకదళం వారు వెళ్ళి మంటలను అదుపుచేసారు.

గాలి పెద్దగా లేక పోవడంతో ఇంకా పెద్ద ప్రమాదం జరుగకుండా తప్పిపోయింది.

నగరంలో మకాం చేసివున్న మంత్రి శ్రీ నర్సింగరావ్ ప్రమాద ప్రాంతాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు.

★ శివాలయంలో సౌరదీపం

సిమ్లా, ఆగస్టు 4:

రాత్రిపూట భక్తులకు వెలుగుకోసం టర్డర్ శిఖరాన శివాలయంలో సౌర దీపం ఏర్పాటు చేశారు.

ఈ శిఖరం సిమ్లా, సిర్‌మర్ సరిహద్దు ప్రాంతంలోని చోపల్ సబ్ డివిజన్‌లో 12,863 అడుగుల ఎత్తున ఉన్నది.

ఆలయ ప్రాంగణమంతా వెల్తురుతో నిండిపోయేందుకు ఇలాంటి సౌర దీపాలు మరి 3. 4 ఏర్పాటు చేయాలని బోర్డు నిర్ణయించింది. కేంద్ర విద్యుచ్ఛక్తి బోర్డు, సిమ్లా సర్కిల్ సూపర్నింటెండెంట్ ఇంజనీరు శ్రీ హన్స్‌రాజ్ మల్హోత్రా దీనిని ఆవిష్కరిస్తూ చెప్పారు.

శివాలయంలోనికి విద్యుచ్ఛక్తి ఎల్లప్పుడు సరఫరా అయేందుకు గాలి మర నిర్మించబడుతుందని ఆయన చెప్పారు.

సంప్రదాయక వర్ధతుల్లో విద్యుచ్ఛక్తి సరఫరా చేయటానికి చాలా ఖర్చు అవుతుందని. పది కి. మీ. విద్యుత్ లైను వేయాలంటే చాలా అడవులు నరికివేయాలని ఆయన అన్నాడు.

ప్రతి సంవత్సరం వేసవికాలంలో చోపల్, రోప్, సిర్‌మర్ జిల్లాలనుండి వేలాదిమంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శిస్తారు.

ద. ఆఫ్రికాపై ఆంక్షలు విధించే రాజ్యాలకు టాంజానియా సహకారం

అడిస్‌అబాబా, ఆగస్టు 4:

దార్-ఎస్-సలాం రేవును నాలుగు వైపులా ఎటుచూసినా సముద్రం కనుపించనిదేశాల అవసరాలకు వదలాలని టాంజానియా నిశ్చయించింది అయితే దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధిస్తేనే యీ సౌకర్యం లభిస్తుంది

తృతీయ ప్రపంచపు ప్రచారసారథుల సంస్థతో జరిపిన గోష్ఠిలో టాంజానియా అధ్యక్షులు శ్రీ అలీహసన్ దక్షిణాఫ్రికాతో ఆర్థికంగా, భౌగోళికంగా ముడిపడిన ఆ రాజ్యాలు యీ సౌకర్యాన్ని పొందవచ్చని సూచించారు. టాంగా, మట్యారారేవులను తామే వాడుకోగలమని దార్-ఎస్-సలాంరేవునుమాత్రం ఆంక్షలు విధించే రాజ్యాలకు వస్తుగిస్తామని సూచించారు.

ఎల్.ఐ.సి. ప్రత్యేక బోనస్

భోపాల్ ఆగస్టు 4

జీవిత బీమా సంస్థ తన 30వ వార్షికోత్సవ సందర్భంగా సెప్టెంబరు 1వ తేదీన పాలసీదారులకు ప్రత్యేక బోనసును ప్రకటిస్తుంది.

సంస్థ చైర్మన్ శ్రీ ఎ. ఎస్. గుప్తా ఇక్కడ ఎల్.ఐ.సి. 46వడివిజనల్ ఆఫీసు ప్రారంభిస్తూ బోనసురేటు కూడా పెంచబడుతుందని చెప్పారు.

వచ్చేరెండేళ్ళలో మొత్తం డివిజనల్ ఆఫీసుల సంఖ్య 58కి పెంచబడుతుందని జర్నలిస్టులకు బీమా-పెన్షన్ పథకం ప్రవేశపెట్టి ప్రతిపాదనకూడా పరిశీలించబడుతుందని ఆయన తెలియజేశారు.

సనత్‌నగర్ కాలనీ సమస్యలు

హైదరాబాద్ ఆగస్టు 4

సనత్‌నగర్ ఎస్. ఆర్. టి. ఇళ్ళ సముదాయంనిర్మించి 30 సంవత్సరాలయినా కనీస సౌకర్యాలులేక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమ కాలనీలోని యీ క్రింది సమస్యలకు వెంటనే పరిష్కరించాలని భగత్‌సింగ్ యూత్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. కె. సత్యనారాయణ, కార్యదర్శి ఎన్. సుధీర్ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పదకొండు వందల ఇళ్ళగల యీ కాలనీకి ఓవర్ హెడ్ ట్యాంకు లేక మంచినీరు సరఫరా కావడం లేదు. ట్యాంకర్ల ద్వారా చేస్తున్న సరఫరా కాలనీకి సరిపోవడంలేదు. మెట్రో పాలిటన్ వాటరు వర్క్సువారు రు.పది లక్షల వ్యయంతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును, విమానాశ్రయాధికారుల అభ్యంతరం కారణంగా పడగొట్టారు. నీటి సరఫరాకు మాత్రం చేరే ఏర్పాట్లు చేయలేదు. పిందెదు మంచినీ[illegible] [illegible] దొరకక కాలనీవాసులు అ[illegible] తున్నారు.

కాలనీలో వీధి దీపాలు అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. పాడైపోయిన బల్బులను ఎన్నిసార్లు తెలిపినా మార్చరు. రాత్రివేళల్లో కాలనీ అంతా చీకటిమయమై పోయి[illegible] వీధి దొంగతనాలు పెరిగిపోయాయి. కాలనీలోని కల్లు సారాయి దుకాణాలు[illegible] రోడు విల్చలవిడిగా సాగుతున్న మాదకద్రవ్యాల అమ్మకం వల్ల కాలనీలోని కుటుంబాలు, యువకులు చెడు అలవాట్లకు బ[illegible] [illegible]సలవుతున్నారు.

కాలనీలో కమ్యూ[illegible]టీ హాలు లేనందున, వివాహాది శుభ కార్యాలు వీధులలోనో వ్యయ ప్రయాసాలతో ఇతర ప్రాంతాలలో మ్యారేజ్ హాళ్ళకు జరపవలసి వస్తోంది. కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మించ స్థలాలున్నా, కమ్యూ[illegible] పూనుకోవడం లేదు. దానికి అధికారులు [illegible] కాలనీ గ్రంథాలయం అద్దె భవనంలో అద్వాన్నస్థితిలో నిర్వహిస్తున్నారు. పర్మిచర్ కాని, వెలుతు[illegible] సదు గాని లేని యీ గ్రంథాలయంలో నిలబడి చదువుకోవాలి. దిన పత్రికలు సరిగా[illegible] లేవు. విజ్ఞానదాయకమైన పుస్తకాలు మ[illegible]స్తు[illegible]లేవు. ఇక్కడి లైబ్రరీకి వియన్, సంజీవరెడ్డి నగర్ గ్రంథాలయా[illegible]కి కూడా ఇన్‌చార్జి [illegible] బక్కసారే హాజ[illegible] మున్సిపాలిటీవాడు లక్షల వ్యయంతో నిర్మించిన మార్కెట్ మూత పడింది. ప్రభుత్వ మైదానంలో పోటీ మార్కెట్టు నడుస్తోంది. చుట్టు పక్కల రోడ్లన్నీ వ్యాపారస్తుల కార్యకలాపాలతో రద్దీఅయిపోయి తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

కాలనీలో ప్రభుత్వ పాఠశాలలేని కారణంగా పిల్లలను ఆలోక్‌కాలనీలోని ప్రభుత్వోన్నత పాఠశాలకు పంపవలసి వస్తోంది. అందులోకూడా అందరికీ ప్రవేశం దొరకదు. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మాత్రమే వున్నందున పై చదువులకు పెద్ద మొత్తంలో విరాళాలు చెల్లించి ప్రైవేటు పాఠశాలకు పంపక తప్పడం లేదు.

పై సమస్యలను సత్వరమే పరిష్కరించాలని భగత్‌సింగ్ యూత్స్ అసోసియేషన్ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

అంపైర్ బెనర్జీ మృతి

కలకత్తా, ఆగస్టు 4:

అంతర్జాతీయ హాకీ పోటీలకు అంపైర్‌గా వ్యవహరించిన శ్రీ సునీల్ బెనర్జీ నిన్న ఉదయం ఇక్కడ ఆయన నివాసంలో మరణించాడు.

ఆయన జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు రెఫెరీగా కూడా పని చేశారు. బెంగాల్ హాకీ సంఘంలో కౌన్సిల్ సభ్యుడిగా కూడా వ్యవహరించాడు.

వార్నర్ హిందూస్థాన్ కార్మిక సంఘ అధ్యక్షునిగా జనార్ధనరెడ్డి ఎన్నిక

హైదరాబాదు, ఆగస్టు 4:

వార్నర్ హిందూస్థాన్ కార్మిక సంఘం (ఐ.ఎన్.టి.యు.సి అనుబంధం) అధ్యక్షునిగా శ్రీ పి. జనార్ధనరెడ్డి ఏం.ఎల్.ఎ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఇది మూడవసారి.

ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఓ. నాగభూషణరావు ఎన్నికయ్యారు.

మైనారిటీలకు కూడా రిజర్వేషన్లు యివ్వండి

హైదరాబాదు, ఆగస్టు 4

ఆర్థికంగా వెనుకబడిన వారికి, ముస్లిం తదితర మైనారిటీలకు కూడా రిజర్వేషన్లు వర్తింపజేయాలని అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

సామాజిక మార్పులకు పూనుకోకుండా జనాకర్షక నినాదాలకులోనై, వైషమ్యాలను పెంచుకోవడాని రిజర్వేషన్ల సమస్య ఆధారంగా కులాలవారి విభజన ఆవేశాలను సృష్టించి ఉద్యమాలు నడిపేవారిపట్ల జాగ్రత్త వహించాలని సమాఖ్య యువకులకు విజ్ఞప్తి చేసింది.

విజయవంతమైన 3 వవారం



సంగం ఎ/సి హైదరాబాద్ 2-15 6-00 9-00
అజంతా ఎ/సి నికింద్రాబాద్ ఉ. 11-30 గంటలకు
విక్రాంతి ఎ/సి జాంబాగ్
శీష్‌మహల్ అమీర్‌పేట మ. 12 గంటలకు
నవీన్ వరంగల్
వినోదా ఖమ్మం
రాజరాజేంద్ర నిజామాబాద్
నటరాజ్ మిర్యాలగూడ
రామాటాకీస్ జగిత్యాల
బాలకృష్ణ ఏ/సి కరీంనగర్
కవిత గోదావరిఖని
—జగతి పిక్చర్స్

నేడే చూడండి! నేడే చూడండి!

విజయవంతమైన 5 వ వారం

గమనిక : ఈ చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం వివిధ భారతి వాణిజ్య ప్రసారవిభాగం నుండి విని ఆనందించగలరు.

తారకరామ హైదరాబాద్ 2-30 6-15 9-30
మనోహర్ నికింద్రాబాద్ 2-15 6-30 9-30
రామయ్య చిత్రమందిర్ వరంగల్
కిన్నెరసాని ఖమ్మం
శ్రీనివాస జగిత్యాల
నటరాజ్ నిజామాబాద్
శ్రీనివాస థియేటర్ పెద్దపల్లి
పూర్ణపిక్చర్ ప్యాలెస్ కొత్తగూడెం
శ్రీవెంకటేశ్వరడీలక్స్ కరీంనగర్

అడ్వాన్స్ బుకింగ్ : కారరామ థియేటర్లో ప్రతిరోజూ ఉదయం మ. 11 గం. నుండి మ. 12 గం. వరకు & సా. 4 గం. నుండి 5 గం. వరకు. ఇవ్వబడును. — రామకృష్ణ థియేటర్

విజయవంతమైన 11 వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు

హెచ్చరిక: ఈ చిత్రమునకు సంబంధించిన పూర్తి వీడియో హక్కులన్నియు నిర్మాతవే. ఈ చిత్రమును ఎవరైనా ఎక్కడైన వీడియోలలో ప్రదర్శించిన ఎడల వాడు సెక్షన్ 52 A 64 ప్రకారం క్రిమినల్‌గా శిక్షార్హులు.

గమనిక:—ముందుగా చేసుకున్న ఒప్పందంప్రకారం ఈ చిత్రం 7-8 86 నుండి వెంకటేశ 70 mmనందు రెగ్యులర్ ఆటలలో ప్రదర్శింపబడును.

శాంతి ఎ/సి-హైదరాబాద్ 2-15 6-15 9-15
అంజలి నికింద్రాబాద్ 2-00 6-00 9-00
కాకతీయ 35mm వరంగల్
అశోక్ నిజామాబాద్
సర్దకి ఖమ్మం
నటరాజ్ కరీంనగర్
శకుంతల మిర్యాలగూడ
అడ్వాన్స్ బుకింగు : శాంతినందు రోజూ ఉ॥ 11 గం. నుండి మ. 1 గం. వరకు మరియు సా॥ 4 గం. నుండి 5 గం. వరకు గలదు.
— శ్రీ లక్ష్మీచిత్ర

7 వ తేదీ గురువారంబ్రహ్మాండమైన విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం

7 వ తేదీ గురువారం నుండి 10 వ తేదీ ఆదివారం వరకు

రోజూ 4 ఆటలు

గమనిక:— సంధ్య 35 ఎంఎం థియేటర్‌లో 7 వ తేదీ గురువారం 5 ఆటలు ప్రదర్శింపబడును.

సంధ్య 35mm ఎ/సి-హైదరాబాద్ 8.30 11-00 2-00 6-00 9-00
ప్రశాంత్ ఎ/సి నికింద్రాబాద్ 11-00 2-00 6-00 9-00
వెంకటరమణ 70mm కాచిగూడా (రోజూ ఉదయం ఆటలు) 10-45
షామ్ ఎ/సి-హైదరాబాద్ 11-00 2-00 6-00 9-00
శోభన బాలాసాగర్
శీష్‌మహల్ అమీర్‌పేట 11-45
సురేష్ 70mm ఎ/సి-పీతాఫల్‌మండి 2-45 6-45
తిరుమల 70mm అంబర్‌పేట 9-45
శ్రీరమణ ఎ/సి-చాదర్‌ఘాట్ 11-30 2-00 6-00 9-00
కృష్ణ చిత్రమందిర్ ఉప్పల్ 12-15 3-00 6-45 9-45
శ్రీనివాస రామచంద్రాపురం
సీతారామ వరంగల్
వెంకట్రామ వరంగల్
అశోక్ హనుమకొండ
రాజరాజేంద్ర నిజామాబాదు
అన్నపూర్ణ ఖమ్మం
సర్దకి ఖమ్మం (ఉదయంఆటలు)
రాఘవమహల్ ఖమ్మం
—శ్రీ సాయికృష్ణ ఫిల్మ్స్

బెజవాడలో ప్రభుత్వ వైద్యులనిరవధిక సమ్మె

విజయవాడ, ఆగస్టు4;

రిజర్వేషన్ల పెంపుదలకు వ్యతిరేకంగా ఇక్కడ ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన జూనియర్ వైద్యులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. శుక్రవారం ఆస్పత్రి ఎదుట రిజర్వేషన్ల పెంపుదలకు వ్యతిరేకంగా పికెటింగ్ చేసారు.

అమృతరావు హెచ్చరిక

శాసన సభలు పార్లమెంటు, విద్యా సంస్థలు ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళన జరిగితే ఆందుకు వ్యతిరేకంగా హరిజనులు, గిరిజనులు వెనుకబడిన తరగతులు పోరాటం జరపాల్సి వస్తుందని అఖిలభారత దేవదాసీ పార్టీ అధ్యక్షుడు శ్రీ టి. అమృతరావు ఒక ప్రకటనలో హెచ్చరించాడు.

రిజర్వేషన్లు ఎత్తివేయాలనీ రాష్ట్రంలో సాగుతున్న ఆందోళన,హరిజన గిరిజన వెనుకబడిన తరగతుల వారికై అగ్రకులాలకు చెందినవారు జరుపుతున్న దాడిగాపరిగణించవచ్చుననిఆయన అభిప్రాయపడ్డాడు.

మైనారిటీ విద్యాసంస్థల్లో క్రైస్తవులకు మినహా హరిజన, గిరిజన వెనుకబడిన తరగతులకు అట్టే అవకాశం వుండటం లేదని, ఇక యితర విద్యాసంస్థల్లో ఈ వర్గాలకు రిజర్వేషన్లు రద్దుచేస్తే ఇక భవిష్యత్తు వుండదని ఆయన పేర్కొన్నాడు.

సుంకర విజ్ఞప్తి

పేదల తరపున నిలబడుటలో ప్రజా స్వామ్య వాదిగా పేదలపాలిట పెన్నిధిగా తనకు తానే సాటి అని మరోసారి శ్రీరామారావు గతనెల 31నచేసిన ప్రకటన ద్వారా రుజువు చేసుకొన్నారని, విద్యార్థులు, యువకులు ముఖ్యమంత్రి తీసికొన్న ఈనిర్ణయాన్ని బలపరచి ఆందోళనను విరమించి రాష్ట్ర ప్రగతికి తోడ్పడాలని కృష్ణాజిల్లా ఎరిషేతో మాజీ చైర్మన్ శ్రీ సుంకర సత్యనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసాడు.

విద్యా సంస్థల్లో ప్రతిభ ప్రాతిపదికపై 20 శాతం సీట్ల పెంపుదల, ఆర్థికంగా వెనుకబడినవారికి స్కాలర్‌షిప్పులు పొందేందుకు ఆదాయ పరిమితి రు. 12 వేలకు పెంపుదల, బడ్జెటు రు. 4 కోట్లకు పెంచడం మున్నగు ముఖ్యమంత్రి నిర్ణయాల పట్ల శ్రీ సుంకర హర్షం ప్రకటించాడు.

కానిస్టేబుళ్ళ నియామకానికి వయో పరిమితి పెంచాలని విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 4:

సివిల్ కానిస్టేబుల్స్ నియామకానికి వయో పరిమితి 22గా నిర్ణయించడం పట్ల యువకులు తమఅసంతృప్తి వ్యక్త పరిచారు.

ఎస్.బి. ఉద్యోగాల వయోపరిమితి విషయం ప్రస్తావించిన శాసనసభ్యులకు సివిల్-కానిస్టేబుల్స్ విషయం జ్ఞప్తికి రాకపోవడం విచారించతగ్గ విషయమని మాదన్నపేట్‌కాలనీలోని మల్లారెడ్డి. శ్రీనివాస్‌రెడ్డి అనేయువకులు తమ విచారాన్ని వెలిబుచ్చారు.

ఎస్.బి.కి వయో పరిమితి పెంచిన విధంగానే సివిల్-కానిస్టేబుల్స్‌కి కూడా పరిమితి 28 ఏళ్ళకు పెంచినట్లైతే ఎందరో యువకులకు లాభం చేకూరుతుందని. నిరుద్యోగ సమస్య కొంత మేరకైన తగ్గుతుందని వారు ఒక ప్రకటనలో కోరారు. (కం)

అమృతరావు హెచ్చరిక

శాసన సభలు పార్లమెంటు, విద్యా సంస్థలు ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళన జరిగితే ఆందుకు వ్యతిరేకంగా హరిజనులు, గిరిజనులు వెనుకబడిన తరగతులు పోరాటం జరపాల్సి వస్తుందని అఖిలభారత దేవదాసీ పార్టీ అధ్యక్షుడు శ్రీ టి. అమృతరావు ఒక ప్రకటనలో హెచ్చరించాడు.

రిజర్వేషన్లు ఎత్తివేయాలనీ రాష్ట్రంలో సాగుతున్న ఆందోళన,హరిజన గిరిజన వెనుకబడిన తరగతుల వారికై అగ్రకులాలకు చెందినవారు జరుపుతున్న దాడిగాపరిగణించవచ్చుననిఆయన అభిప్రాయపడ్డాడు.

మైనారిటీ విద్యాసంస్థల్లో క్రైస్తవులకు మినహా హరిజన, గిరిజన వెనుకబడిన తరగతులకు అట్టే అవకాశం వుండటం

మ 12-45. 4.00 ఉన్నత విద్యా కార్యక్రమం
సా 6-30 ఇండన రంగంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు.
6-55 వ్యవసాయదారుల కార్యక్రమం.
7-09 లలిత గీతం.
7-14 వయోజన విద్య-ఒగ్గుకథ
7-28 వ్యవసాయం
7-30 వార్తలు
7-45 నాటిక
8 05 మూన్‌స్కోగుడ్ విల్‌గేమ్స్

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 జువియాడ్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 బైనాటుదే
10-05 గంగప్రదర్శిని- వారణాసి
10-20 ఢిల్లీ ఆటలపోటీలు
10-40 దిబాడీఇన్‌క్వెస్ట్

భూసేకరణ ప్రకటన

ఆర్.సి.హెచ్.-1-7017/86, తేది: 10-7-86

నమూనా-2ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, నెల్లూరు మండలం చింతారెడ్డిపాలెం గ్రామంలో వున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి యింటి నివేశనముల నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించి నందున 1923 భూసేకరణ [సవరణ చట్టం] 38 వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు [1]వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయినది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4 వ విభాగపు [2] వ ఉపవిభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు నెల్లూరు మండల రెవిన్యూ అధికారికి, ఆయనసిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు [సి] ఉపవిభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు నెల్లూరు మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలం : నెల్లూరు గ్రామము: చింతారెడ్డిపాలెం

సర్వే నంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం (ఎ. సెం.)	సాగుభూమి లేక బీడు
370/1	మెట్ట	శ్రీమతి మద్దాల సుగుణమ్మ భర్త నారాయణ	1-24	సాగుభూమి
		మొత్తం	1-24	

[సం] పి. దయాచారి,
జిల్లా కలెక్టరు ఇన్‌ఛార్జీ, నెల్లూరు.

భూసేకరణ ప్రకటన

ఆర్ సి. హెచ్. 1-7068/86 తేది: 10-7-86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరుజిల్లా, తోటపల్లిగూడూరు మండలం కోడూరు గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే గిరిజనులకు దారి నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరుజిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరుజిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూఅధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉపవిభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలం: తోటపల్లిగూడూరు గ్రామము: కోడూరు

సర్వే. నం.	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమివిస్తీర్ణం ఎ.సెం.	సాగుభూమి లేక బీడు
1446(P)	T.J మెట్ట	శ్రీ పొన్నాల రమణారెడ్డి	0-21	సాగుభూమి
			0-21	

(సం.) పి. దయాచారి,
జిల్లా కలెక్టరు ఇన్‌ఛార్జి, నెల్లూరు.

భూసేకరణ ప్రకటన

ఆర్.సి.హెచ్. 1-7014/86 తేది : 10-7-86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, తోటపల్లి గూడూరు మండలం, దక్కిలివారిపాలెం గ్రామంలో వున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే హరిజనులకు శ్మశానమునకు నిమిత్తంఅవసరమైనట్లు నెల్లూరుజిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణచట్టం) 38వచట్టంద్వారా సవరించిన విధంగా 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు యివ్వడమైనది. నెల్లూరుజిల్లా కలెక్టరు వారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూ అధికారికి ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికార మిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉప విభాగం క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరువారు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టం లోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందు మూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలం : తోటపల్లిగూడూడు

గ్రామము : దక్కిలి వారిపాలెం H./O. తోటపల్లి

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం (ఎక)	సాగుభూమి లేక బీడు
829-సి2(పి)	మెట్టపొలం	నాయుడు పరదారెడ్డి తోటపల్లి	0-30	సాగుభూమి
		మొత్తం:	0-30	

[సం॥] పి. దయాచారి,
జిల్లా కలెక్టరు ఇన్‌ఛార్జి, నెల్లూరు.

గుంటూరు పట్టణ తెలుగునాడు దుకాణ ఉద్యోగుల సంఘం

గుంటూరు, ఆగస్టు 4 :: ఇటీవల పట్టణంలోని దుకాణాలు, సంస్థలలో పని చేయు గుమాస్తాలు సమావేశమై తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిలుకు అనుబంధంగా పట్టణ తెలుగునాడు దుకాణ ఉద్యోగుల సంఘాన్ని స్థాపించారు. యీ క్రింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.

అధ్యక్షులు : శ్రీ అన్నవరపు సాంబశివరావు, ఉపాధ్యక్షులు: శ్రీ కొమ్మిశెట్టి వెంకటేశ్వరగుప్త, ప్రధాన కార్యదర్శి: శ్రీ మిట్టపల్లి ప్రభాకరరావు, సహాయ కార్యదర్శి : శ్రీ వట్టిదోయిన గాలయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి : శ్రీ గుడివాడ శ్రీరామమూర్తి, కోశాధికారి : శ్రీ కాసే పల్లి జగన్‌మోహన్‌రావు, కార్యవర్గ సభ్యులు : శ్రీ చుండూరు రామలింగేశ్వర రావు, శ్రీ అన్నవరపు పాండురంగారావు, శ్రీ అన్న వెంకటశంకరరావు.

ఉద్యమం ఆపే ప్రసక్తి లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఆగస్టు 4 : హైకోర్టు స్టే ఇచ్చినంత మాత్రాన ఉద్యమం ఆపే ప్రసక్తి లేదని స్థానిక నవ సంఘర్షణ సమితి నాయకులు సమావేశమై స్పష్టం చేశారు. రిజర్వేషన్లు పూర్తి స్థాయికి రావాలని అప్పటివరకు ఉద్యమం సాగిం చాలని మరింత తీవ్రతరం చేయాలని నిర్ణయించారు.

20 శాతం సీట్లు ప్రతిభగలవారికి పెంచాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఉద్యమం చల్లార్చడానికి చేస్తున్న "రాజకీయ ఫీట్లు"అని నిశితంగా విమర్శించారు. ఆ విధంగా పెంచిన సీట్లకు రిజర్వేషన్‌లు పద్తింపచేయక పోవడం రాజ్యాంగ విరుద్ధం కావడంతో న్యాయపర చిక్కులు ఏర్పడగలవని పేర్కొన్నారు.

ఇక, ఉద్యోగాలు. ప్రమోషన్లు మామేమిటని ప్రశ్నిస్తూ పెంచిన రిజర్వేషన్‌లు పూర్వస్థాయికి తగ్గించి ఇప్పుడు పెంచే 20 శాతం వి. సి. లకు కేటాయిస్తే మంచిదని సూచించారు.



నిర్మాణదశలో ఆగిపోయిన మహేంద్రా క్లే ప్రాడక్ట్స్

విస్సన్నపేట, ఆగస్టు 4 విస్సన్నపేట మండలంలో పౌల్ట్రీహబ్ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే ఉద్దేశంతో 1976లో, ప్రభుత్వం కొన్ని రాయితీలు కల్పించింది. సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడి, రాయితీ, కొరవడటంతో కొందరు వెనుకంజవేసి పూర్తిగ ఆ అవకాశాన్ని వినియోగించుకో లేక పోయారు. అనంతరకాలంలో వాణిజ్య బంధువుద్వారా, విస్తరించిన మామిడి తోటల వ్యాపార పరితంగ నిధులు సమకూర్చుకొని పరిశ్రమలు నెలకొల్పదలచిన ఉత్సాహవంతులు ప్రభుత్వం యిచ్చే పరికరాలు సబ్సిడీ సౌకర్యం తొలగించడంతో వెనుకంజవేయాల్సిన స్థితి కలుగుతోందని కృష్ణాజిల్లా పెంకు తయారీ కర్మాగారాల సంఘం ఉపాధ్యక్షులు శ్రీకె. వెంకటేశ్వర రావు తెలియజేశారు.

ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల శ్రీ రామచంద్ర, మహేంద్ర క్లేప్రోడక్ట్సు వంటి సంస్థలు ప్రయివేటు వ్యక్తుల వద్ద తీసుకున్న ఋణాలతో పాటు, రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ అప్పును తీర్చలేక పరిశ్రమను కొనసాగించ లేని పరిస్థితులు యేర్పడు తున్నాయి.

ఏనాడో నిర్మాణం పూర్తి చేసుకొని ఉత్పత్తిని ప్రారంభించ వలసిన మహేంద్రా క్లేప్రొడక్ట్సు సంస్థ సబ్సిడీ లేని కారణంగా యీ నాటికి నిర్మాణ దశలోనే ఉండి పోయింది. సరిహద్దు మండలాలైన సత్తుపల్లి, నూజివీడు, రెడ్డిగూడెంలకు వర్తించే సబ్సిడీ సౌకర్యం మధ్యలో నున్న విస్సన్నపేట మండలానికి లేకపోవడంలో గల ఔచిత్యాన్ని పునర్విచారించ వలసిందిగ కోరుతున్నారు.

ఈ ప్రాంతంలోని పేదలు పనులు లేక యితర ప్రాంతాలకు వ్యవసాయ కూలీలుగ తరలి వెళ్ళడం మామూలే. పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే, వారికి వలసవెళ్ళే అవసరమే వుండదన్నారు.

ఈ ప్రాంతంలో విస్తరిస్తున్న పెంకుల పరిశ్రమలో పాటు జ్యూస్ కర్మాగారాలు సాస్వెంటు ఆయిల్సు, నిరికాన్, సిరమిక్ పరిశ్రమలు విస్తరించేందుకు కూడ తగు వనరులు, అవకాశాలు ఉన్నాయి.

పైతత్తడ్సులార్డు పరచి 76 నాటి 234 జి. సి. ప్రభుత్వఉత్తర్వులుయథాతథంగ కొనసాగేలా ఉత్తర్వులు యిచ్చి, బాయిలా పక్క సంస్థలను ఆదుకొనడంతో

తెనాలిలో పామాయిల్ డబ్బాల పంపిణీలో అవకతవకలు ?

తెనాలి, ఆగస్టు 4 : సామాన్య మానవునికి రేషన్ కార్డులద్వారా ప్రభుత్వం కలిపిస్తున్న కొన్ని సదుపాయాలు కొన్ని అవకతవక విధానాలవల్ల ఉద్దేశించిన వ్యక్తులకు అందకపోగా పెద్ద ఎత్తున గందరగోళాలు సృష్టిస్తున్నాయి.

ఈమధ్య పట్టణానికి 2 కిలోల పామోలిన్ ఆయిల్ డబ్బాలు ఒక్కొక్క రేషన్‌షాపుకి 80 చొప్పున సరఫరా చేయగా, మిగిలిన 500 మంది కార్డుగల వారు తమకేవి నూనెడబ్బాలు. అని ప్రశ్నిస్తే షాపులవారు సమాధానాలు చెప్పకోలేక, దిమర్శలకు తట్టుకోలేక కొంతమంది అసలు డబ్బాల పంపిణీ నిలుపుదల చేసినట్లుగాకూడా తెలుస్తోంది.

కాగా, ఈకొరత తీర్చడానికి సూపర్ బజార్‌ల ద్వారా కార్డు ఒకింటికి అవకిలో చొప్పునగానే రు. 7-15 రేటు ప్రకారం ఈనెల 10 వరకు విక్రయాలు జరుగనట్లు ఏర్పాటు చేసినట్లు సబ్‌కలెక్టర్ శ్రీ టి. రాధ తెలియజేశారు. (క)

పాటు నూతన పరిశ్రమలు స్థాపించే టందుకు ప్రోత్సహించాలని కోరుతున్నారు.

ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి పరిశ్రమల శాఖాధికారులకు కృష్ణాజిల్లా కలెక్టరుకు వినతి పత్రాలు అంద జేసినట్లు కూడా తెలియ జేస్తున్నారు. (క)

పోలీసులకు ఆస్పత్రులు

ఏలూరు, ఆగస్టు 4 : పోలీసుల ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య పరీక్ష కేంద్రాలను, ఆస్పత్రులను ప్రతి జిల్లాలో త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు డైరెక్టరు జనరల్ శ్రీ సర్దానా వెల్లడించారు.

ఏలూరు రేంజి పోలీసు డ్యూటీమీట్ ముగింపు సభలో శ్రీ సర్దానా పాల్గొంటూ, పోలీస్ సంక్షేమానికి ఒక రూపొందనున్నట్లు తెలిపారు.

కానిస్టేబుళ్ళ పిల్లలకు విద్య గరిపేందుకు విద్యాలయాలు నెలకొల్పుతామని అయన పేర్కొన్నారు.

పోలీసు ప్రతిభా పాటలపోటీల్లో విజేతలైనవారికి వ్యక్తిగత నగదునహుమతులు వచ్చేఏడాది నుండి ఇస్తామని అల్లాగే ఉత్తమ పోలీసు బ్యాండ్‌దళానికి డి.జి.పి షీల్డు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

చక్కగా పాలించిన ఏలూరు పోలీస్ బ్యాండ్ దళానికి శ్రీ సర్దానా రెండువేల రూపాయల నగదు బహుమతి ప్రకటించారు.

ఏలూరు రేంజి డి. ఐ. జి. శ్రీ పి. రాములు స్వాగతం పలికారు. ఎస్. పి. శ్రీ బహుగుణ వందన సమర్పణ చేశారు. ఎస్. పి. సతీమణి పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి అరుణ బహుగుణ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

పశ్చిమగోదావరికి ఛాంపియన్‌షిప్

ఏలూరు రేంజిలోని క్రిష్ణా, విజయవాడ తూర్పు, పశ్చిమగోదావరి, జిల్లాల పోలీసు వారికి జరిగిన ప్రతిభా పాటల పోటీల (డ్యూటీ మీట్) లో పశ్చిమ గోదావరి జిల్లా ఆల్‌రౌండ్ ఛాంపియన్ షిప్ సాధించింది. క్రిష్ణా, విజయవాడ, జిల్లాల వారికి తర్వాత స్థానాలు గెల్చుకున్నారు.

రిఫ్లాక్టర్ రైఫిల్ షూటింగ్, ప్రథమ చికిత్స, రాష్ట్రీయ నేరపరిశోధనా మొదలైన అంశాలలో ఈ పోటీలు నిర్వహించబడినవి. (వి)

బందరు బార్ కార్యవర్గం

బందరు, ఆగస్టు 4 : స్థానిక బార్ అసోసియేషను (న్యాయవాదుల సంఘం) కు అధ్యక్షులుగా శ్రీ పమిడి ముక్కల సూర్యనారాయణ - కె. సాయి మోహన్‌రావు-కార్యదర్శి, మురాం లక్ష్మీపతి, వి. వెంకటేశ్వరరావు, ఎస్. నాగేశ్వరరావు, సి. వి. వై. ఎస్. శాస్త్రి, ఎం. ప్రసాదరావులు ఎన్నికయ్యారు. (వి)

మైనింగ్ ఇంజనీర్ కావాలనుకుంటున్నారా?
స్వదేశీ,విదేశీ ఉద్యోగావకాశములకు
ADMISSION NOTIFICATION
1.MINE SURVEYING, 2. MINE FOREMAN: కాలపరిమితి : 2/3 సంవత్సరములు.
కనీస విద్యార్హత : S.S.C.(ఇంటర్,గ్రామ్యయేట్లకు ప్రాధాన్యత) వయస్సు:17/18 సం॥లు.
ఎగ్జామినేషన్ అథారిటీ: BOARD OF MINING EXAMINATIONS, DHANBAD,(BIHAR) Govt.of INDIA.
నెలకు రూ.1500/- పైబడు ఉద్యోగము గ్యారంటీగా పొందగలరు. ఈ విషయములు ఎంప్లాయిమెంట్ ఆఫీసరులతోనూ మైనింగ్ అధికారులతోనూ సంప్రదించి ధృవీకరించుకోవచ్చును.
— అప్లికేషన్, ప్రాస్పెక్టస్‌కొరకు వెంటనే రూ.5/-M.O.చేయండి. V.V. REDDY, DIRECTOR—
ESTD 1981 PHONE:576
Visveswaraiah Mining Institute
7 HIGH SCHOOL ROAD
GUDUR-524 101 NELLORE DIST (A.P.)
SBAds

గ్రోమోర్ రైతు యెల్లప్పుడు బంగారు పంటలనే పండిస్తాడు



ఉగాది మళ్ళీ వచ్చింది. గడచిన సంవత్సరం కళ్ళ ముందు మెదిలింది. నాంచారయ్య గారికి ఎంతో సంతృప్తినిచ్చిన సంవత్సరం అది. అయనకే కాదు. తెలుగునాట రైతులందరికి.

వీరు పండించిన పసిడి పంట—ఎకరాకు 3000 కిలోల ధాన్యం! గ్రోమోర్ 28-28-0 వాడుకతో బాటు అయన చేసిన కృషి. అవలంబించిన నూతన వ్యవసాయ పద్ధతులు—కష్టం ఫలించింది గొప్ప దిగుబడుల నిచ్చింది.

ఈ సంవత్సరం కూడా అదే పద్ధతిలో సాగు చేయాలని నిశ్చయించుకున్నారు. వరి పైరుకు గ్రోమోర్ 28-28-0 మాత్రమే వాడాలని నిర్ణయించేరు. అయనకు బాగా తెలుసు — గ్రోమోర్ దమ్ములోనూ, పైరుమీద వాడటానికి అనువైనదని. అంతే కాదు. పూర్తిగా అమోనియా రూపంలో లభ్యమయ్యే నత్రజని, నీటిలో కరిగే భాస్వరము సమపాళ్ళలో ఉన్నాయని కూడా తెలుసు.

గ్రోమోర్ 28-28-0లో నత్రజని, భాస్వరం అత్యధిక మోతాదులో-56% ఉండటం మరొక విశేషం. ఇందు మూలంగా పరిమితమైన ఎరువు



నాంచారయ్య — అభ్యుదయ రైతు, కొండాడ, కృష్ణా జిల్లా.

వాడకం — ఎవుగా పెరిగే పైరు — పుష్కలమైన పంట. ఏనాటికి తీసిపోని నాణ్యత గ్రోమోర్ 28-28-0 ప్రత్యేక సుగుణం. దీనిని మొట్టమొదటి సారి కొన్నప్పుడు ఎరువుల వ్యాపారి దీని గురించి చెప్పిన విషయాలు ఇంకా గుర్తున్నాయి. నత్రజని, భాస్వరం అత్యధికంగా సమపాళ్ళలో ఉన్న ఎరువు గ్రోమోర్ 28-28-0 ఒక్కటేనని విన్నారు. అది రెండు దశాబ్దాల క్రిందటి మాట. మరి ఇప్పుడు అయనే గ్రోమోర్ అన్ని పైర్లకూ అనువైన ఎరువని రైతులందరికీ చెపుతున్నారు.

నాంచారయ్యగారు ఈ రబిలో వేరుశెనగ కూడా పండించాలని అనుకొంటున్నారు. దీనికి గ్రోమోర్ 14-35-14 ఎరువునూ, వరికి గ్రోమోర్ 28-28-0 ఎరువునూ వాడాలనే అయన దృఢ సంకల్పం.

అవును — నాంచారయ్యగారు ఒక అదర్శ గ్రోమోర్ రైతు. పసిడి పంటలను కాంక్షించే అయన ఎప్పుడూ పొరపాట్లు చేయరు. ప్రతి యేటా గ్రోమోర్ వాడటం - పుష్కలంగా పంటలు పండించటం అయన గురి తప్పని లక్ష్యాలు.

గ్రోమోర్ 28-28-0
గ్రోమోర్ 14-35-14
చేనుకు చేవ రైతుకు రొక్కం-గ్రోమోర్

OBM 9705 TG

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938–1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయనామ సం. ఆషాఢమాస ఐ. అమావాస్య : మంగళవారం

1986వ సం. ఆగస్టు 5; మంగళవారం ఐ. అమావాస్య : రా. 12–06, పుష్యమి : సా 6–55. వర్జ్యం : లేదు.

1986వ సం. ఆగస్టు 6; బుధవారం శు పాడ్యమి: రా. 12–45; శ్రవణ : రా 8–19 వర్జ్యం : ప. 8–28 మొదలు 10–10 వరకు.

శ్రీ క్షయనామ సం ఆషాఢ మాస బ అమావాస్య 5–8–1986 మంగళవారం

నిలకడ లేని వాదం

భారత–చైనా సరిహద్దు వివాదం ఇప్పట్లో పరిష్కారం అయ్యే అవకాశంలేదని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పి. శివశంకర్ శుక్రవారంనాడు పార్లమెంటులో చెప్పిన దానిని బట్టి స్పష్టమవుతోంది. వివాదం ప్రధానంగా పశ్చిమ రంగానికే (లడాఖ్ ప్రాంతం) పరిమితమైందనీ, తూర్పున (అరుణాచల్ ప్రదేశ్) మెక్‌మాహన్ రేఖను ఉభయ దేశాల మధ్య సరిహద్దుగా చైనా దాదాపుఒప్పుకున్నదనీ ఇంతకాలంభారతదేశంతలపోస్తూ వచ్చింది కాని చైనీయులు ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్‌లోని సందొరోంగ్ చూలోయలో చొరబడటంతో ఈఅభిప్రాయం పొరపాటని తేలిపోయింది పశ్చిమరంగంలో 36 వేల చదరపు కిలోమీటర్ల భారతభూభాగం ఇదివరకే చైనా దురాక్రమణక్రిందకు వెళ్ళింది ఇప్పుడు తూర్పురంగంలో [అరుణాచల్ ప్రదేశ్‌లో] 90 వేల చదరపు కిలోమీటర్ల భూభాగం తమదేనని చైనా కొత్త పేచీ లేవదీసింది. సరిహద్దు వివాదం పరిష్కార మయ్యే వరకు ఉభయ దేశాలు యథాస్థితి కొనసాగేట్లు చూడాలని 1984లో అధికారులస్థాయి సమావేశంలో వచ్చిన అవగాహనకు ఇప్పుడు తూర్పు రంగంలో చైనీయుల అక్రమ ప్రవేశాల వల్ల భంగం కలిగిందని శ్రీ శివశంకర్ వివరించారు.

మెక్‌మాహన్‌రేఖ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల సృష్టి అనీ, దానిని అంతర్జాతీయ సరిహద్దుగా తాము గుర్తించటం లేదనీ చైనా 1962 యుద్ధానికి పూర్వం నుంచీ కూడా వాదిస్తున్న మాట వాస్తవమే అయితే ఈ వాదాన్ని కేవలం పశ్చిమ రంగంలో తాను అక్రమంగా ఆక్రమించుకున్న భారత భూభాగాన్ని శాశ్వతంగా భుక్తం చేసుకొనడానికి పెడుతున్న బేరంగానే భావించటం జరిగింది. 1962 యుద్ధంలో అటు పశ్చిమ రంగంలోనూ, ఇటు తూర్పురంగంలోనూ కూడా అంతవరకు అంతర్జాతీయ సరిహద్దుగా భావించబడుతూ వచ్చిన దానిని చైనా అతిక్రమించి, భారత భూభాగంలోకి బాగా చొచ్చుకు వచ్చింది. ఆ తరువాత ఏకపక్షంగా తనకుతానై కాల్పుల విరమణ ప్రకటించి ఉభయ రంగాలలోనూ కొంత దూరంవెనక్కుతగ్గి "వాస్తవ అధీనరేఖ" అంటూ ఒకటి సృష్టించింది సందొరోంగ్ చూ లోయలో ఇప్పుడు తాము జరిపింది అక్రమ ప్రవేశం కాదనీ, ఆ ప్రాంతం వాస్తవ అధీన రేఖకు ఇవతలే ఉన్నదనీ చైనా వాదిస్తున్నది [ఈ లోయ మెక్‌మాహన్ రేఖకు దక్షిణంగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఉన్నది].

ఇటీవల బెయిజింగ్‌లో భారత–చైనా దేశాల మధ్య జరిగిన ఏడవ విడత చర్చలలో సరిహద్దు సమస్య ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చింది. చైనీయులు అరుణాచల్‌ప్రదేశ్‌లో తమ చొరబాటును సమర్థించుకొనటమేకాక తూర్పు రంగంలో వాస్తవ అధీనరేఖ స్వరూపాన్ని వివరించడానికే నిరాకరించారుట. ఇది వివాదపరిష్కారాన్ని కోరేవారి ధోరణికాదని వేరే చెప్పనక్కరలేదు. చైనా–పాకిస్తాన్‌ల మధ్య అభివృద్ధి చెందిన పన్నిహితసంబంధాలనుకూడాఈసందర్భంలోవిస్మరించజాలము. రెండుదేశాలతోనూ భారతదేశం గతంలో యుద్ధాలు చేయవలసి వచ్చింది కాబట్టి, వీటి మధ్య సాన్నిహిత్యాన్ని ఒక కంట కనిపెట్టి ఉండక తప్పదు. అయినప్పటికీ ఇరుగుపొరుగు దేశాల మధ్య శాంతియుతసహజీవనంఅవసరంఅయినందునరెండుదేశాలతోనూ సత్సంబంధాల అభివృద్ధికి ప్రయత్నాలు కొనసాగించటమూ అవసరమే.

రాజీవ్‌గాంధీ సుహృద్భావం

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వివిధ ప్రాజక్టులపై తక్షణ నిర్ణయాలు తీసుకోవటానికి తాము హైదరాబాదు రాగలమని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తెలుగుదేశం పార్లమెంటు సభ్యులకు హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రి తమకు తాముగా ఈ సంసిద్ధతను వ్యక్తం చేయడం హర్షదాయకం. ఇందుకు ఆయన మూడు నెలలలో హైదరాబాద్ వస్తారు. ఈలోగా ఈ ప్రాజక్టులకు ఆమోదం పొందడానికి అవసరమయిన లాంఛనాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలి. తెలుగుగంగ పోలవరం, వంశధార, శ్రీరామసాగర్ ప్రాజక్టులను గురించి ప్రధాన మంత్రి నిర్ణయం తీసుకోవలసి ఉంది. ఈ అన్నిటిలోకి జటిలమయినది తెలుగుగంగ. తక్కిన ప్రాజక్టులకు సంబంధించి పేచీలు లేవు కాని వాటి ఆమోదానికి అవరోధంగా ఉన్న విషయాలుఏమిటో స్పష్టంగా తెలియదు. ప్రజల సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు ఏ పార్టీ కూడా ఉపయోగించుకోకూడదు ఈ సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీలు సమిష్టిగా కృషి చేయాలి. ఆ విధంగా చేయడంలో అధికారపక్షం బాధ్యత వహించాలి కాని, ఎందువల్లనో మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఇతర పార్టీలను కలుపుకోవటంలేదు. తుదకు కరువు పనులకు అధిక సహాయం గురించి ఢిల్లీకి అఖిల పక్ష ప్రతినిధివర్గాన్ని పంపడానికి కూడా ప్రభుత్వం అంగీకరించలేదు. ఈ ధోరణి రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు.

తెలుగుగంగ పథకాన్ని మద్రాసుకు నీరు సరఫరాకు మొదట ఉద్దేశించినా, దానిని రాయలసీమ సాగుకు వినియోగించుకొనడంలో తప్పులేదు. కాని ఇదిఅంతర్రాష్ట్ర వివాదంగా మారినప్పుడు మన వాదనలోని బలాన్ని వివరించి పథకానికి ఆమోదం తెచ్చుకోవాలి. మిగులు జలాలపై 2000వ సంవత్సరం వరకూ హక్కు ఉన్నమాట నిజమే కాని ఆ తర్వాత రాయల సీమలో సాగుకు అవరోధం ఏర్పడే ప్రమాదం ఉంది. రాయలసీమవారు కూడా మిగులుజలాలు కాక, కృష్ణాజలాలలో రాష్ట్రంవాటానుంచే ఈపథకం అమలుజరగాలనికోరుతున్నారు. జనతాపార్టీ అధికారంలో ఉన్న కర్నాటకకూడా మనకు అడ్డు వస్తోంది. ఇందువల్లనే మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని కేంద్రం ఏర్పాటుచేసింది. ఈ సమావేశానికి మనం హాజరుకాదలచుకోలేదని ప్రకటించడంవల్ల సమస్య సమస్యగానే మిగిలిపోయింది. మన తరపున ఇతర రాష్ట్రాలను వప్పించే బాధ్యత కేంద్రానిదే అనడం సమంజసం కాదు ప్రధాని ఇప్పుడుచూపిన సుహృద్భావంవల్ల మనం పూర్తిగా ప్రయోజనం పొందడానికి ప్రయత్నం చేయాలి. తెలుగుగంగ ప్రాజక్టు వ్యవహారాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికి అన్నివిధాలా కృషి చేయగలనని ప్రధాని హామీకూడా ఇచ్చారు. పెండింగ్ ప్రాజక్టులకు అనుమతి ఇవ్వడానికి అడ్డుగావున్న విషయాలను గురించి రాష్ట్రప్రభుత్వంతో చర్చించేందుకు వస్తున్న కేంద్రబృందానికి ప్రధాన మంత్రి నాయకత్వం వహించడం ఎంతో సంతోషించవలసిన విషయం. ఈఅవకాశాన్ని రాష్ట్రప్రభుత్వం చక్కగా వినియోగించుకుని రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు,పథకాలు వచ్చేటట్లుచూడగలదనే ఆశిద్దాం. ఇలాంటి సుహృద్భావ వైఖరివల్ల రాజీవ్ గాంధి ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూరనడంలో సందేహం లేదు.

పెరుగుతున్న ఋణాలు తరుగుతున్న వసూళ్ళు

ఇటీవల కాలంలో వాణిజ్య బ్యాంకులు, సహకార సంఘాలు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, వ్యవసాయ గ్రామీణాభివృద్ధి సంస్థలకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయము అందజేస్తున్నాయి. బ్యాంకులుఇచ్చే ఋణాలను డిమాండ్ ఋణాలు, నిర్దిష్ట కాల పరిమితి ఋణాలుగా విభజించవచ్చు. ప్రజలు తాము బ్యాంకులనుంచి తీసుకొనే ఋణాలు తిరిగి చెల్లించితేనే వాటికి తిరిగి మరికొందరికి ఆర్థిక సహాయమనందించే అవకాశముంటుంది. ఋణాలురాబట్టుకోవడం అనేది బ్యాంకులు నిరంతరము జరిపే చర్య ఋణాలు మంజూరు చేయడం ద్వారా బ్యాంకులు ఆర్థిక ప్రగతికి ఎంతగానో దోహదం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులు ఇచ్చే ఋణాలు సాధారణంగా వ్యవసాయ పనుల నిమిత్తం అయివుంటున్నాయి. గతదశాబ్దికాలంలో ప్రభుత్వ రంగబ్యాంకులు వ్యవసాయము దాని అనుబంధ కార్యక్రమాలకు రు 3500 కోట్ల పైగా ఋణాలుఇచ్చాయి. ప్రతి సంవత్సరం బ్యాంకులు పేరుకు పోయిన ఋణాల గురించి ఒత్తిడి చేస్తుంటాయి. అయితే ఇచ్చిన ఋణాలు వసూలు అనేది సంతృప్తికరంగా జరగలేదు.

ప్రభుత్వ రంగం బ్యాంకులు ఇచ్చిన ఋణాలు తిరిగి రాబట్టే సామర్థ్యం పరిశీలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. జూన్ 30, 1980 లో అంతమయిన సంవత్సరంలో బ్యాంకుల సామర్థ్యం అంతకు ముందు సంవత్సరం కంటే తగ్గింది. 1980 జూన్ 30తో అంతమయిన సంవత్సరంలో బ్యాంకులు 52 శాతం ఋణాలు తిరిగి రాబడితే 1979లో 52.2 శాతం ఋణాలు రాబట్ట గలిగాయి. అయితే 1974 తరువాయి కాలంలో 1979లో మాత్రమే ఎక్కువ శాతం ఋణాలు రాబట్టడం జరిగింది. బ్యాంకు వారీగా ఋణాలు తిరిగి రాబట్టే శాతం 29 శాతం, 79.2 శాతాల మధ్య వుంది. ఋణాలు తిరిగి రాబట్టడం దేశమంతా ఒకేలా లేదు. తూర్పు ప్రాంతంలో ఈ సామర్థ్యం 65శాతం వుంటే దక్షిణ ప్రాంతంలో 56.6 శాతం వుంది.

బ్యాంకులు తాముఇచ్చే ఋణాలు బాగా రాబట్టగలిగితేనే వాటికి తాము ఇస్తున్న ఋణాలు తిరిగివస్తాయనే నమ్మకముంటుంది. ఈ నమ్మకం సరైనవారికే ఋణాలు మంజూరు చేయడానికి దోహదం చేస్తుంది. వ్యవసాయ రంగాన్ని వాణిజ్య బ్యాంకులు గతంలో బాగా విస్మరించాయి. ఇటీవలి కాలంలో బ్యాంకులు వ్యవసాయానికి కూడా ఆ రంగం అభివృద్ధి చెందడానికి ఋణాలు ఇవ్వాలనేది సర్వే సర్వత్రా వింటున్నాము. పల్లెలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయదారుల సేవా సంఘాలు వున్నా గ్రామీణప్రాంతములో వ్యవసాయ రంగం అభివృద్ధిలో ప్రభుత్వరంగ వాణిజ్య బ్యాంకులుబాలా ప్రాధాన్యత వహిస్తున్నాయి. వాస్తవానికి దేశంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పడబడుతున్న గ్రామీణ బ్యాంకులు వివిధ వాణిజ్య బ్యాంకులు ఏర్పాటు చేసినవే. ఈ బ్యాంకులు వ్యవసాయాభివృద్ధికే గాక గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్నాయి.

ఋణాలు తిరిగి రాబట్టే సామర్థ్యం ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకులకు తక్కువగా వుండటానికి కొన్ని కారణాలు వున్నాయి. గ్రామీణ వ్యవసాయ [గ్రామీణాభివృద్ధి బ్యాంక్ ఏర్పాటు చేసిన వాణిజ్య బ్యాంకుల వ్యవసాయక ఋణాల కమిటీ సూదనల ననుసరించి పేర్వేడుగా బ్యాంకులు జరిపిన పరిశీలనలో పెరిగిపోతున్న ఋణాలకు కారణాలు కనుగొనడం జరిగిందిఈ కారణాలుఅంతర్గతమయిన కారణాలుగా, బాహ్య కారణాలుగా విభజించవచ్చు. బ్యాంక్ పార్యత వహించవలసిన అంతర్గత కారణాలలో, లోపభూయిష్టమయినవిధానాలు, వడ్డీరేటులద్వారా ఋణ గ్రహీతలను గుర్తించడం ఎంపిక చేయడం, లోపభూయిష్టంగా వున్న ఋణాలకు సంబంధించిన దరఖాస్తులను వివిధ విధానాల మధ్య ప్రాసెస్ చేయడం, ఋణాలకు సంబంధించిన విధానాలు ఋణాల తేటాయింపు పద్ధతులు, చివరగా మంజూరు అయిన ఋణము ఏ విధముగా వుపయోగించబడు తున్నదీ అనే అజమాయిషీ సరిగా లేకపోవడం, మొదలయినవి వున్నాయి.

బాహ్యకారణాలకు వస్తే ఉద్దేశ్య పూర్వకంగా ఋణాల ఎగవేత, ప్రకృతి వైపరీత్యాలు, బ్యాంకు అజమాయిషీలో లేని నిరుపయోగ పనులన పెట్టుబడులు వస్తాయి.

ఇవిగాక పెట్టుబడులపై వచ్చే ఆదాయాలు పెరగకపోవడం కూడా ఈ పరిస్థితులకు సంబంధించిన కారణంగా చెప్పవచ్చు.

వ్యవసాయ ఋణాల వసూలు సక్రమంగా వుండడంలో పెక్కు అంశాలు సహకరిస్తాయి. వీటిలో నిర్దిష్టమయిన వసూలు ఋణాలు ఇవ్వడం. సరైన సమయంలో అవసరమైన మేరకు ఋణాలు మంజూరు చేయడం, ఋణ సదుపాయము సంబంధించడంలో సరైనపద్ధతి అవలంబించడం, వచ్చే ఆదాయ ప్రాతిపదికగా అవరణ సాధ్యమయిన ఋణాల వసూలు కార్యక్రమాన్ని నిర్ణయించడం, స్వల్పకాలిక ఋణాలను మధ్యకాలిక ఋణాలుగా మార్పు చేయడం, నిర్దిష్ట కాలపరిమితి గల ఋణాలవసూలుకు కొత్తకార్యక్రమం నిర్ణయించడం, ఋణసదుపాయమును మార్కెటింగ్ఏజన్సీలకు అనుసంధానం చేయడం వంటి చర్యలు ప్రభావపైనవి. డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్‌కు క్లెయిములు పంపించడం ఋణాలకు సంబంధించి కొంతవరకు మినహాయింపు సదుపాయము నివ్వడం, మరీ తప్పనిసరి పరిస్థితులలో ఋణాల రద్దుపరచటం వంటి చర్యలు ఋణాలవసూళ్ళు సక్రమంగా వుంచడంలో బాగా సహకరిస్తాయి.

వాణిజ్య బ్యాంకుల ఋణాల వసూలుకు తల్వార్ కమిటీ ఇచ్చిన సూచనలు పెక్కు రాష్ట్రాలలో వివిధ స్థాయిలలో అమలులో నున్నాయి. ఈ కమిటీ సూచనల ననుసరించి అత్యధిక రాష్ట్రాలు వ్యవసాయ ఋణాల వసూలు చట్టాలను ప్రవేశపెట్టాయి. అయితే రాష్ట్రప్రభుత్వాలు చట్టాలలోని లొసుగులను తొలగించి చట్టాలను పకడ్బందీగా అమలుపరచవలసిన అవశ్యకత ఎంతైనా వుంది.

జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ ఋణగ్రహీతలలో ఋణాలు తీర్చ వలసిన నైతిక విలువల గురించి ప్రచారం చేయడానికి "వికాస్ వలంటీర్ వాహిని"ని ఏర్పాటు చేయడం ముదావహం.

ఇటీవల ప్రపంచ బ్యాంక్ ఆదేశం మేరకు జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ గుజరాత్‌లోని శ్రీ హరకాంత, మహారాష్ట్రలోని బౌరంగాబాద్, మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్ జిల్లాలలో పరశరం చేసిన విధానాలు, వడ్డీరేటులు శాస్త్రీయ నిర్వహణల ప్రభావం ఎలా వుంది, ప్రయోగాత్మకంగా పరిశీలిస్తోంది.

జాస్తి లక్ష్మీ ప్రసాద్

లేఖలు

రెండు పరీక్షల సమస్య

ఆర్యా, 'ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్సిటీ" వారు ఫస్ట్ ఇయర్‌డిగ్రీ పరీక్షలు 16–8–86 నుండి 19–8–86 వరకు జరుగుతవి అని ప్రకటించినారు. కాని ఏ కారణము తెలవకుండా పరీక్షలు 5 రోజులు పోస్ట్‌పోన్ చేసినారు. అనగా పరీక్షలు 21–8–86 నుండి 24–8–86 వరకు జరుగుతాయి. కాని 23–8–86 మరియు 24–8–86 తారీకులలో "దక్షిణ భారత హిందీ ప్రచార సభ, మద్రాసు" వారి హిందీ పరీక్షలు జరగనున్నవి. ఇప్పుడు విద్యార్థులు రెండు పరీక్షలకు ప్రవేశైఉన్నారు. ఇప్పుడు విద్యార్థులు ఏ పరీక్షకు వెళ్ళాలో తికమక పడుతున్నారు కాబట్టి "ఆంధ్రప్రదేశ్ ఓపెన్‌యూనివర్సిటీ" వారు హిందీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ఇదివరకు ఏ స్పష్టం చేసిన తేదీ నైనను లేవిందల ఇప్పుడు ఫిక్సు చేసిన తేదీకి 4 రోజుల తరువాత నైనను పరీక్షలు నిర్వహించితే విద్యార్థులు బాలా సంతోషిస్తారు.

అన్నం వెంకటేశ్వర్లు, 46–22–9/ఎ
ఆదర్శ మహిళాసంస్థ,హిందీమహా విద్యాలయం, దసనాయిపేట, రాజమండ్రి.

వేషాలు మార్చాల

ఆర్యా, మొదట్లో రామారావుగారు "కోరికలన్నీ అణచుకున్నాను – ప్రజల కోసం నేను సన్యాసిగా మారాను, నా దగ్గర బూడిదతప్ప ఏమీలేదు" అన్నారు. మరి ఆ బూడిద మహత్యమో ఏమో కొన్ని లక్షల ఖర్చుతో రెండు కుటీరాలు నిర్మించుకున్నారు. ఆ తర్వాత మెడలో రుద్రాక్షలు ఒక చెవికి మాత్రమే పోగు ధరించి నేను రాజర్షిని అని ప్రకటించుకున్నారు. మాంసాహారము అసలే ముట్టనని ప్రకటించారు. కాని ఇప్పుడు ఆ గెటప్ మార్చేసి మాంసాహారము బాగా తగ్గిందానని ప్రకటించారు. కాషాయ వస్త్రాలు, ప్యాంట్ షర్టు, ఎలక్షన్ టైమ్‌లో ప్యాంట్ షర్టుతోపాటు ఒక టోపీ. ఇప్పుడు కొత్తగా వివేకానందుని గెటప్ ఇన్నివేషాలు ఎందుకు? ప్రజలను మోసం చేయడానికా? ప్రజలకుసేవచేయటానికా? ఇంకా మొదట్లో అయనగార్కి ప్రజాసేవ చేసి చెవి గుండెలో రక్తనాళము చిట్లిపోయిందిట. రామారావుగారు విమర్శలన్నీ దృష్టిలోపెట్టుకొని వేషాలు వేయ ఉమా మాని ప్రయత్నంగా, హుందాగా పరిపాలన చేయాలని కోరుతున్నాను.

ఎన్. జగన్నాథాచార్యులు, దాడిపేట, సోలాపూర్ – 413 006.

ఆర్.టి.సి.కి మనవి

ఆర్యా, గుంటూరు ఆర్.టి.సి. డిపో నందలి ప్లాట్‌ఫారమ్స్‌పై వున్న బోర్డులలో బస్‌రాకపోకల వివరాలలో ఎన్నో మార్పులు జరిగాయి. నేటివరకు పాత బోర్డులలో ఎలాంటి చేర్పులు, మార్పులు చేయలేదు. ప్రయాణీకులు ఈ సమయాలు చూచి రీత్ర ఆసౌకర్యాన్ని పొందుతున్నారు. ఆర్.టి.సి.అధికారులు ఈ విషయంలో శ్రద్ధ వహించగలవనని.

ఎం. శివాజీ, ఎం. వి. ఆర్. దాల విహార్, మోదుకూరు (గుంటూరు)

గుజరాత్ కానీకండి !

ఆర్యా, సమంజసం – అసమంజసం మాట ఎలా ఉన్నా రిజర్వేషన్ అనుకూల వ్యతిరేక ఉద్యమం వల్ల ఎటువంటి దారుణ ఫలితాలు కలుగుతాయో మనల రాష్ట్ర ప్రజలకు గుజరాత్ పరిణామం ద్వారా అనుభవమే!

ఇటువంటి ఉద్యమాలు మొదట చెప్పిన లక్ష్యం మరచిపోయి కుల సంఘర్షణలుగా మారే అవకాశం బాగా వుంది. అసలు రిజర్వేషన్లు ఏ ప్రయోజనాలు ఆశించి ఎవరికొరకు ఏర్పరిచారో వారికి అవి గగన కుసుమాలుగానే వున్నాయి. ఈ అస్తవ్యస్త విద్యావిధానంలో పెన్నిధిలుపాట్లను రాజకీయంగా వాడుకోవడానికి చేసే ప్రతి ప్రయత్నాన్ని విద్యార్థి లోకం ముక్తకంఠంతో ఖండించాలి.

కోట లచ్చిదాసు, విశాఖ (తూ.గో.)

పోస్టాఫీసు కావాలి

ఆర్యా, మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి సమితిలోని పెద్దగూడెంలో పోస్టాఫీసు లేనందున చాలా ఇబ్బంది ఎదురవుతుంది. ఉత్తరాలు తెచ్చుకోవాలంటే 4 కిలో మీటర్ల దూరంలోఉన్న కడుకుంట్ల గ్రామానికి వెళ్ళవలసివస్తుంది. ఇక్కడ పోస్టాఫీసు ఏర్పాటు చెయ్యాలి.

పోలిశెట్టి దాలయ్య, 87–68, వల్లభనగర్, వనపర్తి–509103.

ఉత్తరకాండ

–యమిశెల పద్మనాభస్వామి

22వ సర్గ

తతో మహాశక్తిధరైః పాత్యమానై ర్మహోరసి
నాకోన్ముఖ్రత్వతిక్తుంద రాక్షస శ్చుల్యపీడితః 14

రావణుని బాణవర్షానికి తగినట్టు యముడు గురిమాని గుండెలమీద మహాశక్తియుక్తములైన శరాలు ప్రయోగించగా అవి ఎముకలను విరగ్గొట్టినట్టు నొచ్చి రావణుడు ప్రతిక్రియ చెయ్యలేకపోయాడు.

ఏవం నానాప్రహరణైః యమేన మిత్రకర్శిణా
సప్తరాత్రం కృతస్సంఖ్యేవిసంజ్ఞో విముఖోరిపుః 15

యముడు అలాగా ఏడురాత్రులు వివిధ మారణాయుధాలు ప్రయోగిస్తూ భీకరంగా పోరాడాడు. ఆ పోరులో రావణుడు గట్టి దెబ్బలని కాలూచెయ్యీ ఆడని దశలో పడ్డాడు.

—: దొమ్మి యుద్ధం :—

తదాసీత్తుముల యుద్ధం యమరాక్షసయోర్ద్వయోః
జయమాకాంక్షతోర్వీరః సమరేవ్యని వర్తినోః 16

ఒకింతసేపటికి కుదురుకున్నారు. యుద్ధోన్ముఖులయారు. ఇద్దరూ యుద్ధమునందు వెనుకడుగు వెయ్యని వీరోత్సాహముతో అలంపడ్డారు. నాదే గెలుపు– కాదు నాదే గెలుపు– అ కోరికా, పట్టుదలా అ దొమ్మియుద్ధములో వెల్లడి అవుతున్నాయి.

(సశేషం)



[గత సంచిక తరువాయి]

66 "ఈ హైద్రాబాద్ భాగ్యానికి సత్య అమెరికాలో వున్నట్లుగావుంది మీ అత్తగార్కి. ఆ బెంగళోరే కూడా పుష్ప రెండుసార్లు, కారం రెండుసార్లు దగ్గిస్తోంది ధ్యానంతా అమ్మాయిమీదనే ఎప్పుడూ ఇంకా దూరంవెళ్ళిందంటే ఉప్పుకారాలు ఎక్కువయిన వంటలుకూడా వుండవు నాకింక" అని అంటుంటే అందరు ఘొల్లున నవ్వారు.

"చాల్లెండి. నన్నంటారుకానీ. మీదుమాత్రం అమ్మాయిగురించి బెంగపడటంలా? రోజూ ఇంటికిరాగానే అడిగే మొదటిప్రశ్న సత్యవగ్గర్నుంచి లెటర్ వచ్చిందా అనేగా" అంది జయలక్ష్మి.

"ఇకమీదట మా అమ్మ ఎప్పుడువచ్చినాసరే దిగేది మా ఇంట్లోనే" అంది సత్య

"నేను తప్పుపనిచేశాను. నీకు ఏ సాంబారుగాడినో చూపించింది. ఇక్కడ వుండి నాతో పోటీకి రాకుండా వుండేదానివి" అన్న రామక్రిష్ణ మాట పూర్తి కాకుండానే

"ఈ చపారీగాడ్ని చూశావన్నమాట. నువ్వు. నీ మేనకోడలు భలేగా పేర్లు పెడతార్రా" అన్నాడు మోహ.

"ఏం, నీకేదన్నా బిరుదుప్రదానం చేసిందేమిటి సత్యా" కుతూహలంగా అడిగాడు రామక్రిష్ణ.

"అమాట సత్యనే అడుగు"

"అంతా అబద్ధం." అంది సత్య.

"అవునుగానీ నీ కొడుకేడిరా రామక్రిష్ణా!" అన్నాడు ప్రభాకరం.

"మా ఇంటికి వస్తే చూపిస్తాను."

"వస్తే చూపించటంలో గొప్పేముంది. ఈ కాశయ్యని చూడటాన్కి మనవదే ముందురావాలి"

"చూడు బావా! వాడ్ని తెచ్చే ఓపిక నాకు లేదిప్పుడు. రేపు మీ అమ్మాయి ఏంచేస్తుందో చూస్తామనా."

"కొడుకు పుట్టింది నీకు మధ్యలో నా కూతుర్ని అంటావేమిట్రా" అంది జయలక్ష్మి.

"మరో ఆరునెలలలో నువ్వు అమ్మమ్మవు కాబోతున్నావుగా" అన్నాడు.

"నువ్వు చెప్పింది నిజమేరా!" అన్నాడు ధార్యాధర్తలిదువురు ఒకేసారి.

"అక్షరాలా నిజం. నీ కూతురు రహస్యంగా వుంచినా ఎంతయినా వాడు నా ప్రేందుకాబట్టి ముందే చెప్పేశాడు" అన్నాడు మోహపైపు అలిమానంగా చూస్తూ

"ఏమ్మా సత్యా నిజమేనా!" అంది జయలక్ష్మి సంతోషంగా.

అవునన్నట్లుగా తలవూపింది సత్య సిగ్గుగా.

"అయితే మీ అమ్మ కోరిక త్వరలో తీరబోతోందన్నమాట. అమ్మా సత్యా శుభవార్తను విన్పించినందుకు ఏంకావాలన్నా కోరుకో. తీర్చేస్తాను" అన్నాడు ఆనందంగా ప్రభాకరం.

అక్కా! త్వరగా బయలుదేరు అన్నాడు రామకృష్ణ.

"ఫంక్షన్ రేపయితే మా అమ్మ ఈరోజేవిరగడకు! రేపు వస్తుందిలే." అంది

"అదేం కుదరదు. వచ్చింది నాగురించి కాబట్టి మా ఇంట్లోనే వుండాలి అయినా నాకు మా అక్కతో చాలాపనుంది" అని బలవంతాన వాళ్ళద్దర్ని తీసుకు వెళ్ళాడు.

ఆరోజు రామక్రిష్ణ కొడుకు పుట్టినరోజు.

దాదాపుదీద పామియానాలు వేయించి డిన్నర్ ఏర్పాట్లు పైనే ఏర్పాటుచేశాడు అతని పెళ్ళయ్యాక కొడుకు పుట్టినప్పుడుకూడా ఎవర్నీ పిలవలేదని ఈ ఉత్సవం ఘనంగా జరపాలని అతని అభిప్రాయం.

[ఇంకావుంది]

★ దినఫలం ★

3–8–1986 మంగళవారం శక వం 1908 . శ్రావణం – 14

మేషం – సభామర్యాదకు అవకాశం కొందరకు, పత్రికా గౌరవానికి కొందరకు అవకాశమున్నది. కొందరకు శుభకార్యానుకూలతకు అవకాశం, వృత్తియందు రాజీపంపు గలదు.

వృషభం – సంఘంలో మీ మాట చెల్లాబడి అవుతుంది. రాజకీయంగా కొంత పెంపుగల దినం, కృషిచేసి మేలుపొందండి. దినాంతాన అనుకొన్నట్లు ధనలబ్ధి.

మిథునం – ఎవరు ఉపకారులో తెలిసికోగలుగుటకు అవకాశమైన సంఘటన జరుగనున్నది, సాహితీ వ్యవహారాన కొందరకు అనుకూలం.

కర్కాటకం – రాజకీయంగా అనుభవం గడించిన వారికి పదవకాశాలు లభ్యమవుతాయి. వృత్తియందు మెరుగు కనిపిస్తుంది. ఒకవేళ శుభకార్యం నిమిత్తం ప్రయాణం కొందరకు చెప్పవచ్చు.

సింహం – సంఘసేవ చేయవలసిరావటం కొందరకు. వ్యవహారరీత్యా మధ్యస్థం చేయవలసి రావటం కొందరకు చెప్పవలసిన ముఖ్యాంశాలు.

కన్య – నూతన వస్తువులలో పరిచయం ఏర్పడుతుంది. నూతన సమస్యలతో సతమతం కావలసి వస్తుంది. విందు వినోదాలతో కాలం వ్యయించవలసి రావచ్చు.

తుల – శ్రేయాభిలాషులను కలసికొంటారు. అనుకున్న విధంగా ఉన్నత విద్యకు 'సీట్లు' లభ్యం కాగలవు. అగత్యంగా ప్రయాణించవలసిన అగత్యం కొందరకు.

వృశ్చికం – లేనిపోని వ్యవహారాలలో తల దూర్చటం జరుగుతుంది లేనిపోని జగడాలు రాగల అవకాశాలున్నాయి. వృత్తి యందు వికాసం చెప్పదగిన ముఖ్యాంశం.

ధనుస్సు – వివిధరంగాలలో పనిచేసేవారికి అనుకూలం, గనులందు, కార్ఖానాలందు పనిచేసేవారికి సదవకాశాలు లభ్యం కాగలవు. అధికారులకు వృద్ధి. వేతనమందరి వ్యత్యాసం తొలగుటచే అనుకూలం.

మకరం – కృషిచేసి, ఒకానొక కుటుంబ వ్యవహారంలో అనుకూలత సాధించుకొంటారు. వ్రతిభరాజీంచే అవకాశాలుంటాయి, వదోవృద్ధులు జాగ్రత్తగా నుండవలసినదినం.

కుంభం – వ్యాపారరంగాన మేలు చేకూడుతుంది. వంచిన వస్తువులు సేకరించుకోగలరు. అధికలాభ పేక్షకూడదు. అనవసరంగా చిక్కులలో పడరాదు. అలాంటి గ్రహస్థితి యున్నది.

మీనం – ఒకానొక విషయంలో సహకరిస్తామని మాటయిచ్చి దూరంగా జాడకొంటారు, అలాంటి సన్నిహితులకు జాగ్రత్తకండి. ఇచ్చిన డబ్బుతిరిగిరాకపోవటంతోకొన్నిచిక్కులకు గురికావలసివస్తుంది.

– విద్వాన్ కోట పత్యరంగయ్యశాస్త్రి

గ్రంథసమీక్ష

జనకుని విద్వత్సభ

రూపకం. రచయిత- శ్రీ జె. శ్రీ రఘుపతిరావు, బి. ఇ. ఎం, బి. ఇ క్రౌన్ సైజు 26 పుటలు, వెల 1 రూ ప్రకాశకులు శ్రీసాధు గార్గిమాత. ఆత్మారామశ్రమం, గౌతమీనగర్. కొవ్వూరు- 534350 పశ్చిమ గోదావరిజిల్లా.

రాజయోగి యగు జనక మహారాజు సదా ఆధ్యాత్మిక చింతతో విద్వద్గోష్ఠులు జరుపుతూ ఉండేవాడు. ఆయన ఒక సారి పండితసభ జరుపుతూ. ఉత్తమంగ సత్కరించేవాడు. ఒకనాడు ఆయన, విద్వత్సభలో యాజ్ఞవల్క్యుడు, అశ్వలుడు, ఉషస్తుడు, ఉద్దాలకుడు, శాకల్యుడు మున్నగు విద్వాంసులు, గార్గి అనే విద్వాంసురాలు ఉండగా వెయ్యిగోవులు కొమ్ములకు బంగారు రేకులు తొడిగి తెప్పించి, "మీలో బ్రహ్మ వేత్త దీని తీసికోవచ్చును" అని అన్నాడు. యాజ్ఞవల్క్యుడు, తన శిష్యుని పిలిచి, ఆ గోవులను తమ ఆశ్రమానికి తీసుకుపొమ్మని చెప్పాడు. మిగిలిన వారందరికి కోపం వచ్చి "యాజ్ఞవల్క్యుడే కాని మరెవ్వరూ బ్రహ్మవేత్తలు కారా" అనే సంకల్పంతో ఆ మహర్షిని బ్రహ్మతత్త్వాన్ని గురించి ఆధ్యాత్మిక విషయాలను గురించి అనేక ప్రశ్నలు వేశారు. వాటన్నిటికి ఆయన శాంతంగా తగిన సమాధానాలిచ్చాడు. గార్గికూడా ప్రశ్నించింది ఆమె కున్న చక్కని సమాధానం ఇయ్యబడింది. ఒక్క శాకల్యుడు తప్ప మిగిలిన అందరూ యాజ్ఞవల్క్యుడే బ్రహ్మవేత్తఅని సమ్మతించి, ఆయనను ప్రశంసించారు. శాకల్యుడు అవక తవక ప్రశ్నలువేసి, అయనను వట్టికొట్టిందనానికి ప్రయత్నించాడు. యాజ్ఞవల్క్యుడు శాంతంగా అన్నిటికీ జవాబులుచెప్పి చివరికి విసుగూ, కోపం ఓర్చుకోలేక "ఇన్ని కొంపె ప్రశ్నలువేసి నన్ను పడగొట్టాలని చూచావు. ఆ పరమాత్మ స్వరూప మేమిటో నీవు చెప్పు. చెప్పక పోతే నీవు మృత్యువు తప్పదు" అని అన్నాడు. శాకల్యుడు చెప్పలేక మృత్యువునకు గురి అయ్యాడు.

ఈ విషయం ఇందులో సంభాషణ రూపంగా, రూపక పద్ధతిలో చెప్పబడింది. దీనిని చదివితే బ్రహ్మతత్త్వాన్ని గురించీ, ఆధ్యాత్మికానికి సంబంధించిన పెక్కు విషయాలను గురించి సులభంగా తెలుసుకొనుటకు వీలవుతుంది. రచన చాలా సరళంగా జరిగింది. చాలా వేదాంత గ్రంథాలు చదివిన ప్రయోజనం ఈచిన్న పుస్తకం చదువుటవల్లనే కలుగుతుంది. దీనికి మంచి ప్రచారం కలుగవలసి ఉన్నది.

—"ఆంగీరస"

కనీస విజ్ఞానం

పుటలు 40, సంకలనకర్త డా॥ వెంగా వెంకటప్పయ్య, ప్రకాశకులు- శ్రీ వాణీ పబ్లికేషన్స్ రామానాయుడుపేట మచిలీపట్నం వెలరూ 5/-

ఈ చిన్న గ్రంథంయొక్క స్వరూపాన్ని ఉపయోగాన్ని సంకలనకర్త

"ఈ చిన్న పుస్తకాన్ని విద్యావంతులను, వివేకవంతులను ఉద్దేశించి రూపొందించలేదు. కనీస విషయాలు తెలియని వగటు మనిషికి. కొత్తగా అక్షరాస్యుడైన పరమోపయోగపడే కొన్ని ప్రయోజనకర విషయాలను సులభంగా చెప్పాలనే ఈ ప్రయత్నం చేశాను, అనుభవజ్ఞులు రాసినవీ, చెప్పినవీ, చేసినవీ- పత్రికలు, పుస్తకాల నుంచి సేకరించి ఇందు చేర్చాను." అని తమ "మనవి"లో తెలిపి యున్నందున ఈ గ్రంథం వగటు మానవునికని సృష్టిమౌతుంది.

ఈ చిన్న పొత్తంలో- మనం- మనదేశం, మనరాష్ట్రం. అందోళన తగ్గించుకోడానికి మార్గాలు. ఉపవాసం చేసే మేలు, లావు తగ్గాలంటే, ఆయుస్సు తగ్గించే ధూమపానం. గుండెజబ్బు ఉన్నవారి ఆహారం, డాక్టరు వచ్చేలోగా ఏం చేయాలి. గ్యాస్ స్టా ప్రమాదాలు, తుపాను హెచ్చరికలు. మరకలు పోవాలంటే, సరకులు నిలవ. వంటగదిలో మెలకువలు, నోటి దుర్వాసనపోవాలంటే, తలనొప్పి పోవాలంటే. కండ్ల మంటలు తగ్గాలంటే సుర్మాకాటుక ప్రమాదం, దగ్గు తగ్గాలంటే, మలబద్ధకం రాకుండాలంటే, ఎండా కాలం ఏం చేయాలి. చలికాలం వస్తే. మానవుని అదుపాజాపాట్లు అనే శీర్షికం క్రింద మిక్కిలి ఉపయోగపడే విషయాలు విస్తారంగా వివరించబడ్డాయి.

మొత్తం మీద సగటు మనిషికి నిత్య జీవితంలో ఈచిన్న పుస్తకమెంతో ఉపయోగపడగలదనడంలో అతిశయోక్తి లేదు. సంకలనకర్త యొక్క ఈ ప్రయత్నము ప్రశంసనీయమే.

ఈ పుస్తకం యొక్క వెల మాత్రం ఈ పుస్తకాన్ని అందరికీ అందుబాటులో లేకుండా చేస్తుందేమోనని భయపడవలసియున్నది.

ఆయుర్వేద శిరోమణి

—రాజరాజేశ్వర శర్మ

వ్యాసాశ్రమ వ్యాసావళి

రచయిత : శ్రీ జె. రఘుపతిరావు, బి.ఇ.ఎం.బి.ఇ. తెలుగుగంగ ప్రాజెక్టు, క్రౌన్సైజు 60 పుటలు. వెల 3 రూపాయలు, ప్రకాశకులు-శ్రీ సాధు-గార్గిమాత ఆత్మారామాశ్రమం, గౌతమి నగర్, కొవ్వూరు-534350 పశ్చిమగోదావరిజిల్లా.

వ్యాసాశ్రమాన్ని స్థాపించిన సద్గురు మళయాళస్వామివారి బోధనలవల్ల ప్రభావితులైన శ్రీ రఘుపతిరావుగారి వ్యాసావళి యిది. శ్రీ స్వామివారి శతజయంతి సంకేతంగా కొవ్వూరు ఆత్మారామాశ్రమం వారిచే ప్రకటించబడింది.

ఈ వ్యాసాలలో కొన్ని యిదివరలో 'సద్గురువాణి, యదార్థభారతి' పత్రికల్లో ప్రకటించబడ్డాయి. కొద్ది వ్యాసాలు సద్గురుశత జయంతికై వ్రాయబడ్డాయి. రెండు వ్యాసాలు ఇప్పటి ఆశ్రమాధిపతులు శ్రీ రాజశేఖరానంద బ్రహ్మచారిగారి అభిప్రాయాలు సేకరించి తూర్చబడినవి.

రచయితకు ఆధ్యాత్మికచింత అధికంగా ఉన్నా, ఈయన మానవతావాది. జ్ఞానంలేని నీతి బలహీనమనీ, నీతిలేని జ్ఞానం ప్రమాదకరమని ఈ వ్యాసకర్త హెచ్చరిస్తాడు దీనిని అందరూ గ్రహించవలసి వుంటుంది. 'అందము-అసందము-ఆశ్రమము' అనే గేయం దయగల హృదయమే భగవన్నిలయము, సంస్కృతి - ఆధ్యాత్మికత, మతము - కులము- అస్పృశ్యత, సాంఘిక సమయోగి శ్రీ అసంగానందయోగి, పరిశుభ్రత-పవిత్రత- విస్మృతాతుం విశాలి, ఆధ్యాత్మికంలో సాంఘిక దృక్పథం, నియమనిష్ఠా గరిష్ఠులు నా గురుదేవుడు, ఆదరణమే అసంగానందుడు- అసంగానందుడే ఆశ్రమము, సంస్కర్తగా సద్గురుమూర్తి "అనేవి యిందలివ్యాసాలు. ఇవి సంగ్రహంగా ఉన్నప్పటికి ఎక్కువ వివరణ అక్కరలేకుండానే ఉత్తమ భావాలను వెల్లడిస్తూ మనస్సును ఆకట్టుకొంటాయి.

ఆత్మారామాశ్రమ నిర్వాహకులు శ్రీ ఎస్. కె. గార్గి, శ్రీ స్వామి రామకృష్ణానంద దీని ప్రాశస్త్యాన్ని వెల్లడించారు.

ఆధ్యాత్మిక చింతతో, ఆదర్శ రూపమైన ఉత్తమ జీవితాన్ని గడిపేమార్గాన్ని ఈ వ్యాసావళి చూపిస్తున్నది. ఈ చిన్న పుస్తకం అందరి ఆమోదాన్ని పొందగలదని భావిస్తున్నాను.

- బులుసు వెంకటరమణయ్య

దేవుడు ఒక్కడే

రచన : హాఫిజ్ మహమ్మద్ తవియుద్దీన్. అనువాదం : అజీజుర్రహ్మాన్. ప్రకాశకులు : మైమూనా బారిస్ అలి, శేరాన్ : మజ్లెసె ఇషా అతె ఇస్లాం, ఉతాలెషా మసీదు దగ్గర. సయిదాబాద్, హైదరాబాద్ - 500659. క్రౌనుసైజు. 73 పుటలు. మూల్యం : రు. 6-00.

హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ మసీదులో ప్రతి అదివారం రచయిత చేసే ధార్మిక ప్రవచనాలలోని కొన్ని భాగాలు పుస్తకముగా సంకలనం చేశారు. ఇందులో ముఖ్యంగా 'తౌహీద్'(దేవుని ఏకత్వం) పై విశ్వాసం : 'షిర్క్' (బహుదేవోపాసన)పై ఖండన దర్శించబడింది.

అనేక శబ్దాలకు అర్థాలు వివరించబడినాయి- ఇస్లాంకు కరిమా, నమాజ్, రోజా, జకాత్, హజ్‌లు మూలాధారాలు, 'ఇస్లాం' అంటే 'జ్ఞానం'; 'మస్లిమ్' అంటే 'విధేయుడు'; 'లా ఇలాహ ఇల్లల్లాహ్' అంటే 'అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యదైవం లేదు'; 'అల్లా' అంటే 'దానుడు'; 'ఇహ్‌దినస్సిరాతుల్ ముస్తకీమ' అంటే 'దేవా! మాకు సన్మార్గం చూపించు' అని అర్థాలు వివరించబడినాయి.

పుస్తకం ఆద్యంతం అల్లాహ్ ఒక్కడినే చిత్తశుద్ధితో ఆరాధించాలి అనే విషయం ప్రధానంగా చెప్పబడింది. వలీలు, హజ్రతుల పూజ, విగ్రహారాధన, దైవదూతల పూజ నిషేధించబడింది. రంజాన్ నెలలో ప్రతిముస్లిము పాటించవలసిన విధులు, ధార్మిక నిష్ఠను మిగతా పడకొండు నెలలకు కూడ వీలయినంత వరకు వర్తింపచేయాలంటారు రచయిత.

కొందరు ముస్లిములలో లోపిస్తున్న ధార్మిక నిష్ఠను ఏకేశ్వరోపాసనకు బదులు వలీ, హజ్రతులను ఉపాసించడం రచయిత నిశితంగా ఖండించాడు.

అయితే ఈ పుస్తకంలో ఒక లోపం కూడ ఉంది. ఇస్లాం మినహా మిగతా మతాలు, ధర్మాలను రచయిత చులకన భావంతో చూశాడు. ఎవరయినా తన ధర్మాధిక్యతను చాటుకోవచ్చు గాని, ఇతర ధర్మాలను, తన పరిమిత బుద్ధితో కొలిచి తృణీకరించుట భావ్యం కాదు.

కేప్టెన్ షేక్ మౌలాలి

ఉప్పునీటి నుండి మంచినీరు

త్రూర్పు గోదావరి జిల్లా సముద్రతీర ప్రాంత గ్రామాలలో మంచినీటి కొరత ఎక్కువ. అలాంటి గ్రామాలలో తుని సమితిలోని జిల్లేడుపాడు గ్రామం ఒకటి. ఈ గ్రామ జనాభా 1200. గ్రామంలో ఒక మంచినీటి బావి, ఒక చెరువు వున్నాయి. అయితే బావిలో అడుగు, అడుగున్నర లోతుకు మించి నీటి ఎప్పుడూ ఉండదు. వేసవిలో చెప్పనవసరం లేదు. చెరువు వర్షాధారమైంది. గత మూడు నాలుగు సంవత్సరముల నుండి ఈ ప్రాంతంలో అర్ధ వర్షాభావం వల్ల చెరువులో మచ్చుకు కూడా నీటి చుక్కలేదు. చెరువు నామ మాత్రంగా మిగిలింది. నీటి కొరత తీర్చేందుకు జిల్లా యంత్రాంగం నిర్మించిన బోరు ద్వారా వెలువడే నీరు ఉప్పగా ఉండి త్రాగడానికి వీలు కాకుండా పోయింది. ఈ విషమ పరిస్థితులలో జిల్లేడుపాడు గ్రామ ప్రజల మనుగడ ఒక సమస్యగా పరిణమించింది.

ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని సూచించేందుకు రాష్ట్రప్రభుత్వ ఆర్. డబ్ల్యు. ఎస్. చీఫ్ ఇంజినీరు ఈ గ్రామాన్ని సందర్శించాడు. ఉప్పునీటిని మంచినీరుగా మార్చే పథకం అమలుతో సమస్యకే ఒక పరిష్కారమని భావించాడు.

రివర్సీ ఆస్మాసిస్ అనే ప్రక్రియ ద్వారా ఉప్పునీటిలోని ఉప్పు కాతాన్ని తగ్గించి ఇతర కలుషిత హానికర పదార్థాలను తొలగించి త్రాగేందుకుగాను రివర్సీ ఆస్మాసిస్ డి-సెలైనేషన్ ప్లాంటు నిర్మాణం జరగాలి. సుమారు రు. 10 లక్షల వ్యయంతో కూడినపని ఇది. ప్రజలకు త్రాగేందుకు మంచి నీరు ఇవ్వడం కంటే ప్రధానమైనది వేరొకటిలేదనే సత్యాన్ని గుర్తించి అటువంటి ప్లాంటు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపారు. చీఫ్ ఇంజనీరు, కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ సాల్టు కెమికల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్, (భావనగర్) వారి ద్వారా 7.26 లక్షలు ప్లాంటు నిర్మాణానికి మంజూరుచేయగా రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి సరఫరా పథకం గ్రాంటులనుండి రు. 2.50 లక్షలు సమకూర్చింది.

"డి-సెలైనేషను" ప్లాంటులో భాగముగా నిర్మించబడ్డ 150 మిల్లి మీటర్లు వ్యాసంగల బోరునుండి నిమిషానికి 250 లీటర్ల నీరు వెలువడుతోంది. మొత్తం 9 లక్షల 76 వేల రూపాయల ఖర్చుతో ఈ ప్లాంటు ద్వారా రోజుకు 60 వేల లీటర్లు త్రాగేందుకు వీలయిన మంచినీరు లభ్యమవుతోంది.

ఇటీవల ఈ ప్లాంటును సందర్శించిన రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు మంచినీటి సరఫరాచేసే శక్తి లక్ష లీటర్లకు పెంచాలి అప్పుడు పరిసర గ్రామ ప్రజల మంచినీటి అవసరాలుకూడా తీరగలవని పేర్కొన్నారు. అందుకు కావలసిన చర్యలు తైకొంటామన్నారు.

హైదరాబాదులోని బి.హెచ్.ఇ.ఎల్. భావనగర్ సెంట్రల్‌సాల్టు మెరైన్ కెమికల్ రీసెర్చిఇనిస్టిట్యూట్‌వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లేడుపాడు గ్రామంలో నెలకొల్పబడ్డ ఉప్పునీటిని మంచినీరుగా మార్చే ఈ ప్లాంటు భారత దేశంలో మొట్టమొదటిదిగా పేర్కొనబడింది.

అన్ని గ్రామాల ప్రజలకు మంచినీరు సమకూర్చటమే ప్రధాన కర్తవ్యంగా వ్యవహారిస్తున్న పథకం ప్రభుత్వ కృషిలో ఇది ఒక భాగం - జిల్లేడుపాడు గ్రామ ప్రజల పాలిట వరప్రసాదం.

—చారణాసి సూర్యనారాయణ



తుని సమితిలో తీర ప్రాంతము అయిన జిల్లేడుపాడు గ్రామం వద్ద ఉప్పునీటి నుంచి మంచినీరుగా మార్చుటకు ఉపయోగించే యంత్రం.

"మామ కోడళ్ళ సవాల్"

ది. భాస్కరరావు దర్శకత్వంలో కృష్ణ సినీ క్రియేషన్స్ సంస్థ రూపొందించిన "మామ కోడళ్ళ సవాల్" చిత్ర నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా జూలై 25 న 'సాంగ్రోవ్'లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. అనాటి కార్యక్రమానికి రచయిత,నటుడు అజయ గొల్లపూడి మారుతీరావు విచ్చేసి చిత్రంలోని విశేషాల్ని వివరించారు.

మన రాష్ట్ర ముఖ్యమంత్రి యన్.టి. రామారావు సోదరులైన ఎన్. త్రివిక్రమరావు ఇద్దరు కుమారులు కళ్యాణ్ చక్రవర్తి- హరీన్ చక్రవర్తి కలసి యీ చిత్రంలో నటించడం ఓ విశేషం కాగా మామగా గొల్లపూడి, కోడలుగా కల్పన నటిస్తున్నారు. సూరన్ ప్రసాద్, సారధి, మాడా, కె.కె. శర్మ, వేలు. పూర్ణిమ, వై. విజయ తదితరులు యితర ముఖ్య భూమికల్ని పోషించారు.

ప్రఖ్యాత తమిళ దర్శకుడు కె. భాగ్యరాజా కథ సమకూర్చిన యీ కథని కుటుంబ కథ చిత్రానికి మాటలు- గొల్లపూడి, సంగీతం- సత్యం, కెమెరా- డి. ప్రసాద్‌బాబు, కళ- కుదరవల్లి నాగేశ్వరరావు, ఎడిటింగ్ - రఘు, సహకార దర్శకత్వం- సారధి ముఖ్య సాంకేతిక వర్గం.

ఆగస్టులో విడుదలకు సిద్ధమౌతున్న యీ చిత్రాన్ని కాళూరి కృష్ణ సుందరరావు నిర్మించారు. యన్. యస్. మణిరాజు సమర్పిస్తున్నారు.

కోనసీమ కుర్రోడులో అర్జున్, భానుప్రియ

"మామాకోడళ్ళ సవాల్" లో కళ్యాణ్ చక్రవర్తి, పూర్ణిమ

'డబ్బెవరికిచేదు?' ప్రారంభం!

హాస్య రస చిత్రాల దర్శకుడుగా "కొంటె కాపురం" విజయంతో మరోసారి నిరూపించుకున్న రేలంగి నరసింహారావు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత ఎ. పోతరాజు సమర్పిస్తున్న తారకనామా మూవీస్ వారి 'డబ్బెవరికి చేదు' వర్ణ చిత్రం 28-7-86న ఉదయం 9-30కి॥లకు వాహినీస్టూడియోలోని ప్రోగ్రామ్స్ రూంలో షూటింగ్‌తో ప్రారంభమైంది.

'డబ్బెవరికి చేదు' అని చంద్రమోహన్ సులక్షణతో అనడంతో "అవునండీ" అని సులక్షణ సమాధానం చెప్పడాన్ని ముహూర్తపు దృశ్యంగా దర్శకుడు రేలంగి నరసింహారావు చిత్రీకరించారు. అందాల నటుడు శోభన్‌బాబు తొలి క్లాప్ ఇవ్వడం ఓ ప్రత్యేకం కాగా సూపర్‌స్టార్ కృష్ణ కెమెరా స్విచాన్ చేయడం మరో విశేషం.

శరత్‌బాబు, చంద్రమోహన్, రాజేంద్రప్రసాద్, సూరన్ ప్రసాద్, వేలు, వీరభద్రరావు, సత్యనారాయణ, సీత, సులక్షణ, మనోచిత్ర యీ చిత్రంలోని ముఖ్య నటవర్గం కాగా అతిధి పాత్రలో శ్రీ దాసరి నటించడం ఓ విశేషం.

వి. సి. ప్రసాద్ నిర్మాణ నిర్వహణలో యస్. రామలింగరాజు నిర్మిస్తున్న యీ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్- గండం జగన్మోహనరావు.

"కోనసీమ కుర్రాడు" విశేషాలు

పద్మావతిపిక్చర్స్ పతాకంపై యువ నిర్మాతలు వి.యస్. సుబ్బారావు, కె.రవీంద్రబాబులు కలిసి రవిరాజా దర్శకత్వంలో నిర్మిస్తున్న "కోనసీమ కుర్రాడు" కోసం యిటీవల మద్రాసుకు 15కి.మీ దూరంలో నున్న కొట్టివాక్కంలో కూడి వున్న శివాజీ గార్డెన్స్‌లో—

"పొద్దున్నే మా వూళ్ళో బొట్టెట్టుకుంటాది గోదా
పొద్దూకి జాదిల్లి పువ్వెట్టుకుంటుంది భూదేవి'

అంటూ సాగిన పాటను అర్జున్-భానుప్రియలపైన చిత్రీకరించారు దాసుప్రియకు అమె ఆత్మరక్షణకోసం రైఫిల్ షూట్ చేసే విధానాల్ని అర్జున్ నేర్పించే దృశ్యాల్ని కల్పనా హౌస్‌లో షూటింగ్ జరిపారు. యివికాక చిత్రంలోని తారాగణం అందరూ పాల్గొన్న మరికొన్ని సన్నివేశాల్ని చిత్రీకరించారు. "టాకీ పార్ట్‌పూర్తి అయింది. ఒకపాట, పైట్ మాత్రం మిగిలాయి. త్వరలో వీటిని కూడా చేసి చిత్ర నిర్మాణం పూర్తి చేస్తాము" అని నిర్మాతల్లో ఒకరైన వి. యస్. సుబ్బారావు తెలిపారు.

యాక్షన్‌కింగ్ అర్జున్ సరసన భానుప్రియ కథానాయికగా నటించిన యీ చిత్రంలో రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య, నారాయణరావు, రాళ్ళపల్లి, నర్రా, డా॥ శివప్రసాద్ వనిసికాంత్, ఉమశ్రీ, అన్నపూర్ణ, వై.విజయ, దేవి, హరిప్రియ, మహీజా తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు.

కథ, సంభాషణలు సత్యమూర్తి సమకూర్చిన యీ చిత్రానికి వేటూరి, చక్రవర్తి, కె.యస్.హరి, కృష్ణ, వైద్యస్వామి, రామకృష్ణరాజు, కేశవప్రసాద్ రాజేంద్రబాబు, వెంకటేశ్వరరావు సాంకేతిక వర్గం, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రవిరాజా, వినిశెట్టి.

- జగన్

సినిమా వార్తలు

సింగరాయకొండ ఆలయ దుస్థితి

మొగిలిదర్శ, ఆగస్టు 4 : ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధమైనటువంటు సింగరాయకొండలోని శ్రీ నరహన్యసింహస్వామి గారిపోవురం రానురాను శిథిలావస్థ చెందుతున్నా అధికారులు పట్టించుకోక పోవటంవల్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎంతో ప్రాచీనమైన ఈ గాలి గోపురం శిథిలం కాకుండా కాపాడేందుకు ప్రభుత్వం నిర్ణయించి 2లక్షలతో బాగు చేయించాలని. దీనిలో 39వేలు ప్రజల నుండి వసూలు చేయాలని నిర్ణయించారు. కాగా ప్రజలనుండి 21వేలు వసూలు అయినాయి. వాగ్దానాలు చేసిన 9వేలు వసూలు కావలసివుంది. గత ఏడాది నుండి 21వేలు బ్యాంకులో ఉన్నాయని 9వేలుగూడ వసూలు చేయక నిర్వహణాధికారి జాప్యం చేస్తున్నారని భక్తులు విమర్శిస్తున్నారు

(క)

చలపతి-గణపతి

కళాభిగ్

హిందూ సంస్థలపై ప్రభుత్వానికిఅధికారంలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఆగస్టు 4 : సెక్యులర్ ప్రభుత్వానికి కేవలం హిందూ ధర్మానికి సమాధానికి చెందిన దేవాలయ వ్యవస్థను నిర్వహించే అధికారం లేదని విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ చల్లా కొండయ్య కమిషన్ సిఫార్సులపై జరిగిన గోష్ఠి చేసిన తీర్మానంలో స్పష్టం చేశారు.

దేవాలయ వ్యవస్థను ప్రభుత్వంతో సంబంధంలేని ధర్మాచార్యులు, ధర్మ సంస్థల ప్రతినిధులతో కూడిన ధార్మిక మండలికి అప్పచెప్పాలని గోష్ఠి సూచించింది. గోష్ఠికి శ్రీ గాలి మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు.

హిందూ సమాజపు ఉమ్మడి ఆస్తులైన దేవాలయ ఆస్తులను వేలం, విక్రయం, పట్టాలు, చట్టాలు వంటి పద్ధతుల ద్వారా వ్యక్తుల పరం, హైందవేతర సంస్థల పరం చేయరాదని ఆ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

ఆదాయం ఇవ్వని దేవాలయ భూములను ఆధునిక, వైజ్ఞానిక విధానాలద్వారా లాభదాయకంగా మార్చే అధికారం ధార్మిక మండలికి ఇవ్వాలని సూచించారు.

దేవాలయ ఆదాయాలను మత, ధార్మిక కార్యక్రమాలకే గాని ప్రభుత్వ పనులకు వాడరాదని కోరారు. ఆదాయములో నిర్ణీత శాతం హరిజన, గిరిజన తదితర ఉపేక్షిత హిందువుల సంక్షేమానికి ధార్మిక మండలుల ద్వారా వినియోగించాలని పేర్కొన్నారు.

ఇప్పుడున్న అర్చకులలో అర్హులైన వారిని తొలగించరాదని, ఆస్థులను, దుళ్ళులరను, హైందవేతరులను తొలగించాలని దేవాలయ ఉద్యోగుల ఎంపిక దేవాలయ సర్వీస్ కమిషన్ ద్వారా జరగాలని సిఫార్సు చేశారు.

రాష్ట్రంలోని దేవాలయ నిధులన్నింటినీ ఉమ్మడి నిధిగా బడ్జెట్ రూపొందించి ప్రణాళికా బద్ధంగా రాష్ట్ర మండలి దేవాలయాల అభివృద్ధికి, సమ్మతులకు, నిరంతర ధర్మ ప్రచారానికి ఉపయోగించాలని సూచించారు.

ధార్మిక మండలి ద్వారా దేవాలయాల ధర్మకర్తలను ఏర్పరచాలని, ప్రతి దేవాలయానికి అనుబంధంగా భక్త బృందాలను స్వచ్ఛంద సంఘాలుగా ప్రోత్సహించి ప్రజా సహకారాన్ని సమీకరించాలని తీర్మానంలో పేర్కొన్నారు.

గోష్ఠిలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గోపరాజు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి శ్రీ సి. రామనాథ శర్మ, ధర్మకర్తల సంఘం ప్రతినిధులు శ్రీ ఏకా రామయ్య పంతులు, శ్రీ డి. వి. రాఘవాచార్య, శ్రీ జి. కృష్ణమోహన్ అర్చక సంఘం ప్రతినిధి శ్రీ ఎన్. కె. ఆచార్య తదితరులు ప్రసంగించారు.

బందరు న్యాయవాదుల కోర్టు బహిష్కరణ

బందరు, ఆగస్టు 4 : నర్సాపూరులో మేజిస్ట్రేట్ న్యాయవాదులపట్ల వహిస్తున్న వైఖరికి నిరసనగా బారు అసోసియేషన్ తీర్మానం మేరకు న్యాయవాదులు ఒక రోజుకోర్టులబహిష్కరణ జరుగలేదు. యిదివుడు న్యాయవాదులు మాత్రం హాజరైనారు. నెలవారీ కోర్టు మామూలుగా పనిచేసింది. నర్సాపూర్ మేజిస్ట్రేటు వ్యవహారం రాష్ట్ర బారు అసోసియేషన్ చూస్తానన్నటంతో ఆ ఉద్యమం విరమించబడినట్లు సమాచారం అందిందని న్యాయవాది శ్రీ ఇల్లూరి వెంకట నారాయణరావు చెప్పారు. (వి)

తెనాలిలో యువతి ఆత్మహత్య

తెనాలి, ఆగస్టు 4 : స్థానిక స్వరాజ్య టాకీస్ సమీపంలో నివసించే శ్రీమతి పల్లపోతు విజయలక్ష్మి ఆత్మహత్య చేసుకుంది. ఆమె భర్త శ్రీహరినారాయణ ఒక బట్టల దుకాణంలో గుమస్తాగా పని చేస్తున్నాడు. ఆమెకు ముగ్గురు కుమారులు వున్నారు. ఆ నారోగ్య కారణాల వల్ల ఇంటిలోని పరిస్థితులు అనుకూలంగా లేనందు వల్ల ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.

శ్రీ హరినారాయణ షాపునకు వెళ్ళిన పిదప శ్రీమతి విజయలక్ష్మి ఒంటిపై కిరోసిన్ గుమ్మరించుకొని నిప్పంటించుకున్నదని ఇంట్లోంచి మంటలు రావటం చూచిన ఇరుగు పొరుగువారు, ఫైర్ సిబ్బంది వచ్చి ఇంటితలుపులు నిర్దాక్షిణ్యంగా కొట్టి శ్రీమతి విజయలక్ష్మిని ఆస్పత్రికి తీసుకు వెళ్ళగా ఆమె ఆసుపత్రిలో మరణించినట్లు పోలీసులు తెలిపారు. (వి)

గుంటూరు జిల్లా మహిళా సంక్షేమానికి 65 లక్షల సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఆగస్టు 4 : జిల్లా మహిళా సంక్షేమ ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఇంతవరకూ రు. 65.60 లక్షల ఆర్థిక సహాయం సమకూర్చినట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ కమిటీ కార్యదర్శి శ్రీమతి ఎస్. విమల తెలిపారు. ఈ మొత్తంలో మహిళా ఆర్థిక సంస్థ మార్జిన్ మనీగా రు. 17.40 లక్షలు సమకూర్చగా మిగిలిన మొత్తాన్ని వివిధ బ్యాంకులు సమకూర్చినట్లు ఆమె వివరించారు.

గత సంవత్సరం జిల్లాలో 3,408 మహిళలకు వివిధ ఆర్థిక సంస్థలు రు 122 లక్షలకుపైగా సమకూర్చినట్లు ఆమె తెలిపారు. (వి)

భూసేకరణ ప్రకటన

అర్.సి. హెచ్.1-7067/86 తేది : 10-7-86

నమూనా-2ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, తోటపల్లి గూడూరు మండలం, గమళ్ల పాలెం H/O వరిగొండ గ్రామంలో వున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి యింటి నివేశనముల నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరుజిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38 వ చట్టంద్వారా సవరించిన విధంగా 1894. భూసేకరణ చట్టంలోని 4 వ విభాగపు (1) వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు యివ్వడమైనది. నెల్లూరుజిల్లా కలెక్టరువారు చట్టంలోని 4 వ విభాగపు (2) వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూ అధికారికి, ఆయన నిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉప విభాగంక్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5 ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా నెల్లూరు మండలం : తోటపల్లి గూడూరు
గ్రామము గమళ్ల పాలెం H/O వరిగొండ

సర్వే నెం	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం (ఎకరాలు)	సాగుభూమి లేక బీడు
757/2(P)	T.J పెట్ట	శ్రీ కోసూరు మస్తానయ్య S/O రామయ్య గమళ్ల పాలెం	1-45	సాగుభూమి
		మొత్తం :	1-45	

(సం) పి. దయాచారి,
జిల్లా కలెక్టరు ఇన్‌చార్జి, నెల్లూరు.

భూసేకరణ ప్రకటన

అర్.సి. హెచ్-1-7016/86, తేది: 10-7-86

నమూనా-2 ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, నెల్లూరు మండలం చింతారెడ్డిపాలెం గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి యింటి నివేశనముల నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టము) 38వ చట్టము ద్వారా సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణచట్టములోని 4వ విభాగపు(1)వ ఉపవిభాగములోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించినవారందరి ఎరుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టములోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు నెల్లూరు మండల రెవిన్యూ అధికారికి, ఆయన నిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టములోని 3వ విభాగపు (సి) ఉపవిభాగం క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరువారు నెల్లూరు మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందు మూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా నెల్లూరు. మండలం : నెల్లూరు గ్రామము : చింతారెడ్డిపాలెం

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం (ఎ.సెం.)	సాగుభూమి లేక బీడు
341/ఎ	పెట్ట	నాగళ్ళ రమణయ్య	0-85	సాగుభూమి
		మొత్తం :	0-85	

(సం) పి. దయాచారి,
జిల్లా కలెక్టరు ఇన్‌చార్జి, నెల్లూరు.

భూసేకరణ ప్రకటన

అర్.సి. హెచ్. 1-7015/86 తేదీ: 10-7-86

నమూనా - 2 ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరుజిల్లా, తోటపల్లి గూడూరు మండలం, కొత్తకోమూరు గ్రామములోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి యింటి నివేశనముల నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనం మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరుజిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూఅధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉప విభాగం క్రింద నెల్లూరు జిల్లాకలెక్టరువారు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా నెల్లూరు మండలము: తోటపల్లి గూడూరు గ్రామము: కొత్తకోమూరు

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం (ఎకరాలు)	సాగు భూమి లేక బీడు
1228	పెట్ట	తూపిరి వెంకటరమణారెడ్డి	2-72	బీడు
		మొత్తము : య.	2-72	

[సం] పి. దయాచారి,
జిల్లా కలెక్టరు ఇన్‌చార్జి, నెల్లూరు.



LAST DATE FOR RECEIPT OF APPLICATIONS AT PO 3 (A), AIR HEADQUARTERS IS 20 AUG 86

THE ULTIMATE CHALLENGE !

JOIN AS A PERMANENT COMMISSIONED OFFICER IN THE IAF – unmistakably the BEST

APPLICATIONS are invited for No 31 AERONAUTICAL ENGINEERING (ELECTRONICS/ MECHANICAL) COURSE commencing at AIR FORCE TECHNICAL COLLEGE IN FEB 1987

ELIGIBILITY CONDITIONS :
Age : 18 to 28 years as on 01 Feb 87 (Born not earlier than 02 Feb 59 and not later than 01 Feb 69). Candidates below 25 years of age (as on 01 Feb 87) should be unmarried and should remain so during training period. Marriage is no bar for those above 25 years. The term unmarried excludes widowers and divorcees even though without encumbrances.

QUALIFICATION :
A first or high second class or equivalent grade or not less than 55% of the aggregate marks in any one of the following Degrees/Diplomas of a recognised Indian/Foreign university or Institution.

(Electronics) Branch :
(a) (i) Degree in Electronics/Telecommunication Engineering or a combination of these subjects
(ii) Degree in Electrical Engineering
(iii) Degree in Electrical Communication/Electronics and Communication Engg.
(iv) M.Sc. (Tech) in Electronics of Birla Inst of Technology and Science, Pilani/M.Sc. (Tech) in Electronics and Radio Engineering of the University of Allahabad
(v) B Tech in Radio Physics and Electronics of Calcutta university/Diploma in Electronics of Madras Institute of Technology, Madras
Or
(b) (i) A degree in Science with physics, mathematics or chemistry
and
(ii) Must have passed one of the following :—
(ba) Passed/eligible for exemption from section 'A' and 'B' of AMIE (India) in Electrical, Electronics and Telecommunication subjects.
(bb) Graduate Membership Examination of the Institute of Telecommunication Engineers (India) with the following subjects of section A (Mathematics, Applied Electronics and Circuits, Principles of communication engineering, transmission lines and net works) and full subjects of Section 'B' of the examination by actual studies and passing the prescribed examination.
(bc) Graduate examination of the Institution of Electronics and Radio Engineers (UK) by actual studies and passing the prescribed examination.
(bd) Graduateship examination of the Inst of Electrical Engineers (UK) by actual studies and passing the prescribed examination (Electronics should be a compulsory subject)
(be) Section 'A' and 'B' of AMAeSI by actual studies and passing the prescribed examination in AVIONICS/COMMUNICATIONS stream
and
(c) In addition, must possess a minimum of Two years of practical experience in Electronics discipline in a recognised servicing, manufacturing organisation or Institution in Electronics/Tele-Communication/Electrical Engineers.

(Mechanical) Branch :
(a) (i) Degree in Aeronautical/Mechanical Engineering
(ii) Diploma in Aeronautical Engineering of Madras Institute of Technonolgy, Madras
Or
(b) (i) A degree in Science with physics, mathematics or chemistry
and
(ii) Must have passed one of the following:—
(ba) Passed/eligible for exemption from section 'A' and 'B' of AMIE (India) with Mechanical/Aeronautical subjects
(bb) Section 'A' and 'B' of AMAeSI by actual studies and passing the prescribed examination in Aerodynamics/structural mechanics-/propulsion/production/maintenance and mechanics streams.
(bc) Associate Membership Examination of the Institute of Mechanical Engineering (India) by actual studies and passing the prescribed examination.
and
(c) In addition, must possess a minimum of two years practical experience in Mechanical discipline in a recognised servicing/manufacturing organisation/Institution in Aeronautical/Mechanical Engineering fields.

CANDIDATES WITH POST GRADUATE QUALIFICATIONS WILL BE PREFERRED.

DURATION OF TRAINING :
74 Weeks

PROSPECTS :
Candidates will be granted the rank of Pilot Officer during training and will be entitled to pay and allowances (approx. Rs. 2100/- pm). Promising officers get higher promotions upto the rank of Air Marshal.

SUPER PERKS :
Free rations (upto Air Commodore, for self), concessional accommodation, free medical treatment for self, families and dependents, liberal leave and LTC, canteen facilities, Group Insurance cover, Group Housing facilities, family assistance scheme, ante-date commission for two years from the date of grant of permanent commission for purpose of pay and promotion, opportunity to acquire higher technical qualification at Government expense, opportunity for COURSES ABROAD, no need to pay the National Loan Scholarship. Attractive pension/gratuity on retirement etc.

HOW TO APPLY :
Application on plain paper in the format appended below in CAPITALS is to be sent at the undermentioned address preferably by Regd. post. The cover should clearly indicate the course number and Branch applied for. Employed candidates should forward their application through their employers. Such candidates if detailed for training will themselves be responsible for getting clearance from Legal Binding if any. They are to produce a 'NO OBJECTION' Certificate from their employers before joining the course. Attested copies (Not returnable) of certificates in proof of age, educational qualifications, statement of marks, NCC Senior Division (Air Wing) 'C' Certificate (if applicable) are to be attached with the application alongwith a self addressed unstamped envelope (23 cm x 10 cm). The application and enclosures should be securely tagged.

APPLICATION FORM FOR NO 31 AE COURSE
(a) Full name in CAPITALS (as in the matriculation or equivalent certificate.)
(b) Full postal address (including nearest Railway Station) with PIN CODE
(c) Date of Birth (in christian era)
(d) Nationality (if migrated from Burma/Ceylon/Pakistan, give date of migration)
(e) Father's name (expanded initials)
(f) Branch for which applying. Electronics or Mechanical
(g) Educational/professional qualifications with division obtained, percentage of marks/grade and subjects taken in all years/sessions of Engineering course
(h) Particulars of technical experience with details of employment. for AMIE candidates only
(i) Whether previously interviewed for any type of entry for Army/Navy/Air Force if so give Course No Batch No date and place of interview and the result.
(j) Whether married, if married Number of living wives
(k) Likely date of completion of the final examination.
(l) Particulars of present employment if any
I hereby declare that all statements made in the above application are correct to the best of my knowledge and belief.
Signature

SPECIAL RESERVATION :
10% of the available vacancies are reserved for Ex-NCC candidates who fulfill the eligibility conditions and have passed NCC Senior Division (Air Wing) 'C' Certificate

SELECTION :
Candidates recommended by Air Headquarters will be required to appear before Air Force Selection Board and undergo the tests at their own risk. They will not be entitled to any compensation in respect of any injury sustained as a result of any test. They are also required to undergo initial screening test comprising objective type of questions on professional subjects. The interview will be held during Nov/Dec 1986. Request for change of date of interview will not be entertained except on extreme compassionate grounds for which the President of the concerned Board should be contacted. Candidates recommended by the selection Board would be medically examined and those found fit in all respects will be finally detailed for training to fill the available vacancies in respective branches strictly in ORDER OF MERIT as assessed by the selection Boards. Candidates should avoid correspondence with Air Headquarters regarding interview dates until 15 Nov 86.

PLEASE NOTE :
(i) Those who have passed in 2nd Division must furnish statement of marks to indicate that they have passed with 55% or more marks.
(ii) Those who expect to attain the requisite qualifications by 31 Dec 86 may also apply provided they endorse a certificate from the Principal to this effect.
(iii) Age limit and educational qualifications can in no case be relaxed.
(iv) Candidates recommended by Air Force Selection Board for the previous courses may also apply if eligible. Request from such candidates for late submission of applications will not be entertained.
(v) Applicants who do not fulfill the eligibility condition or submit incomplete/illegible information will not be called for interview.
(vi) Only MALE Indian Citizens need apply.
(vii) The terms and conditions given in this advertisement are subject to change and should therefore be treated as guidelines only and not an authority.

APPLY TO :

Directorate of Personnel (Officers) 3 (A)
Air Headquarters, West Block No. VI,
R K Puram, New Delhi-110066.

INDIAN AIR FORCE– Where action is a tradition

davp 86/121